పాలేని స్ఫూర్తిదాయక గాథలకోసం
ఈనాడు వారెవ్వా!
ప్రతి సోమవారం

ఈనాడు
THE LARGEST CIRCULATED TELUGU DAILY

పేరెంట్స్ డే శుభాకాంక్షలు
IS/ISO 9001: 2015 Company
SUDHAKAR
PIPES AND FITTINGS / WIRES AND CABLES/ uPVC WINDOWS AND DOORS
www.sudhakarpipes.com sales@sudhakarpipes.com PH:+91 97058 07556

కరీంనగర్ 28-7-2019 ఆదివారం సిటీ సంపుటి 45 సంచిక 349
రూ. 8-00. పేజీలు 14+16+32 www.eenadu.net
Karimnagar, Visakhapatnam, Hyderabad, Vijayawada, Tirupati, Ananthapuramu, Rajamahendravaram, Suryapet, Guntur, Nellore, Srikakulam, Kurnool, Tadepalligudem, Warangal, Kadapa, Nizamabad, Khammam, Ongole, Mahaboobnagar, Chennai, Bengaluru, Mumbai, Delhi

మహారాష్ట్రలోని తానె జిల్లా ఐద్వాపూర్ సమీపంలో శనివారం వరద నీటిలో చిక్కుకున్న మహాలక్ష్మీ ఎక్స్‌ప్రెస్

వాన నీటిలో.. వరద ముంపులో..

- ముంబయికి 72 కి.మీ.దూరంలో.. వరదలో చిక్కుకున్న మహాలక్ష్మీ ఎక్స్‌ప్రెస్
- 12 గంటలకుపైగా తప్పని నిరీక్షణ
- కాపాడిన ఎన్డీఆర్ఎఫ్, నేవీ, ఆర్మీ దళాలు
- 1050 మంది ప్రయాణికులు సురక్షితం 14లో

పట్నం పంట పండుతోందిలా..

నగర జీవి 'పచ్చగా' జీవించేందుకు కొంగొత్త మార్గాల్ని అన్వేషిస్తున్నాడు. వ్యవసాయ భూమి కరవైన నగరాల్లో– బాల్కనీలు, మిద్దెలు, వాడిపడేసిన వస్తువులు, ఇంటి ఆవరణల్నే సేద్యపు నేలగా మలుచుకుంటూ.. పలు రకాల పంటల్ని పండిస్తున్నాడు. సొంతింటి ఆహార అవసరాలు తీర్చుకోవడం, వీధి చివరి మార్కెట్లో విక్రయించి నాలుగు డబ్బులు సంపాదించుకోవడం, స్థానిక కమ్యూనిటీలతో బంధాన్ని బలోపేతం చేసుకోవడం ఈ పట్నం సాగు ముఖ్యోద్దేశం. ఈ క్రతువుకు కొన్ని కంపెనీలూ ఆధునిక సాంకేతికతను జోడిస్తూ నగర వ్యవసాయానికి నయా సొబగులద్దుతున్నాయి. ప్రపంచంలోని అనేక నగరాల్లో కొనసాగుతున్న ఈ నూతన ఒరవడిపై ప్రత్యేక కథనం..

2లో

35ఎ రద్దు?

కశ్మీర్‌కు అదనపు బలగాల తరలింపు అందుకే?

- రాజకీయ నేతల్లో ఆందోళన
- వదంతులు వ్యాప్తి చేస్తున్నారన్న భాజపా

దిల్లీ: కశ్మీరీలకు ప్రత్యేక హక్కులు కల్పిస్తున్న రాజ్యాంగంలోని 35ఎ అధికరణాన్ని కేంద్రం రద్దు చేయబోతోందా? అలా చేయడం వల్ల ఉత్పన్నమయ్యే పరిస్థితులను ఎదుర్కోవడానికే కశ్మీర్ లోయలోకి అదనంగా 10వేల మంది పారామిలిటరీ జవాన్లను పంపుతోందా? ప్రభుత్వంలోని ఉన్నతస్థాయి వర్గాలను ఉటంకిస్తూ ఈ మేరకు పలు వార్తా కథనాలు వచ్చాయి. ...మిగతా 2లో

ఆ అధికరణం ఏం చెబుతోంది..

35ఎ అధికరణం కింద జమ్మూ కశ్మీర్‌లో శాశ్వత నివాసితుల హోదాను నిర్వచించే సంపూర్ణ అధికారం ఆ రాష్ట్ర శాసనసభకు ఉంది. ఈ హోదా ఉన్నవారికి ప్రభుత్వ ఉద్యోగాలు, రాష్ట్రంలో ఆస్తుల కొనుగోలు, ఉపకారవేతనాలు, ఇతర సంక్షేమ పథకాల్లో ప్రత్యేక హక్కులు లభిస్తాయి. ఈ అధికరణం కింద రాష్ట్ర శాసనసభ తీసుకునే ఎలాంటి చర్యలనూ రాజ్యాంగ ఉల్లంఘనగా పేర్కొనడం కుదరదు.

భద్రతను కట్టుదిట్టం చేయడానికే..

శ్రీనగర్: జమ్మూకశ్మీర్‌లో భద్రతను కట్టుదిట్టం చేయడానికి దాదాపు 10వేల మంది భద్రతా సిబ్బందిని తరలించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. కేంద్ర సాయుధ పోలీసు బలగాల నుంచి 100 కంపెనీలను తక్షణం అక్కడికి పంపాలని హోంశాఖ తన ఆదేశాల్లో పేర్కొంది. ఒక్కో కంపెనీలో దాదాపు 100 మంది జవాన్లు ఉంటారు. ఈ ఆదేశాలకు అనుగుణంగా సీఆర్పీఎఫ్ నుంచి 50 కంపెనీలు, సశస్త్ర సీమా బల్ నుంచి 30 కంపెనీలు, ఐటీబీపీ నుంచి 10, బీఎస్ఎఫ్ నుంచి 10 కంపెనీలను తరలిస్తున్నారు. కశ్మీర్ లోయలో ఉగ్రవాద నిరోధక చర్యలు, శాంతి భద్రతలను పటిష్ఠం చేయడానికి ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. మరోవైపు అదనపు బలగాల మోహరింపు నిర్ణయాన్ని జమ్మూకశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి మెహబూబా ముఫ్తీ తప్పుపట్టారు.

అత్తవనర ద్వారం నుంచి నడుచుకుంటూ ప్లాట్‌ఫాం మీదికి వస్తున్న ప్రయాణికులు

మెట్రో రైలుకు తప్పిన ప్రమాదం

- పట్టాలపై పడిన రక్షణ కడ్డీ 5లో
- అరగంటకు పైగా ఆగిన రైళ్ల రాకపోకలు

విద్యా దాతలకు స్వాగతం

- సర్కారు బడులకు చేయూతనిచ్చే వారి కోసం పోర్టల్
- ఆగస్టులో అందుబాటులోకి తెస్తున్న విద్యాశాఖ
- ప్రవాస తెలంగాణ వాసులు, పూర్వ విద్యార్థులపై ఆశలు 3లో

విద్యుత్ వాహనాలపై జీఎస్టీ 5శాతమే

- ఛార్జర్లు, ఛార్జింగ్ కేంద్రాలపై కూడా పన్ను తగ్గింపు 3లో
- ఆగస్టు 1 నుంచే అమలులోకి
- జీఎస్టీ మండలి నిర్ణయం

ఐఏఎస్ మురళి వీఆర్ఎస్

- సీఎంకు లేఖ అందజేసిన ఆకునూరి మురళి
- ఏడాదిగా పనిలేక అసంతృప్తితో ఉన్నా
- కొన్ని వర్గాల ఐఏఎస్‌లకు ప్రాధాన్య పోస్టుల్లో అన్యాయం 2లో

రొమ్ము క్యాన్సర్‌ను కనిపెట్టే జాకెట్

ఆవిష్కరించిన కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ మంత్రిత్వ శాఖ 5లో

విశ్వాసం నిలిచేనా?

- కర్ణాటకలో భాజపాకు అడ్డంకులెన్నో..
- స్పీకర్‌పైనా అవిశ్వాస తీర్మానానికి ఎత్తులు
- ఆర్థిక బిల్లుకు సహకరిస్తామన్న జేడీఎస్

ఈనాడు డిజిటల్, బెంగళూరు: కన్నడనాట యడియూరప్ప సర్కారు విశ్వాస పరీక్ష అంతం పతాకస్థాయి చర్చకు తావిస్తోంది. బలపరీక్ష నిరూపించుకోవడం ఆషామాషీ కాదనే అభిప్రాయాలు వస్తున్నాయి. ఒకవైపు రాజీనామా చేసిన ఎమ్మెల్యేల భవితపై స్పష్టత రాలేదు. వీరిలో ఒకరిద్దరు సొంత పార్టీ నాయకులతో సంప్రదిస్తున్నట్లు వార్తలొస్తున్నాయి. దీంతో కమలనాథులు మరింత అప్రమత్తమవుతున్నారు. భాజపాకు సభావిశ్వాసం దక్కకుండా కాంగ్రెస్ శతథా ప్రయత్నిస్తోంది. మరోవైపు మద్దతుకోరి తనకు తానుగా వస్తే భాజపాతో కలిసేందుకూ వెనకాడబోమని జేడీఎస్ నర్మగర్భంగా సంకేతాలు పంపుతోంది. రెండు రోజులుగా దళ్ అధిపతులు హెచ్.డి.దేవేగౌడ, కుమారస్వామి పార్టీ సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఈ సమావేశాల్లో విన్నాభిప్రాయాలు వస్తున్నాయి. సగానికి సగం సభ్యులు భాజపాకు బయటినుంచి మద్దతివ్వాలని పట్టుబడుతున్నారు. ఈ విషయంలో పార్టీ అధినేతలు వేచి చూసే ధోరణిలో ఉన్నారు. భాజపానే స్వయంగా కోరితే మద్దతుపై ఆలోచించాలని అంతర్గత చర్చల్లో నిర్ణయించినట్లు సమాచారం. అన్నింటికీ మించి ఆర్థిక బిల్లుకు సహకరిస్తామని దేవేగౌడ ప్రకటించటం వారి ఆలోచనలో మార్పును తెలియజేస్తోంది. మధ్యంతర ఎన్నికల పరిస్థితులకు తాము వ్యతిరేకమని చెబుతున్న జేడీఎస్ పరోక్షంగా భాజపా మైత్రికి ఇష్టపడుతున్నట్లే కనిపిస్తోంది.

స్పీకర్ నిర్ణయంపై పోరాడతాం: అసమ్మతి ఎమ్మెల్యేలు

కాంగ్రెస్ నేతలు అసత్య ప్రచారాలే చేస్తున్నారని అసమ్మతి ఎమ్మెల్యేలు మరోమారు స్పష్టం చేశారు. తాము కాంగ్రెస్ నాయకులెవరితోనూ మాట్లాడలేదని వారు మాధ్యమాలకు వివరించారు. 'మేము సంకీర్ణ ...మిగతా 2లో

సుందిళ్ల బ్యారేజీ వద్ద నీరు

వారంలో సుందిళ్ల నుంచి నీటి ఎత్తిపోత

- సిద్ధమైన ఆరు పంపులు
- కాళేశ్వరం సందర్శనకు మీడియా సంపాదకులు

ఈనాడు, హైదరాబాద్: కాళేశ్వరం ప్రాజెక్టులోని మూడో బ్యారేజీ సుందిళ్ల నుంచి ఎల్లంపల్లికి నీటిని ఎత్తిపోసేందుకు ఏర్పాట్లు ముమ్మరమయ్యాయి. వారం రోజుల్లోనే ఆరు పంపుల ద్వారా నీటిని తరలించాలని నిర్ణయించారు. సుందిళ్ల బ్యారేజీలో శనివారం సాయంత్రానికి నీటి నిల్వ 3.74 టీఎంసీలకు చేరుకుంది. పంపులకు నీళ్లు అందగానే ఎత్తిపోత ప్రారంభించనున్నట్లు నీటిపారుదల శాఖ ఇంజినీర్లు ప్రకటించారు. ప్రాణహిత నుంచి వస్తున్న నీటిని మేడిగడ్డ బ్యారేజీ ద్వారా కన్నెపల్లి ...మిగతా 2లో

గోదావరిలో 115 కిలోమీటర్ల మేర జలాలు: సీఎం

ప్రపంచంలోనే అతి భారీ ఎత్తిపోతల పథకమైన కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా ప్రాణహిత నది జలాల ఎత్తిపోత కొనసాగుతోందని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు రికార్డు సృష్టించిన సందర్భంగా రాష్ట్రంలోని 300 మంది మీడియా సంస్థల ప్రతినిధులను ఆ ప్రాజెక్టు వద్దకునకు లేదంటే ఆగస్టు మొదటివారంలో తీసుకెళ్లాలని సీఎం నిర్ణయించారు. దీనిపై శనివారం ప్రజా సంబంధాల అధికారులతో చర్చించారు. గోదావరిలో చుక్క నీరు రాకపోయినా ప్రాణహిత నుంచి వచ్చేనీటిని మేడిగడ్డ నుంచి సుందిళ్ల వరకు ఎత్తిపోస్తున్నామన్నారు. గోదావరిలో 115 కిలోమీటర్ల మేర జలాలు నిండి జలకళ ఉట్టిపడుతోందని తెలిపారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో దాదాపు 20 టీఎంసీల నీరు వచ్చి చేరిందన్నారు.

ఇదీ సంగతి!

అప్పు సంగతి భోంచేశాక మాట్లాడుతాడట. ఈ పూటకు కిలో బియ్యం పెట్టమంటున్నాడు..

తీపి రైతుకు నష్టాల చేదు

- ఈ ఏడాది చెరకు పంటకు ధర పెంచని కేంద్రం
- గతేడాది స్థాయిలోనే టన్నుకు రూ.2,750
- టన్నుకు రూ.3,500 ఇస్తేనే గిట్టుబాటు: రాష్ట్ర చక్కెర శాఖ
- రాష్ట్రంలో పడిపోయిన చెరకు సాగు విస్తీర్ణం

ఈనాడు, హైదరాబాద్ : చెరకు రైతులకు కేంద్రం మొండిచేయి చూపింది. చెరకు పంట కొనుగోలు ధర ఈ ఏడాది పెంచడం లేదని, గతేడాది ఇచ్చినట్లుగా ఈసారీ ఇవ్వాలని తాజాగా ఆదేశాలు జారీచేసింది. గతేడాది టన్నుకు రూ.2,750 చొప్పున ధర చెల్లించి చెరకు పంటను చక్కెర మిల్లులు కొన్నాయి. ఈ సీజన్‌లోనూ ఇదే ధర ఇవ్వాలని ప్రకటించడంపై రైతులు నిరసన వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణలో టన్ను చెరకు పండించడానికి సాగు వ్యయం రూ.3,400 అవుతుందని చక్కెర శాఖ 'జాతీయ వ్యవసాయ వ్యయ, ధరల కమిషన్ (సీఏసీపీ)కి సిఫార్సు చేసింది. టన్నుకు రూ. 3,500 చెల్లిస్తేనే రైతులకు గిట్టుబాటు అవుతుందని తెలిపింది. తెలంగాణ సిఫార్సును కేంద్రం పరిగణనలోకి తీసుకోలేదు. ఇతర పంటలకు ఏటా 'మద్దతు ధర' పేరుతో కేంద్రం ప్రకటిస్తుంది. చెరకు పంటకు మాత్రం 'వాస్తవిక, గిట్టుబాటు ధర'(ఫెయిర్ అండ్ రెమ్యూనరేటివ్ ప్రైస్-ఎఫ్ఆర్‌పీ)ని ఏటా ప్రకటిస్తోంది. ఎఫ్ఆర్‌పీనే రైతులకు చెల్లించి పంటను చక్కెర మిల్లులు కొనాలి. సాగు ఖర్చులు విపరీతంగా పెరుగుతున్నా పంటకు ధర పెంచకపోవడం అన్యాయం అని రైతులు వాపోతున్నారు. చెరకును సరికి మిల్లుకు తరలించడానికి టన్నుకు రూ.800 నుంచి రూ.1000 వరకు కూలీలు వసూలు చేస్తున్నారని..టన్నుకు రూ.2,750 ఇస్తే ఇక తమకు మిగిలేదేముంటుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు రాష్ట్రంలో వర్షాలు లేక చెరకు సాగు విస్తీర్ణం లక్ష ఎకరాల నుంచి 70 వేల ఎకరాలకు తగ్గింది. ఎఫ్ఆర్‌పీ రూ. 3,500కు పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం తరచూ అడిగినా పెంచలేదని చక్కెర శాఖ సంచాలకుడు బద్రు మాళోత్ 'ఈనాడు'కు చెప్పారు. పంట సాగు ఖర్చులు పెరిగిన మాట వాస్తవమేనని ఆయన స్పష్టం చేశారు.

'బస్తర్' ఎన్‌కౌంటర్‌లో ఏడుగురు నక్సల్స్ మృతి

మృతుల్లో ముగ్గురు మహిళలు

దుమ్ముగూడెం, సూర్యాపేట: నక్సల్స్‌కు మరో గట్టి ఎదురు దెబ్బ తగిలింది. పోలీసులకు, నక్సల్స్‌కు మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో ఒకే రోజు ఏడుగురు నక్సల్స్ మృతి చెందగా మరో నోట ముగ్గురు నక్సల్స్‌ను పోలీసులు అరెస్టు చేశారు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బస్తర్ జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఏడుగురు నక్సల్స్ మృతి చెందారు. ఇందులో ముగ్గురు మహిళలు కూడా ఉన్నారు. నగర్నార్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని తిరియా గ్రామం అటవీ ప్రాంతంలో శనివారం తెల్లవారుఝామున 4 గంటలకు ఈ ఎన్‌కౌంటర్ జరిగినట్లు డివిజ్ సుందర్‌రాజ్ తెలిపారు. అమరవీరుల వారోత్సవాలను ...మిగతా 2లో

పట్నం పంట పండుతోంది

నగరాల్లో స్థానికుల అవసరాలు తీరుస్తున్న వినూత్న వ్యవసాయ పద్ధతులు

కిక్కిరిసిన జనాభాతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న నగరాల్లో ఆహార భద్రత పేను సవాలుగా మారుతోంది. దీన్ని అధిగమించేందుకు – నగరాల్లోనే అందుబాటులోఉన్న కొద్దిపాటి స్థలంలో.. మిద్దెలపై, బాల్కనీల్లో, కార్యాలయ ఆవరణల్లో తాజా పండ్లు, కూరగాయలు పండించేందుకు ప్రపంచవ్యాప్తంగా విస్తృత కృషి జరుగుతోంది. ఇలా పండించిన పంటల్ని అమ్ముకోవడానికి ఇళ్ల పరిసరాల్లోనే మార్కెట్లను ఏర్పాటుచేస్తున్నారు కొందర్లు.. స్థానిక అర్థిక వ్యవస్థా బలోపేతమవుతోంది. వినియోగదారులకు తాజా పండ్లు, కూరగాయలు అందుబాటులోకి వస్తున్నాయి. వ్యవసాయాన్ని నగర జీవనంలో భాగంగా చేయడానికి వివిధ దేశాల్లో కంపెనీలు, స్థానిక కమ్యూనిటీలు వినూత్న ప్రయోగాలు, ప్రాజెక్టులతో ముందుకొస్తున్నాయి.

టోక్యో(జపాన్) కార్యాలయ వ్యవసాయం

జపాన్‌లో పసోనా గ్రూపు ఓ కొత్త ప్రయోగం చేస్తోంది. టోక్యోలోని తన ప్రధాన కార్యాలయంలోనే పండ్లు, కూరగాయల మొక్కల్ని పెంచుతోంది. ఇప్పుడు సమావేశ మందిరాల పైకప్పులకు టొమాటో మొక్కలు వేలాడుతూ ఉంటాయి. కొత్తిమీర, కరివేపాకు మొక్కలు సమావేశ మందిరాల్లో పెరుగుతుంటాయి. భవన లాబీల్లో వరి కనిపిస్తూ ఉంటుంది. పని ప్రదేశంలో ఉద్యోగులకు ఉపశమనం కలిగించడం, వ్యవసాయం గురించి కొత్తగా ఆలోచించడం, పంటలపై ఉద్యోగులకు అవగాహన కల్పించడం దీని ముఖ్య ఉద్దేశం. ఇప్పుడు పండే పంటల్ని కంపెనీ క్యాంటీన్‌లోనే విక్రయిస్తారు.

సింగపూర్ స్కై గ్రీన్స్

అత్యధిక జన సాంద్రత కలిగిన సింగపూర్‌లో సేద్యానికి భూభాగం కరువు. అందువల్ల ఇప్పుడు జాక్ ఎన్‌జీ అనే పారిశ్రామిక వేత్త 'స్కై గ్రీన్స్' అనే కొత్త ప్రాజెక్టు ద్వారా పంటలు సాగుచేస్తున్నారు. సన్నటి, పొడవాటి ట్రేలలో ఆకుకూరలు, మూరగాయలు పండిస్తున్నారు. స్టీలు కమ్మీలతో తయారుచేసిన బక్కీ. ప్రేమలో 32 ట్రేలు ఉంటాయి. ఇవి వృత్తాకారంలో పైకి కిందికీ కదులుతూ ఉండడం వల్ల ప్రతి ట్రే కూ తగిన మొత్తంలో సూర్యరశ్మి అందుతుంది. ఇప్పుడు పండే ఆకుకూరలు, మూరగాయల్ని సింగపూర్ మార్కెట్లో అమ్ముతున్నారు.

లండన్ (బ్రిటన్) పెట్టెల్లో పెంచుదాం

చేపల్ని, మొక్కల్ని ఏకకాలంలో పెంచే ప్రాజెక్టును 'గ్రోబ్ అర్బన్ ఫార్మ్స్' అనే కంపెనీ లండన్ నగరంలో అమలుచేస్తోంది. ఇందుకోసం 20 అడుగుల పొడవు, వెడల్పున్న గాజు పెట్టెల్ని వినియోగిస్తోంది. ఈ పెట్టెల్ని నీటితో నింపి అందులో చేపల్ని వదులుతారు. పెట్టెల అంచుల్లో నిలువుగా బాల్కనీ స్థంబాల్లాంటి నిర్మాణాల్ని ఏర్పాటుచేసి.. అందులో మొక్కల్ని పెంచుతారు. చేపల ట్యాంకులోని నీటిని ఈ మొక్కల గుండా ప్రవహింపజేస్తారు. చేపల వ్యర్థాలు మొక్కలకు సమృద్ధిగా పోషకాల్ని అందిస్తాయి.

సావొపాలో(బ్రెజిల్) ఏటవాలు పైకప్పులపై సాగు

ఇంటి పైకప్పులు, బాల్కనీలను సారవంతమైన సాగు నేలలుగా మలచడంలో సావొపాలోలోని వ్యవసాయ సాంకేతిక సహణుడు మార్కోస్ విజ్జోరియానో విజయం సాధించారు. పైకప్పులు చేసే ట్రెల్లిను 'వీ' ఆకారంలో తయారుచేయించారు. ఇవి పొడవుగా ఉండి, మట్టిని నిలిపి ఉంచుతాయి. నీరు ఎక్కువ వృథా కాదు. తేమను పట్టి ఉంచుతాయి కాబట్టి నీరు పెద్దగా అవసరం ఉండదు. ఈ పైకప్పులపై పండించిన పంటల్ని స్థానిక మార్కెట్లో విక్రయిస్తున్నారు.

మాంట్రియల్(కెనడా) స్థానికతకు పెద్దపీట

స్థానికంగా ఆహార సరఫరా లైన్లను అభివృద్ధిచేయడానికి 'లుపా ఫార్మ్స్' అనే సంస్థ మాంట్రియల్‌లో దాదాపు 1.75 ఎకరాల స్థలంలో రూఫ్‌టాప్ (గ్రీన్‌హౌస్(మిడ్డె పంట)ను ఏర్పాటుచేసింది. ఇందులో ఆకుకూరలు, కొత్తిమీర, కరివేపాకు, మిర్చి, వంకాయలు పండిస్తోంది. దీనిని స్థానికంగా దాదాపు 4వేల మందికి విక్రయిస్తోంది.

దర్హమ్ (అమెరికా) వ్యవసాయ భవంతి

భవంతిపై పంట పండింది.. అదే భవనంలోనే విక్రయించే సరికొత్త ప్రాజెక్టును అమెరికా ఉత్తర కరోలినాలోని దర్హమ్ నగరంలో అమలుచేయబోతున్నారు. ఇందుకోసం 8 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో భవనాన్ని నిర్మిస్తారు. భవనం లోపలి భాగాన్ని ఆహార విక్రయానికి వినియోగిస్తారు. భవనం పైభాగంలో పుట్టగొడుగులు, పండ్లు, కూరగాయల్ని పెంచుతారు. ఇప్పటికే ఇలాంటి చిన్న భవనం ఒకదాన్ని బెంజమిన్ గ్రీన్ అనే వ్యక్తి ఈ నగరంలో వినియోగంలోకి తెచ్చారు.

బెర్లిన్(జర్మనీ) కాదేదీ పంటకు అనర్హం

వాడేసిన పాల డబ్బాలు, బియ్యం బాళీ సంచులు, ప్లాస్టిక్ పెట్టెలు.. ఇలా వృథాగా పడి ఉన్న రకరకాల వస్తువుల్ని ఉపయోగించి పంటలు పండించే విధానాన్ని జర్మనీలోని బెర్లిన్ నగరంలో అమలుచేస్తున్నారు. ఈ వస్తువుల్లో మట్టిని నింపి.. బాళీ ప్రదేశాల్లో ఉంచి.. కూరగాయలు, పూలమొక్కల్ని పెంచుతున్నారు. దీనికి 'ప్రిస్టినెసినర్‌గార్టెన్' అని పేరు పెట్టారు.

సియాటిల్ (అమెరికా) స్థానికంగా అమ్ముకోవచ్చు

స్థానిక కమ్యూనిటీలే పంటల్ని పండింది.. వాటిని మార్కెట్ చేసే విధానాన్ని అమెరికాలోని సియాటిల్ నగరంలో అమలుచేస్తున్నారు. దీనికి 'బీకాన్ ఫుడ్ పార్క్స్' అని పేరు పెట్టారు. నగరంలోని సిటీ పార్కుకు ఆనుకుని 7 ఎకరాల స్థలంలో పండ్లు, కూరగాయలు, చిరు ధాన్యాల మొక్కల్ని పెంచుతున్నారు. మరోవైపు నగర వాసులు తమ విశాలమైన ఇళ్ల ఆవరణల్లో, బాల్కనీలు, పై కప్పులపై పండ్లు, కూరగాయలు పండిస్తున్నారు. తేనెను ఉత్పత్తిచేస్తున్నారు. స్థానికంగా నిర్వహించే 'ఫార్మర్స్ మార్కెట్'లో వాటిని విక్రయిస్తారు. తద్వారా తాజా పండ్లు, కూరగాయలు స్థానికులకు అందుబాటులోకి వస్తాయి.

- ఈనాడు ప్రత్యేక విభాగం

తెలంగాణ ప్రాంతంలో గాంధీజీ

ఈనాడు 1869 - 2019 150 జయంతి ప్రత్యేక కథనాలు

1946 జనవరి ఆఖరి వారంలో గాంధీజీ దక్షిణ భారత హిందీ ప్రచార సభ రజతోత్సవాలకు మద్రాసు రానున్నారని తెలిసి ఆయన తిరిగి కాజీపేట మీదుగా వార్తా చెళ్లేటప్పుడు ఖమ్మం, వరంగల్లులలో ఆయనతో సభలు ఏర్పాటు చెయ్యాలని తలపోశారు ఆంధ్ర జాతీయ పక్ష నాయకులు. మొదట గాంధీజీ ఆగడానికి వీలు లేదని జాబు రావటంతో నాయకులంతా నిరాశకు గురయ్యారు. చివరికి గాంధీజీ మద్రాసు వచ్చిన తర్వాత ఎస్. రాజలింగం గారిని ఆయన వద్దకు స్వయంగా పంపారు. ఆయన తెలంగాణ ప్రాంతంలో ఆగవలసిన అవసరం గురించి వివరించి ఒప్పించటంతో మార్గంలోని స్టేషన్లన్నింటిలో ఆగేందుకు అంగీకరించారు గాంధీజీ.

అప్పట్లో గాంధీజీ రాకకు 2-3రోజుల సమయమే ఉంది. ఏర్పాట్లన్నీ తత్వరత్వరగా చెయ్యాల్సి వచ్చింది. చేలాది కరపత్రాలు అచ్చువేసి వరంగల్లు, నల్గొండ జిల్లాల్లో పంచిపెట్టారు. హైదరాబాదు నుంచి ప్రత్యేకంగా లౌడు స్పీకర్లు తెప్పించారు. విజయవాడ నుంచి ప్రసిద్ధ ఫొటోగ్రాఫరు వీరన్నను పిలిపించారు. ఖమ్మంలో వెంకటగిరి క్రాసింగు వద్ద విశాలమైన మైదానంలోనూ, పక్కనున్న గుట్టలుమీదా జనం కూర్చునేందుకు ఏర్పాట్లు చేశారు. తెల్లారితే గాంధీజీ వస్తారనగా రాత్రి 8 నుంచే జనం రావటం ఆరంభించారు. మహాత్ముడి మాటలు అందరికీ వినపడతాయనీ, లేచి నిలబడవద్దని రాత్రి నుంచే ప్రజలకు శిక్షణ ఇచ్చారు. ఉదయానికి సుమారు 80వేల మంది చేరారు. అయినా ఎక్కడా క్రమశిక్షణ తప్పలేదు. ఉదయం సుమారు 8.30 ప్రాంతంలో గాంధీజీ రైలు మైదానం వద్ద ఆగింది. తొక్కిసలాటలు జరుగుతాయని ఎవరూ ఎడుదుకూడా వెళ్లలేదు. గాంధీజీ స్వయంగా చక్కగా వేదిక మీదకు వచ్చారు. ప్రసన్నవదనంతో జనాన్ని కలియజూసి, వారి నిశ్శబ్దాన్ని చూసి హర్షం వ్యక్తం చేస్తూ 3-4 నిమిషాలు ప్రసంగించారు. కులమత చేస్తాలు వద్దనీ, అస్పృశ్యత అసలే కూడదనీ, మద్యం ముట్టకుండా సంగ్రామంలో పాల్గొనాలని వివరించారు. మరోసారి సభకు నమస్కరించి వెళ్లి రైలెక్కారు. ఆయన వేగం చూసి జనం విస్తుబోయారు. అంతమంది జమ్మం మెట్లకు ఎన్నడూ రాలేదు. పాల వారు, హోటళ్ల వాళ్లు కూడా మహాత్ముడి దర్శనం కోసం రావటంతో కాఫీ, టిఫిన్లు కూడా దొరకక జనం ఇబ్బందులు పడ్డారు. వెళ్లటానికి బస్సులు, ప్రైవేటు బాలు దొరకటంతో చివరికి లారీల యజమానులే ముందుకొచ్చి నాలుగు లారీలలో జనాన్ని సూర్యాపేట, కోదాడల వరకూ దింపారు. సాయంత్రానికి గానీ జనం ఇళ్ల చేరలేదు.

(నాటి నిర్వాహకుల్లో ఒకరైన కేదాటి నారాయణరావు రాసుకున్న కథనం నుంచి)

ఛత్తీస్‌గఢ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షల్లో దంపతుల ఘనవిజయం

- ప్రథమ, ద్వితీయ స్థానాలు పొందిన అనుభవ్, విభాసింగ్

బిలాస్‌పూర్: దృఢసంకల్పం, చెదరని విశ్వాసంతో కష్టపడి చదివిన ఆ దంపతులు పోటీ పరీక్షల్లో ప్రశంసనీయమైన విజయాన్ని సాధించారు. ఛత్తీస్‌గఢ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షల్లో అనుభవ్‌సింగ్, ఆయన భార్య విభాసింగ్‌లు ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచారు. పదకొండేళ్లపాటు ఈ పరీక్షల కోసం వారు పడిన శ్రమ అద్భుత ఫలితాన్నిచ్చింది. ఈ పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే క్రమంలోనే వీరిద్దరూ ఒకరికొకరు 2008లో పరిచయమయ్యారు. ఆ పరిచయం (ప్రేమకు... ఆ తర్వాత 2014లో పెళ్లికి దారితీసింది. పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షల కోసం ఇద్దరం కలిసికట్టుగా కృషి చేసినట్లు అనుభవ్‌సింగ్ చెప్పగా... కఠిన్యతగా ఉత్తీర్ణత సాధిస్తామని తనకు గట్టి నమ్మకం ఉండేదని విభాసింగ్ తెలిపారు.

ఏడుగురు ఉన్నతాధికారులకు పదోన్నతులు!

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలో వివిధ శాఖలకు చెందిన ఏడుగురు ఉన్నతాధికారులకు పదోన్నతులు కల్పించాలని శాఖాపరమైన పదోన్నతుల కమిటీ నిర్ణయం తీసుకుంది. దీనిపై ఉత్తర్వులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరింది. ఆర్థిక, విద్యుత్, హోంశాఖ, సాంకేతిక విద్యాశాఖ అధికారులు ఐదుంటే ఉన్నారు.

2016 మెయిన్స్ TET పేపర్ వన్ ఫస్ట్‌రాంక్ 134/150
2017 మెయిన్స్ TET పేపర్ వన్ ఫస్ట్‌రాంక్ 139/150
కొత్త బ్యాచ్ ప్రారంభం
ప్రగతి DSC
TET-I + SGT
5 నెలల్లో ప్రకటనలు : 29-7-2019, పాఠాలు : 4-32 మిందికి
ఆగస్టు ఆఖరున 27 నుంచి 2019 మెయిన్స్ పరీక్షలకు పేపర్ 1 పాఠాలతో పాటు పేపర్ 2 కు ప్రత్యేక బ్యాచ్ ప్రారంభం
98852 72474, 73821 78356

New Batch Starts on 27st July for
ECET
Regular / Backlog Subjects
SUB-ENGG.
Regular / Weekend Batches
SAIMEDHA
Koti, Hyd. 9246212138

TET పేపర్-1 & 2 గురుకుల టీచర్స్ TET+DSC+SGT సమాంతరం
TET బ్యాచ్‌లు & స్టడీమెటీరియల్ అందుబాటులో ఉన్నాయి
FREE DEMO : 28-7-2019@10AM
Batch-2017, 18 స్టడీమెటీరియల్ పై 17, 27 పాఠాలు ఉచితం
3000లకు పైగా ఉద్యోగులు సాధించిన విధానంలోనే పాఠాలు
జిల్లాల వారీగా (Social / Bio.Sci.) అభ్యర్థులకు ప్రత్యేక తరగతులు
బాసర
మరిన్ని వివరాలకు సంప్రదించండి
9666344155
7674883683

TS GENCO
TS SPDCL
Sub - Engg.
AE
JLM
AP గ్రామ సచివాలయంలో ఉద్యోగాలు
AP పట్టణ
New Batches : 29-7-2019
SAIMEDHA
9492641234

బిజినెస్ కాంపిటిషన్స్ వెబ్‌సైట్ vijetcompetitions.net
వి.పి. గ్రామ/వార్డు సచివాలయం సెక్రటరీస్ బిక్స్ కోచింగ్
జనరల్ స్టడీస్ & మెంటల్ ఎబిలిటీ TM, EM
కేవలం బుక్స్ రూ.169.00
9963293399 | 9963511135

వారంలో సుందిళ్ల నుంచి నీటి ఎత్తిపోత

(ముందటి పేజీ తరువాయి)

పంపుహౌస్ నుంచి ఎత్తిపోస్తున్నారు. ఆరు పంపుల ద్వారా ఇప్పటికే 10.17 టీఎంసీల నీటిని అన్నారం బ్యారేజీకి తరలించారు. ఈ బ్యారేజీ నుంచి నాలుగు పంపుల ద్వారా 3.74 టీఎంసీల నీటిని సుందిళ్లకు ఎత్తిపోశారు. మరోవైపు గోదావరి పరివాహకంలోని ఎల్లంపల్లికి 1514 క్యూసెక్కులు, కడెం ప్రాజెక్టుకు 1459 క్యూసెక్కుల ప్రవాహం ప్రారంభమైంది. కృష్ణానదిపై ఉన్న ఆలమట్టి ప్రాజెక్టుకు 22 వేల క్యూసెక్కులకు పైగా ప్రవాహం వస్తోంది.

గోలివాడ పంపుహౌజ్ సమీపంలోకి కాళేశ్వరం జలాలు

రామగుండం, మంథని గ్రామీణం, మహదేవ్‌పూర్, కాళేశ్వరం, న్యూస్‌టుడే: కాళేశ్వరం ప్రాజెక్టు నీరు పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం గోలివాడ పంపుహౌస్ సమీపానికి చేరింది. శనివారం సాయంత్రం ఆరు గంటలకు అంతర్గాం మండలంలోని రైల్వే వంతెన దాటి గోలివాడ సమ్మక్క, సారలమ్మ గద్దెల వరకు నీరు చేరుకుంది. పంపుహౌస్ హెడ్ రెగ్యులేటర్ గేట్లు వరకు నదిలో నీటిమట్టం చేరితేనే ఆప్రోచ్ కాలువ గుండా పంపుహౌస్ పోర్టబే సంపునకు నీటిని మళ్లిస్తారు. పోర్టబే సంపు పూర్తిగా నిండాక మోటార్లు ప్రారంభించి ఎల్లంపల్లి జలాశయంలోకి ఎత్తిపోస్తారు. తెలంగాణ వ్యాప్తంగా వర్షాలు కురుస్తుడటంతో ఎగువ నుంచి రెండు రోజుల వ్యవధిలో వరద వచ్చే అవకాశం ఉందని, ఇంజినీరింగ్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని కాళేశ్వరం ప్రాజెక్టు ఈఎన్‌సీ నల్ల వెంకటేశ్వర్లు ఆదేశించారు. శనివారం ఆయన భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరం ప్రాజెక్టు పనులను పరిశీలించారు. కన్నెపల్లి పంపుహౌస్ నుంచి మూడు రోజులుగా ఆరు పంపులతో గోదావరి జలాలను ఎత్తిపోశారు. వారం రోజుల క్రితం నాలుగు పంపులతో పరిమితం చేశారు. ఎగువ నుంచి ఉధృత నదుల ప్రవాహం తగ్గడంతో నీటి లభ్యత తక్కువగా ఉంది. నీటి లభ్యత తక్కువగా ఉండడంతో శనివారం ఏడో పంపును ప్రారంభించాల్సి ఉండగా వాయిదా పడింది. మేడిగడ్డ బ్యారేజీ వద్ద 4.7, అన్నారం బ్యారేజీ వద్ద 8 టీఎంసీల నీటి నిల్వ ఉన్నట్టు అధికారులు తెలిపారు.

విశ్వాసం నిలిచేనా?

(ముందటి పేజీ తరువాయి)

ప్రభుత్వంతో విసిగిపోయాం. అందుకే రాజీనామా చేశాం. మళ్లీ వారికి మద్దతు చేసే లేదు. స్పీకర్ మాపై ఏ నిర్ణయం తీసుకున్నా న్యాయస్థానాల్లో పోరాడి విజయం సాధిస్తాం' అని అసమ్మతీయులు స్పష్టం చేశారు.

విశ్వాసానికి అడ్డువుల్లలు

విధానసభలో సోమవారం ప్రవేశపెట్టే విశ్వాస పరీక్ష, ఆర్థిక బిల్లుపై తీర్మానాలు అతి ముఖ్యమైనవి. రాజీనామా చేసిన వారిలో ఇప్పటికే ముగ్గురు అనర్హులు కాగా సభలో సభ్యుల సంఖ్య 221కు చేరింది. అధికార పక్షం భాజపా 111 సభ్యుల మద్దతు చూపాల్సి ఉంది. రాజీనామా చేసిన వారిలో 13 మందిపై స్పీకర్ ఏ నిర్ణయమూ తీసుకోనందున వీరంతా తమ సభ్యులుగే కాంగ్రెస్ వాదిస్తోంది. ముగ్గురిపై స్పీకర్ వేటు వేయటంతో మిగిలిన వారిలో భయం మొదలైనట్టు ప్రచారం సాగుతోంది. వారంతా సోమవారం సభకు హాజరైతే భాజపా ఇబ్బందుల్లో పడుతుంది. అన్నింటికీ మించి ఆర్థిక బిల్లును సోమవారం సభ ఆమోదించాల్సి ఉంది. విశ్వాస తీర్మానం, ఆర్థిక బిల్లుపై చర్చలు సుదీర్ఘంగా కొనసాగితే పరిస్థితి తారుమారవుతుంది. అసమ్మతి ఎమ్మెల్యేలను మంగళవారం వరకు సభకు రాకుండా చూసుకోవాల్సిన అవసరం భాజపాపై ఉంది.

స్పీకర్‌పైనే అవిశ్వాసం?

సభ్యుల రాజీనామాలపై స్పీకర్ రమేశ్‌కుమార్ నాన్చుడు ధోరణి అనుసరిస్తున్నారని గుర్తించిన భాజపా ఆయనపై సోమవారం అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు ప్రయత్నిస్తోంది. స్పీకరుపై అవిశ్వాసం ప్రవేశపెట్టాలంటే 2వారాల ముందునుగా నోటీసులివ్వాలి. ఆ అంశం సభ చర్చించాలన్న నిబంధనలు ఉన్నాయి. స్పీకరు ఇప్పటికే రాజీనామా పత్రాన్ని జేబులో పెట్టుకుని సభకు హాజరవుతున్నారు. ఆయనపై అవిశ్వాసం అనుకున్నంత సులువు కాదని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. కొందరు అసమ్మతి నేతలపై అనర్హత కొరడా ఝుళిపించిన స్పీకర్ మిగిలిన వారిపైనా అదే నిర్ణయం తీసుకుంటారనే వ్యాఖ్యలు ఉన్నాయి.

'బస్తర్' ఎన్‌కౌంటర్‌లో ఏడుగురు నక్సల్స్ మృతి

(ముందటి పేజీ తరువాయి)

పురస్కరించుకొని ఈ నెల 28వ తేదీ నుంచి ఆగస్టు 3 సమావేశాలు నిర్వహించాలని మావోయిస్టులు నిర్ణయించారు. ఈ సమావరంలో చత్తీస్‌గఢ్-ఒడిశా రాష్ట్రాల సరిహద్దున ఉన్న తిరియా-మాల్‌కోట్ అటవీ ప్రాంతాల్లో శనివారం డీఆర్జీ, సీఆర్‌పీఎఫ్ జవాన్లు గాలింపు చర్యలు చేపట్టారు. ఈ గాలింపు జరుపుతున్నప్పుడు కాల్పులు జరిగాయని డీఐజీ వివరించారు. సంఘటన స్థలంలో ఏడుగురు మృతదేహాలను స్వాధీనపరుచుకున్నామని వీరి వద్ద ఒక ఐఎన్‌ఎస్ఎస్ ఎస్ తుపాకీ, మూడు రైఫిళ్లతోపాటు మరికొన్ని ఆయుధాలు, సాహిత్యం కూడా లభించాయని డీఐజీ వివరించారు.

మరో సంఘటనలో ముగ్గురు మావోయిస్టులు అరెస్టు

సుకుమా జిల్లాలోని చింతగుఫా-ఎర్రబోరు అటవీ ప్రాంతాల్లో సీఆర్‌పీఎఫ్ జవాన్లు, పోలీసు బలగాలు కూంబింగ్ నిర్వహిస్తుండగా ముగ్గురు మావోయిస్టులు తారసపడ్డారు. పోలీసులను చూసి పారిపోతుండగా వెంటాడి పట్టుకొని అదుపులోకి తీసుకున్నారు. విచారణ అనంతరం ముగ్గురు మావోయిస్టులను అరెస్టు చేశారు.

ఈ ముగ్గురు మావోయిస్టులు చత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని అనేక దాడులనుగా దహనం చేయడంతో పాటు, పలు విధ్వంసకర, హింసాత్మక సంఘటనల్లో ప్రత్యక్షంగా పాల్గొన్నట్లు సుకుమా జిల్లా ఎస్పీ శంబల్ సింహ శనివారం విలేకర్ల సమావేశంలో వెల్లడించారు.

ఐపీఎస్ మురళి వీఆర్ఎస్

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్ర ప్రాథమిక పత్రాల (ఆర్కైవ్స్) శాఖ డైరెక్టర్ జనరల్, 2006 బ్యాచ్ ఐపీఎస్ అధికారి ఆకునూరి మురళి స్వచ్ఛంద పదవీ విరమణకు నిర్ణయం తీసుకున్నారు. వచ్చే ఏడాది మే వరకు ఆయనకు పదవీ కాలం ఉంది. శనివారం సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్కే జోషిని కలిసి ఆగస్టు 31 నుంచి తన పదవీ విరమణకు అనుమతించాలని కోరుతూ దరఖాస్తును అందజేశారు. రాష్ట్ర సర్వీసుకు చెందిన ఆయన 2006లో ఐపీఎస్‌గా పదోన్నతి పొందారు. వివిధ శాఖలో పనిచేశారు. పేదరిక నిర్మూలన సంస్థలో ఎక్కువ రోజులు ఉన్నారు. 2016లో కొత్త జిల్లాలు ఏర్పడ్డాక ఆయనను ప్రభుత్వం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్‌గా నియమించింది. వివాదాస్పద వ్యాఖ్యలు చేశారనే కారణంతో 2018లో బదిలీ చేసి, ప్రాథిన పత్రాల డీజీగా నియమించింది. అప్రాధాన్య స్థానం కేటాయించారని ఆయన పలు మార్లు అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఇతర ఐఏఎస్‌లతో సీఎస్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు.

రాజకీయాల ఆలోచన లేదు: మురళి

సీఎస్‌ను కలిసిన అనంతరం మురళి విలేకరులతో మాట్లాడారు. "అధికారిగా నేను పేదల కోసం కష్టపడ్డా. మారుమూల ప్రాంతాల అభివృద్ధి కోసం కృషి చేశా. ఏడాదిగా నాకు పని లేదు. అందుకే అసంతృప్తితో ఉన్నా. చాలా మంది కూడా అసంతృప్తితో ఉన్నారు. కొన్ని వర్గాల ఏఐఎస్‌లకు ప్రభుత్వంలో ప్రాధాన్య పోస్టులు ఇవ్వడం లేదు. పార్టీల నుంచి గతంలోనే ఆహ్వానాలు ఉన్నా రాజకీయాల్లో చేరాలన్న ఆలోచన లేదు. పదవీ విరమణ చేశాక విద్యావృద్ధి, పాఠశాలల బాగు కోసం కృషి చేస్తా. తెలంగాణలో కూడా పాఠశాలల్లో మౌలిక వసతులు సరిగ్గా లేవు" అని చెప్పారు.

35ఎ రద్దు?

(ముందటి పేజీ తరువాయి)

జాతీయ భద్రతా సంహారాలు ఆఖర్ డోలర్ రాష్ట్రంలో పర్యటించి వచ్చాక బలగాల తరలింపు నిర్ణయం వెలువడటంతో 35ఎ అధికరణంపై ఏదో జరగబోతోందన్న ఆందోళనలను రాష్ట్రంలోని రాజకీయ పార్టీలు వ్యక్తం చేస్తున్నాయి. అయితే బలగాల తరలింపుపై నేతలు వదంతులు వ్యాప్తి చేస్తున్నారని భాజపా నేత శివరాజ్ సింగ్ చౌహాన్ పేర్కొన్నారు.

మూడు రోజుల వర్యటనలో జోలో రాష్ట్రంలోని పోలీసు, పారామిలటరీ, సైనిక, పౌర అధికారులతో విస్తృత చర్చలు జరిపాం. నిమా సంస్థలతోనూ సమాలోచనలు జరిపాం. సంబంధిత వర్గాల కథనం ప్రకారం.. జ్రేత్ర స్థాయిలో తలెత్తే పరిస్థితులను ఎదుర్కోవడం కోసం సవివరమైన అత్యవసర ప్రణాళికను ఈ సందర్భంగా ఉన్నతాధికారులు సిద్ధం చేశారు. వేర్పాటువాద నాయకులు, క్యాడర్, ప్రధాన రాజకీయ పార్టీలు స్పందించే తీరును మదించారు. "35ఎ అధికరణం రద్దును వ్యతిరేకించే నెపంతో జాతి వ్యతిరేక శక్తులు హింసకు దిగే ప్రమాదం ఉందని, దాన్ని అరుపు చేయాలన్న విస్తృత ఆదేశాలు జారీ అయ్యినట్లు కనపడుతోంది. ఎట్లాడా అలసత్వాన్నికి తావులేని విధంగా ప్రతి అంశంపైనా దృష్టి పెట్టారు' అని ఆ వర్గాలు పేర్కొన్నాయి. 35ఎ రద్దు అనంతరం చేపట్టబోయే ఆపరేషన్లకు సంకేత నామం కూడా ఇచ్చినట్లు తెలిపాయి. కేంద్ర ఆదేశాలకు అనుగుణంగా అదనపు బలగాల తరలింపు మొదలైందని, ప్రత్యేక విమానాల్లో బలగాలు శ్రీనగర్ విమానాశ్రయానికి చేరుకుంటున్నాయని వివరించాయి. విమానాశ్రయం, రేడియో, దూరదర్శన్ కేంద్రాలు, విద్యుదుత్పత్తి కేంద్రాలు, విద్యుత్ గ్రిడ్‌లు, నీటి సరఫరా, ఆసుపత్రులు, భద్రతా శిబిరాల వద్ద అదనపు మోహరింపులు చేపడుతున్నారు. అల్లర్లను స్పష్టించే అవకాశమున్న వారి పేర్లతో జాబితాలను సిద్ధం చేశారని, జాతి వ్యతిరేక శక్తులను ముందుగానే అదుపులోకి తీసుకునే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు తెలిపాయి. ప్రధాన రాజకీయ పార్టీల నేతలపైనా దృష్టి ఉంటుందని వివరించాయి. 35ఎ రద్దు ప్రతిపాదనను రాష్ట్రంలోని ప్రధాన ప్రాంతీయ పార్టీలైన నేషనల్ కాన్ఫరెన్స్, పీపుల్స్ డెమొక్రటిక్ పార్టీ, జమ్మూ అండ్ కశ్మీర్ పీపుల్స్ మూవ్‌మెంట్‌లు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి.

'35ఎ'తో తప్పుగా ముడి పెడుతున్నారు: చౌహాన్

జమ్మూకశ్మీర్‌లోకి అదనపు బలగాల తరలింపును రాజ్యాంగంలోని 35ఎ అధికరణం రద్దుతో తప్పుగా ముడి పెడుతూ రాష్ట్రంలోని ప్రధాన రాజకీయ పార్టీల నేతలు వదంతులు వ్యాప్తి చేస్తున్నారని భాజపా సీనియర్ నేత శివరాజ్ సింగ్ చౌహాన్ ఆరోపించారు. బలగాల తరలింపు అనేది సాధారణ ప్రక్రియేనని స్పష్టం చేశారు. త్వరలో రాష్ట్ర అసెంబ్లీకి ఎన్నికలు జరగనున్న నేపథ్యంలోనూ ఇది అనవసరమని తెలిపారు. "ఈ అంశంలో ఇంతకు మించి మరేమీ లేదు. అయినా మాజీ ముఖ్యమంత్రులు ఒమర్ అబ్దుల్లా, మెహబూబా ముఫ్తీలకు ఏదో ఒక అంశం కావాలి. అందువల్లే దీన్ని లేవనెత్తుతున్నారు" అని ఆరోపించారు. 35ఎ అధికరణాన్ని రద్దు చేయాలని కేంద్రం యోచిస్తోందా అన్న విలేకరుల ప్రశ్నకు.. ఆ అంశం కోర్టు పరిధిలో ఉందని బదులిచ్చారు. మరోవైపు అదనపు బలగాల మోహరింపు నిర్ణయం జమ్మూకశ్మీర్ ప్రజలను భయాందోళనలకు గురిచేస్తోందని పీపుల్స్ కాన్ఫరెన్స్ వైస్రాయ్ సజాద్ గనీ లోన్ పేర్కొన్నారు.

గ్రహం అనుగ్రహం

28-7-2019 ఆదివారం

శ్రీ వికారి నామ సంవత్సరం దక్షిణాయనం
గ్రీష్మ రుతువు ఆషాఢ మాసం; బహుళ పక్షం
ఏకాదశి: మ. 3.01 తదుపరి ద్వాదశి
రోహిణి నక్షత్రం: సా. 4.40 తదుపరి మృగశిర
అమృత ఘడియలు: మ. 1.26 నుంచి 3.03 వరకు
వర్జ్యం: ఉ. 8.35 నుంచి 10.12 వరకు
రా. 10.13 నుంచి 11.48 వరకు
దుర్ముహూర్తం: సా. 4.48 నుంచి 5.39 వరకు
రాహుకాలం: మ. 4.30 నుంచి 6.00 వరకు
సూర్యోదయం: ఉ. 5-40, సూర్యాస్తమయం: సా. 6.31
సర్వ ఏకాదశి

వాతావరణం

ప్రాంతం	గరిష్ట	కనిష్ట
కరీంనగర్	30.0	23.0
మహబూబ్‌నగర్	30.0	22.5
సూర్యాపేట	29.0	25.5
రామగుండం	29.0	23.2
హైదరాబాద్	29.0	22.4
మెదక్	28.1	23.0
హన్మకొండ	27.5	22.4
అదిలాబాద్	27.3	23.5
నిజామాబాద్	27.1	22.4

రూ.10 లక్షల చెక్కు అందుకుంటున్న ప్రశాంత్(కుడి వైపు నుంచి రెండో వ్యక్తి), ఇతర ప్రొఫెసర్లు

గోదావరిఖని విద్యార్థికి కేంద్ర ప్రభుత్వ అవార్డు

మెడికల్ ఇంప్లాంట్‌లో పరిశోధనకు గుర్తింపు

గోదావరిఖని, నూస్‌టుడే: పెద్దపల్లి జిల్లా గోదావరిఖనికి చెందిన ఆవునూరి ప్రశాంత్ కేంద్ర శాస్త్ర సాంకేతిక (సైన్స్ అండ్ టెక్నాలజీ) శాఖ ఆధ్వర్యంలో అందించే రూ.10 లక్షల నగదు అవార్డుకు ఎంపికయ్యారు. సింగరేణి జీడీకే-11 గనిలో ఎలక్ట్రికల్ హోమెన్‌గా పని చేస్తున్న ఆవునూరి సంపత్ కుమారుడైన ప్రశాంత్ పదో తరగతి వరకు గోదావరిఖనిలో చదివారు. ఇంటర్ హైదరాబాద్‌లో, నాగార్జున్‌లోని ఎఫ్‌సీఐలో ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ పూర్తి చేశారు. రెండేళ్లుగా కళాశాల ఆచార్యులు డాక్టర్ ప్రశాంత్‌రే, డాక్టర్ ప్రణవ్‌సుపకల్ సహకారంతో ఆమెరికాలోని జాన్‌హాప్‌కిన్స్ మెడికల్ విశ్వవిద్యాలయంలో మెడికల్ ఇంప్లాంట్‌పై పరిశోధనచేశారు. ఇటీవల భారత ప్రభుత్వం సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అవార్డుల ఎంపికకు ప్రశాంత్ తన పరిశోధనను పంపారు. అతి తక్కువ ఖర్చుతో మెడికల్ ఇంప్లాంట్ లోడ్ రేలింగ్ ఆప్లికేషన్స్‌పై 3-డి ప్రింటింగ్ టెక్నాలజీని ఆయన రూపొందించారు. కేంద్ర ప్రభుత్వ అవార్డు కోసం దేశవ్యాప్తంగా 300 కళాశాలల నుంచి 8008 పైగా దరఖాస్తులు వచ్చాయి. తుది పోటీలో నిలిచిన 20 మందిలో గోదావరిఖనికి చెందిన ప్రశాంత్ ఒకరు. వారిని ప్రభుత్వ సైన్స్ అండ్ టెక్నాలజీ ఇన్నోవేషన్ గ్రోత్ అండ్ ఇండియా, టాటా ట్రస్టు సంయుక్తంగా ఇటీవల ఢిల్లీలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రశాంత్ రూ.10 లక్షల చెక్కు అందుకున్నారు.

తెలంగాణలో పెరిగిన పెద్దపులుల సంఖ్య!

రాష్ట్ర విభజన తర్వాత తొలినివేదిక లెక్కలు

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్ర విభజన తర్వాత మొదటిసారిగా తెలంగాణలో పెద్దపులుల లెక్క తేలబోతుంది. 2014లో వెల్లడించిన 'బైగర్ సెన్సస్'లో పోలిస్తే ఈసారి తెలంగాణ ప్రాంతంలో పెద్దపులుల సంఖ్య తమ ప్రాథమిక అంచనా ప్రకారం పెరిగిందని అటవీశాఖ వర్గాలు చెబుతున్నాయి. అధికారికంగా పెద్దపులుల లెక్క మాత్రం ఈ నెల 29న తేలనుంది. ఢిల్లీలోని తన నివాసంలో జరిగే కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ దేశవ్యాప్తంగా పెద్దపులుల లెక్కల వివరాలను వెల్లడించనున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనాలంటూ తెలంగాణ అటవీ సంరక్షణ ప్రధాన అధికారి(పీసీసీఎఫ్) ప్రశాంత్‌కుమార్‌కూడా ఆహ్వానం అందింది.

విద్యా దాతలకు స్వాగతం

- సర్కారు బడులకు చేయూతనిచ్చే వారి కోసం పోర్టల్
- ఆగస్టులో అందుబాటులోకి తెస్తున్న విద్యాశాఖ
- ప్రవాస తెలంగాణ వాసులు, పూర్వ విద్యార్థులపై ఆశలు

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాల విద్యాశాఖ ఏటా బడ్జెట్‌లో రూ.9 వేల నుంచి రూ.10 వేల కోట్లు ఖర్చు చేస్తున్నారు. అందులో 85 శాతం నిధులు ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది వేతనాలకే చెల్చిస్తున్నారు. రాష్ట్రంలో 29 వేల వరకు ప్రభుత్వ పాఠశాలలు ఉండగా, వాటిల్లో మౌలిక వసతుల కల్పనకు కనీసం రూ.500 కోట్లు కూడా కేటాయించడం లేదు. ఫలితంగా బడి రూపు రేఖలు మారడం లేదు. ఈ పరిస్థితిని మార్చాలంటే కార్పొరేట్ సామాజిక బాధ్యత(సీఎస్‌ఆర్)గా ఆయా పరిశ్రమలు, స్వచ్ఛంద సంస్థలు, వేల సంఖ్యలో విదేశాల్లో స్థిరపడిన ప్రవాస తెలంగాణ వాసులు, పూర్వ విద్యార్థులు భాగస్వామ్యం అవసరమనేది విద్యాశాఖ కార్యదర్శి బి.జనార్దన్‌రెడ్డి ఆలోచన. ఎంతో మందికి పాఠశాలల అభివృద్ధికి విరాళాలు ఇవ్వాలని మనసులో ఉన్నా.. ఎవరికి ఇవ్వాలి? ఇచ్చినా అసలు ఖర్చు చేస్తారా? లేదా? అన్న సందేహాలతో ఉన్నారనేది ఆయన భావన. ఇలాంటి ఎన్నో సందేహాలు, ప్రశ్నలకు సమాధానంగా, దాతలు ఇచ్చిన నిధులను పక్కాగా వినియోగించి ఎప్పటికప్పుడు పురోగతిని తెలిపేందుకు పాఠశాల విద్యాశాఖ దాతల కోసం ఓ పోర్టల్ సిద్ధం చేస్తోంది. csredu.telangana.gov.in పేరిట దాన్ని ఆగస్టు నెలలో అందుబాటులోకి తీసుకురానుంది. "దాతల విశ్వాసం పొందగలిగితే పలు విధాలా సహకారం అందించేందుకు వేల సంఖ్యలో ముందుకొస్తారని ఆశిస్తున్నాం. అందుకే ఈ ప్రయత్నం. ఈ ప్రయోగం విజయవంతమైతే ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారుతాయనే నమ్మకం ఉంది" అని విద్యాశాఖ వర్గాలు పేర్కొనుచున్నాయి.

పోర్టల్‌తో ప్రయోజనం ఇదీ

- జిల్లాలు, మండలాల వారీగా ఆయా పాఠశాలల వివరాలను అందులో ఉంచుతారు. ఆ బడికి ఇంకా ఏవి వనరులు కావాలో కూడా పొందుపరుస్తారు. దాతలు ఎక్కడి నుంచైనా రాష్ట్రంలోని ఏ బడినైనా ఎంపిక చేసుకోవచ్చు. ఆన్‌లైన్‌లోనే విద్యాశాఖ బ్యాంకు ఖాతాలో నగదు జమ చేయొచ్చు. ఎప్పటికప్పుడు పనుల తాలూకూ పురోగతికి సంబంధించి ఫొటోలను కూడా ఆ పోర్టల్‌లో ఉంచడం వల్ల తాము ఇచ్చిన సొమ్ము సంబంధిత నియోగం అవుతోందా? లేదా? అనేది దాతలు తెలుసుకునే వీలుంటుంది.
- పలు స్వచ్ఛంద సంస్థలు, దాతలు పాఠశాలలకు ఫ్యాన్లు, బెంచీలు, కుర్చీలు వంటివి సమకూరుస్తూ వస్తున్నారు. ఎంత మంది ఇస్తున్నారు? ఎక్కడ ఇస్తున్నారో? అది కారులకు తెలియడం లేదు. దాంతో కొన్నిమార్లు అదే వస్తువుల కొనుగోలుకు విద్యాశాఖ నిధులు విడుదల చేస్తున్న ఉదంతాలు ఉంటున్నాయి. పోర్టల్ వల్ల ఇలాంటి గందరగోళానికి అవకాశం ఉండదు.
- నిధులు ఇస్తున్న వారు ఐడి పరిస్థితి, అందులో విద్యాభ్యాసం జరుగుతున్న తీరును తమ సంబంధిత కుల ద్వారా ఆరా తీసే అవకాశం ఉంది. తద్వారా బోధన మెరుగుపడుతుంది.

ఈ నెలాఖరుకు 'ఓడీఎఫ్ తెలంగాణ'

- మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు
- సంయుక్త చెక్‌పవర్‌పై సర్పంచుల నిరసన
- పరిశీలిస్తామని మంత్రి హామీ

సభ నిర్వహిస్తున్న మంత్రులు దయాకర్‌రావు, ఇంద్రకరణ్‌రెడ్డి. చిత్రంలో ఎంపీలు బండి సంజయ్‌కుమార్, రేవంత్‌రెడ్డి, ఎంపీ బి.వినోద్‌కుమార్, ఎమ్మెల్యేలు కోరుకంటి చందర్, గంప గోవర్ధన్, సుంకె రవిశంకర్, పుట్టమధు, కనుమల్ల విజయ, ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు, కలెక్టర్ శశాంక, ఎస్పీ విక్రమ్‌జిత్ దుగ్గల్ తదితరులు

సంగారెడ్డి అర్బన్, నూస్‌టుడే: రాష్ట్రంలోని అన్ని జిల్లాలనూ ఈ నెలాఖరుకల్లా బహిరంగ మల, మూత్ర విసర్జన రహిత ప్రాంతాలు (ఓడీఎఫ్)గా ప్రకటించే దిశగా ఉన్నామని పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. ఆళ్లీబరు 2 నాటికి దేశమంతటినీ ఓడీఎఫ్‌గా మార్చాలని కేంద్రం సంకల్పించిందని, తన కృషి తెలంగాణలో ముందుగానే ముందలడంతో ఇక తొలి స్థానంలో నిలవనున్నామని తెలిపారు. హరితహారంపై శనివారం సంగారెడ్డిలో నిర్వహించిన అవగాహన సదస్సుకు ఆయనతో పాటు ఆటవీ-దేవాదాయశాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి హాజరయ్యారు. దయాకర్‌రావు మాట్లాడుతూ, ఓడీఎఫ్‌గా ప్రకటించిన ప్రాంతాలన్నింటినీ ప్రత్యేక నిధులుంటాయని హామీ ఇచ్చారు. గతంలో ప్రతిఏడు సమృద్ధిగా ఉన్నప్పుడు ఇదే జిల్లాలో పరిశ్రమలకు విద్యుత్ కోతలను నిరసిస్తూ ధర్నాలు జరిపామని, ఇప్పుడు ఆ సమస్యే లేదంటే అంతా సీఎం కేసీఆర్ మనకేనని పేర్కొన్నారు. గ్రామాల్లో అభివృద్ధి కోసం సర్వాధికారాలూ సర్పంచులకే ఇచ్చామని, ఆ విధులను వారు విశ్వరిస్తే పదవీ గండం తప్పదని హెచ్చరించారు. సర్పంచులు, ఉప సర్పంచులు ఉమ్మడి చెక్ పవర్‌పై చట్టం చేశామని, ప్రస్తుత ఆందోళనల నేపథ్యంలో ఆ అంశాన్ని పరిశీలిస్తున్నామని ప్రకటించారు. మరో మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి ప్రసంగిస్తూ, రాష్ట్రవ్యాప్తంగా 290 కోట్ల మొక్కలు నాటితే వాటిల్లో సగాన్ని సంరక్షించారన్నారు. కాళేశ్వరం నుంచి 30 టీఎంసీల నీటిని తెచ్చి సింగూరుకు జలకళ తెస్తామని చెప్పారు.

మంత్రుల పర్యటన సందర్భంగా, సంగారెడ్డిలో కొందరు సర్పంచులు నిరసన బాట పట్టారు. ఉపసర్పంచులతో కలిపి తమకు సంయుక్త చెక్ పవర్ ఇవ్వడంలో వివరాలు లేదంటూ ఆందోళనకు దిగారు. పోలీసులు రంగంలోకి దిగడంతో, వారికి-సర్పంచులకు మధ్య వాగ్వాదాలు, తోపులాటలు చోటుచేసుకున్నాయి. మంత్రి దయాకర్‌రావుకు వినతి పత్రం సమర్పించిన తర్వాత ఆ సర్పంచులు మళ్లీ సభాస్థలానికి వెళ్లి నిరసనలు కొనసాగించారు. నలుగురు సర్పంచులను పోలీసులు అదుపులోకి తీసుకొని, సంగారెడ్డి గ్రామీణ రాణాకు తరలించారు. ఆందోళన సాగిస్తూ ఇతర సర్పంచులు కూడా రాణా వరకు ప్రదర్శనగా వెళ్లారు.

'ఖురేషీ' కేసులో సానా సతీష్ అరెస్ట్

ఢిల్లీలో అదుపులోకి తీసుకున్న ఈడీ

ఈనాడు, ఢిల్లీ: మాంసం ఎగుమతిదారు మొయిన్ ఖురేషీపై ఉన్న నగదు అక్రమ చెలామణి (మనీ లాండరింగ్) కేసుకు సంబంధించి హైదరాబాద్‌కు చెందిన వ్యాపారి సానా సతీష్‌బాబును ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ఢిల్లీలో అరెస్ట్ చేసింది. ఓ కీలక ప్రాంతంలో శుక్రవారం రాత్రి అతన్ని అదుపులోకి తీసుకున్న అధికారులు కొద్ది గంటల పాటు ప్రశ్నించినట్లు సమాచారం. ఈ కేసులో తొలుత సతీష్‌బాబును సాక్షిగా భావించాం.. తాజా పరిణామాల నేపథ్యంలో అతను నిందితుడుగా మారినట్లు అధికారులు తెలిపారు. పలు ఆస్తిర లావాదేవీలు సహా ఖురేషీతో అనికి గల సంబంధాలు సందేహాస్పదంగా ఉన్నట్లు గుర్తించిన ఈడీ అతన్ని విచారించాలని భావిస్తోంది.

5 రోజుల ఈడీ కస్టడీకి..

ఢిల్లీలోని పటియాలా కోర్టులో సతీష్‌బాబును శనివారం అధికారులు హాజరు పరిచారు. న్యాయస్థానం అతన్ని 5 రోజుల ఈడీ కస్టడీకి తరలించింది. పలుకుబడి ఉన్న ప్రముఖ అధికారుల నుంచి సాయం అందేలా చేస్తామంటూ ఖురేషీ చాలామంది నుంచి డబ్బులు తీసుకున్నట్లు ఆరోపిస్తూ కొన్నిరోజుల క్రితం ఈడీ కేసు నమోదు చేసింది. ఈ కేసులో తొలుత సతీష్‌బాబును సాక్షిగా విచారించిన ఈడీ అతన్ని విచారణకు పిలిచింది. ఖురేషీ, ఆయన కుటుంబీకులు, సహచరులు, వ్యాపార భాగస్వాములకు చెందిన 15 ప్రదేశాలలో ఈడీ సోదాలు నిర్వహించి కీలక పత్రాలు, డిజిటల్ సాక్ష్యాలు సేకరించ

ఈనాడు ఏది ఆనందం?

లోకంలో ప్రతి మనిషీ ఆనందంగా ఉండాలనే కోరుకుంటాడు. రతిలో, రక్తిలో, భక్తిలో, విరక్తిలో... ఆనందాన్ని అన్వేషించడం మనిషి స్వభావం. ఏది నిజమైన ఆనందమో, దేన్నుంచి అది తనకు లభిస్తుందో తెలుసుకోవడమే అసలు కిటుకు. మేడలా, మిద్దెలా, మదవతులా, మదుపులేనుగులా... ఏం కావాలి నీకు' అని అడిగాడు బలిచక్రవర్తి. వామనుడి ఆనందం కోసం తన సర్వస్వాన్నీ దానం చేయడానికి సిద్ధపడ్డాడు. మనిషికి అవసరమైంది ఒకటే, అడిగేది వేరొకటి. దుఃఖానికి మూలకారణం అదే! తనకేం కావాలో వామనుడికి స్పష్టంగా తెలుసు. 'వదుగు... ఏను ఎఱ్ఱడగ' మూడడుగుల మేరయ త్రోవకిచ్చుటయె బ్రహ్మాండంబు, నా పాలిటన్' అన్నాడు. 'నాకిది చాలు' అని గ్రహించుడం ప్రాజ్ఞత. ఆ ఎరుకే ఆనందానికి తొలిమెట్టు. పసిపిల్లల నుంచి మనం నేర్చుకోవలసిందదే. చిన్నచిన్న జుబామతులు, అమ్మానాన్నల లాలనలు, తోబుట్టువుల మెచ్చుకోళ్లు... వారికి అఖండమైన ఆనందాన్ని అందిస్తాయి. 'మెరుపు మెరిస్తే వాన కురిస్తే అకస్మాత్తు హరివిల్లు విరిస్తే... అవి మీకే అని ఆనందించే కూనల్లారా, ఏమీ ఎరుగని పూవుల్లారా, అయిదారేడుల పాపల్లారా' అంటూ శ్రీశ్రీ ఆలపించిన 'శైశవగీతం' సందేశం అదే! మనలో ప్రతి ఒక్కుడికీ ఒక దశలో, ఆ వయసులో ఆనందం అనుభవంలోకి వచ్చే ఉంటుంది. దరిమిలా వయసొస్తుంది. కళ్లెదుట పిల్లలు విప్పుకొంటాయి. ఇంద్రియ చాపల్యం ఆవహిస్తుంది. ఆరాటం మొదలవుతుంది. ఆనందం అంతరిస్తుంది. పాండురంగ మాహాత్మ్యంలో 'గంగాసరసమిచ్చగించునె, మదిన్ కావేరి దేవేరిగా అంగీకారమొనర్చునే, యమునతో ఆనందమున్ పొందునే' అని సముద్రుడిపరంగా తెనాలి రామకృష్ణుడు చెప్పినట్లు, ఒకదాన్ని మించి మరొకటి ఆకర్షిస్తూ ఉంటాయి. దక్కిన దాన్నుంచి ఆనందం జారిపోతూ వస్తుంది. చివరకు మనిషికి ఆనందం అనే పదానికి అర్థం తెలియకుండా పోతుంది.

హ్లాదం అంటే ఆనందం. ఆనందంగా ఉండేవాడు, దాన్ని ఇతరులకు పంచే ప్రతివాడూ- ప్రహ్లాదుడే. అదెలానో తండ్రికి బోధించాడు- భాగవతంలో 'ఈ బీకర శత్రులు ఆర్యుల(అసిద్ధస్వరం) ప్రబిన్నుల చేసిన, భూతకోటిలో నీకు విరోధి లేడొకడు నేర్పున చూడుము దానవేశ్వరా... నీలోని అంతశ్శాత్రవ సమూహాన్ని గెలిస్తేనే నీవు విజేతవు అవుతావు' అన్నాడు. ఇది హిరణ్యకశిపుడికే కాదు, మనకూ బాగా వర్తించే సలహా. ఆనందం ఎలా లభిస్తుంది, మనలో స్వర్గాన్ని ప్రతిష్ఠించుకోవడం ఎలాగో ప్రహ్లాదుడు నేర్పిస్తున్నాడు. 'లోకములన్నియున్ గడియలోన జయించితి గాని, ఇంద్రియానీకము, చిత్తమున్ గెలువనేరవు...' బయట శత్రువులను తేలిగ్గా ఓడించవచ్చు గాని, లోపల శత్రువులను అణచివేయడం అంత సులువేమీ కాదన్నాడు ప్రహ్లాదుడు. ఈ రెండో గెలుపే అసలైన గెలుపు. అదే ఆనందహేతువు. కామ, క్రోధ, లోభ, మోహ, మదమాత్సర్యాలనే లోపలి శత్రువులు కారణంగానే మనిషి దుఃఖంలో కూరుకుపోతాడు. 'పలువురి తోడ నిగ్రహము(కలహం) బాంధవ వర్గము తోడ వైరమున్, కలుసుతో తోడ పోరు, కడు క్రూరుని తోడ సమిత్సమున్(స్నేహం), మహా బలయుతు తోడ రావ(ఘర్షణ), పరభామిని తోడ రహస్య భావణల్...' వంటి అపత్రతులకు జారుచుమెట్టకు మూలకారణం- మనిషిలోని ప్రలోభాలు ప్రకోపించడమే. 'నీవు ఆనంద స్వరూపుడివి' అంటుంది వేదాంత. కాదు పొమ్మంటుంది నిజజీవితం. కాని మొదటిదే సత్యం. 'జ్ఞానం వచ్చింది' అంటాం గాని, జ్ఞానం రావడం అనేది ఉండదు, అజ్ఞానం తొలగిపోవడమే- జ్ఞానవికాసం. సూర్యుడు ఉదయిస్తే చీకటి తొలగిపోవడం లాంటిదిది. మనలోంచి మాయాప్రవరుడు తప్పుకొంటే- ప్రవరుడు మేల్కొంటాడు. హిరణ్యకశిపుడు మరణిస్తే ప్రహ్లాదుడు మిగులుతాడు. హిరణ్యకశిపుడి శాశ్వత చిరునామా- వైకుంఠమే. మద్యలో వచ్చిన జన్మను నరసింహస్వామి (ఉప)సంహరించాడు.

'ఏయది హృద్యము! ఎద్దాని వినిన ఎరుక సమగ్రంబై యుండు...' ఆ కథను మాకు వినిపించమని శౌనకాది మహర్షులు అడిగిన ప్రశ్నలో 'ఎరుక' అనే పదం బాగా తెలిస్తే- ఆనందానికి ఆనవాలు దొరుకతుంది. సమగ్ర జీవనధర్మానికి సంబంధించిన అవగాహనే ఎరుక! 'అయిష్యంబు, ఇతిహాసం వస్తు సముదాయంబు, బహిశాముష్మిక శ్రేయః ప్రాప్తి నిమిత్తము... ఇహ పర సాధక శుభకరంబైన కథను ఎరుకపరుస్తానన్నాడు వైశంపాయనుడు. 'హ్యమేనేస' పేరుతో దిల్లీ విశ్వవిద్యాలయ అనుబంధ విద్యాసంస్థ రామానుజన్ కళాశాల పాఠ్యాంశాలలో ఇంచుమించు ఇలాంటి లక్ష్యాలే కనిపిస్తున్నాయి. వేదవిజ్ఞాన, ఆధ్యాత్మికత, యోగాధ్యానాది పాఠ్యాంశాలు వీటిలో చోటు చేసుకున్నాయి. నిత్యజీవితంలో ఒత్తిడి, ఉద్రిక్తతలు, పనిబారాల కారణంగా ఆనందానికి దూరమైపోతున్నవారికి దాని చిరునామాను ఎరుకపరచడమే మా ధ్యేయమంటున్నారు- దాని నిర్వాహకులు టి.కె.మిశ్రా. 'ఈ సంసారయమ దుఃఖ ఆవాస ఆనందంబు! దీని వర్జింపంగా ఏ సుఖము గలుగు- దయ నన్నా సుఖమున గూర్చవే కృతార్థుడనగుదన్' అని నర్మీయుడి నోట అడిగించిన దూరలో. 'జ్ఞానలక్ష్మీ జాగ్రత్త పరిణామమిమ్ము దయతో' అంటూ పరమశివుణ్ణి ప్రాదేయపడ్డాడు. ఆధునిక జీవనశైలిలో కూరుకుపోయి ఆనందాన్ని ఆవరి చేసుకొనున్నవారుంతా దూరటి మాదిరే 'ఆనందగమంతు ఆనందవార్నిధి'ని కనుగొని కృతార్థులు కావాలనుకొంటున్నారని సంస్థ నిర్వాహకులు అంటున్నారు. హృద్యం అనే పదానికి హృదయాన్ని ఆకర్షించేది, గుండె లోతులను తాకేది- అని అర్థం. మద్యలో మనసు అర్థం పడకుండా, నేరుగా ఆత్మను ఆనందాన్నిచ్చేది ఏదో మనం గ్రహించడానికే ఆధ్యాత్మిక విద్య తోడ్పడుతుంది. ఆ విలువల్ని ఒడిసిపట్టడమే ఆత్మానంద అనుభూతుల జీవనశైలి!

పెట్టుబడులు రాకుంటే చీకట్లే!

పీపీఏ సమీక్షలు అనర్థదాయకం

దేశంలో అన్ని నివాస ప్రాంతాలకు విద్యుత్ సరఫరాయం కల్పించామంటున్న ఎన్డీఏ ప్రభుత్వం అందరికీ నిరంతర(24 గంటల) కరెంటు సరఫరాయే తదుపరి లక్ష్యంగా ప్రకటించింది. ఈ లక్ష్యం నెరవేరాలంటే కేంద్రమే కాకుండా రాష్ట్ర ప్రభుత్వాలూ విద్యుత్ రంగంలో పెట్టుబడుల పెంపుదలకు సానుకూల విధానాలు అమలుచేయాలి. పలు రాష్ట్రాల విధానాలు అలా లేవు. కొన్ని విద్యుత్తుకు సకాలంలో సొమ్ము చెల్లించకుండా కొన్ని రాష్ట్రాలు సతాయిస్తున్నాయి. పీపీఏలపై వస్తున్న ఆరోపణలు, డిస్కమ్‌ల నష్టాలతో కొన్ని రాష్ట్రాలు కిందుమీదులవుతున్నాయి. దేశవ్యాప్తంగా 'విద్యుత్ పంపిణీ సంస్థ(డిస్కం)లు నష్టాలు రూ.25 వేల కోట్ల మేరకు చేరాయని కేంద్రం వెల్లడించింది. పీపీఏలపై తరచూ వివాదాలు తలెత్తుతున్నాయి. సరైన పీపీఏలు లేకుండానే రూ.1.70 లక్షల కోట్ల వ్యయంతో చేపట్టిన 34 థర్మల్ విద్యుత్కేంద్రాల పేలం ప్రక్రియ ఇంకా పూర్తికాలేదు. వీటిలో కొన్నింటికి పీపీఏలు లేకపోవడం, మరికొన్నింటికి ఉన్న బొగ్గు సరఫరా కొరవడటం వల్ల బ్యాంకులు అప్పులు తిరిగి చెల్లించలేక ఎగవేతదారుల జాబితాలో చేరాయని 2017లోనే కేంద్ర ఆర్థికశాఖ పార్లమెంటుకు తెలిపింది. ఈ 34 ప్రాంత థర్మల్ విద్యుదుత్పత్తి సామర్థ్యం 40,130 మెగావాట్లు. తెలంగాణ, ఏపీ, కర్ణాటక రాష్ట్రాలు రోజూ వినియోగించే కరెంటు ఇంకకుమించి లేదు. వీటిని పేలం వేసే ఎలాగోలా ఉత్పత్తి ప్రారంభించి కరెంటు అమ్మితే అప్పులు తిరిగి వస్తాయని బ్యాంకులు ఎదురుచూస్తున్నాయి. పీపీఏ కుదిరిన తరవాత వాటిపై విధించిన జరిమానా మొత్తాన్ని వేసే అమలుకు అనుమతించే అధికారం 'విద్యుత్ నియంత్రణ మండళ్ల(ఈఆర్‌సీల)కు మాత్రమే ఉండని విద్యుత్ చట్టం స్పష్టంగా చెబుతోంది. ఈఆర్‌సీలంటే విద్యుత్ రంగంలో నిర్ణయాలను సమీక్షించే కోర్టులాంటివి. అయినా పీపీఏల్లో ఆక్రమాలున్నాయని రాష్ట్ర ప్రభుత్వాలు విచారణలకు దిగుతున్నాయంటే లోపం ఈఆర్‌సీల్లో ఉందా లేక రాజకీయ కారణాలా అన్నది చర్చనీయాంశంగా మారింది.

పెరుగుతున్న అవసరాలు

విద్యుత్ రంగంలో వెలుగులు విరజిమ్మాలంటే భారీగా పెట్టుబడులు రావాలి. ఇప్పటికే 34 థర్మల్ విద్యుత్కేంద్రాలు అప్పుల ఊబిలో చిక్కుకున్నాయి. బొగ్గుతో ఉత్పత్తి చేసే థర్మల్ కేంద్రాల స్థాపనకు వేల కోట్ల రూపాయల పెట్టుబడుల్ని ప్రభుత్వ విద్యుత్ సంస్థలివీ సొంతంగా పెట్టే స్థాయిలో లేవు. మరోవైపు దేశంలో సంప్రదాయేతర ఇంధన ఉత్పత్తి రంగంలో పెట్టుబడులు శ్రేయస్కరమనే అభిప్రాయం అంతర్జాతీయ విపణిలో ఉంది. ఇందువల్లే సంప్రదాయేతర ఇంధన రంగంలోకి అయిదేళ్ల(2014-18)లో రెండు వేలకోట్ల డాలర్ల పెట్టుబడులు వచ్చినట్లు 'అంతర్జాతీయ ఇంధన సంస్థ' (ఐఈఏ) అధ్యయనం వెల్లడించింది. అంతకుముందు అయిదేళ్లతో పోలిస్తే ఇవి మందకాం అధికం. వాస్తవానికి భారత సంప్రదాయేతర రంగానికి 2022 నాటికి మనిషికి వేలకోట్ల డాలర్ల పెట్టుబడుల అవసరం. 2021-30లో ఈ పెట్టుబడులు 25 వేలకోట్ల డాలర్లకు చేరతాయని అంచనా. ఈ స్థాయిలో పెట్టుబడులొస్తేనే భారతలో 2030నాటికి 500 గిగావాట్ల సంప్రదాయేతర ఇంధన ఉత్పత్తి సాధ్యమవుతుందని ఐఈఏ స్పష్టం చేసింది. వచ్చే పదేళ్లలో సంప్రదాయేతర ఇంధన(ఆర్‌ఈ) ఉత్పత్తి అయిదు రెట్లు పెరుగుతుంది. ఇందులో సౌరవిద్యుత్ ఉత్పత్తి మూడు, అణు ఇంధనోత్పత్తి ఒకటిన్నర రెట్లు మేర అధికమవుతాయని 'కేంద్రీయ విద్యుత్ మండలి' (సీఈఏ) తాజా నివేదికలో వెల్లడించింది. ప్రస్తుతం భారతదేశ విద్యుత్కేంద్రాల స్థాపిత ఉత్పాదక సామర్థ్యం 3.56 లక్షల మెగావాట్లు. ఇందులో ఆర్‌ఈ వాటా 36 శాతమైతే మిగతాది థర్మల్ విద్యుత్. పదేళ్లలో అన్ని రకాల విద్యుత్కేంద్రాల స్థాపిత ఉత్పాదక సామర్థ్యం 8.31 లక్షల మెగావాట్లకు చేరుతుందని, అందులో ఆర్‌ఈ వాటా 65 శాతానికి పెర్గుతుని అంచనా. ప్రస్తుత బొగ్గు ఆధారిత థర్మల్ విద్యుదుత్పత్తి వాటా 77 శాతం ఉండగా, అది 2030లల్లా 52 శాతానికి పడిపోనుంది. అప్పటికి దేశంలో రోజూ సరఫరా అయ్యే మొత్తం విద్యుత్తులో సంప్రదాయేతర ఇంధన ఉత్పత్తి కేంద్రాల నుంచి వచ్చేది 36 శాతానికి చేరుతుందని, ఇది ప్రస్తుత స్థాయికన్నా నాలుగు రెట్లు అధికమని తేల్చారు. పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా బొగ్గు ఆధారిత థర్మల్ కేంద్రాలను తగ్గించి ఆర్‌ఈని ప్రోత్సహించాలని ప్రపంచవ్యాప్తంగా ఒత్తిడి ఉంది. అభివృద్ధి చెందిన దేశాలు థర్మల్ కేంద్రాలను బాగా తగ్గిస్తున్నాయి. భారత్‌లో ప్రస్తుతం థర్మల్ కేంద్రాల స్థాపిత విద్యుదుత్పత్తి సామర్థ్యం రెండు లక్షల మెగావాట్లున్నా వచ్చే పదేళ్లలో మరో 66 వేల మెగావాట్లకు మించి పెరగదు. అంటే మొత్తం 2.66 లక్షల మెగావాట్లకు స్థాపిత ఉత్పాదక సామర్థ్యానికి చేరినా పగటిపూట సౌరవిద్యుదుత్పత్తి అధికంగా ఉండే సమయంలో 40 శాతానికి మించి థర్మల్ విద్యుదుత్పత్తి సాధ్యం కాదు సీఈఏ అధ్యయనం తేల్చింది. అప్పటికి థర్మల్‌కు సమాంతరంగా సౌర, పవన వంటి ఆర్‌ఈ ఉత్పత్తి సామర్థ్యం మూడు లక్షల మెగావాట్లకు పైగా అదనంగా పెరగడమే ఇందుకు ప్రధాన కారణం. దీన్నిబట్టి సంప్రదాయేతర ఇంధనానికి ఉజ్జ్వల భవిష్యత్తు ఉందని అర్థం చేసుకోవచ్చు. ప్రపంచంలోనే అత్యల్ప వ్యయానికి సౌరవిద్యుత్‌నిచ్చే ఉత్పత్తి చేసే దేశంగా భారతదేశం ఎదుగుతోంది. ఇందుకు ప్రధాన కారణం 2010-18 మధ్యకాలంలో సౌరవిద్యుత్కేంద్రాల ఏర్పాటు వ్యయం 80 శాతం వరకు తగ్గడమేనని ఐరెనా సంస్థ అధ్యయనం తేల్చింది. దేశంలో 2010లో సౌరవిద్యుత్కేంద్రాల స్థాపిత సామర్థ్యం 10 మెగావాట్లుంటే, ఇప్పుడు 30 వేల మెగావాట్లకు చేరింది. 2022నాటికి లక్ష మెగావాట్లకు చేర్చాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకుంది. దేశంలో సౌరవిద్యుత్తు ఉత్పత్తి వ్యయం గణనీయంగా తగ్గడానికి 'ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యం'(పీపీపీ) విధానమే ప్రధాన కారణం. ఈరోజు ప్రపంచంలో అత్యధికంగా సౌరవిద్యుత్‌ను ఉత్పత్తి చేసే దేశాల్లో భారత్ అయిదో స్థానానికి చేరిందంటే ప్రైవేటు పెట్టుబడుల ప్రధాన కారణం. 2010లో జాతీయ సౌరవిద్యుత్ మిషన్(ఎన్‌ఎస్‌ఎం) కార్యక్రమాన్ని కేంద్రం ప్రారంభించినప్పుడు దేశంలో ఉత్పత్తి చేసిన సౌరవిద్యుత్తును యూనిట్ రూ.17కు కొనేందుకు పీపీఏలు జరిగాయి. అదే సౌరవిద్యుత్ యూనిట్ ధర కనిష్ఠంగా రూ.2.44కు తగ్గింది. సౌరవిద్యుత్ ఉత్పత్తిని పెంచుకోవడానికి పలు రాష్ట్రాలు పోటాపోటీగా కొత్త విధానాలు తెస్తున్నాయి. సౌర విద్యుత్ ఉత్పత్తిని పెంచడానికి ఎన్‌ఎస్‌ఎం కింద ఎన్నో రకాలుగా రాయితీలు, ప్రోత్సాహకాలను 2010-15 మధ్య కేంద్రం ఇవ్వనుంది. ఇప్పుడు దరి తగ్గడానికి దోహదపడింది. మనదేశంలో ఏడాదికి 240 రోజులకు పైగా మంచి ఎండ కాసే ప్రాంతాలు అనేకం ఉన్నందువల్ల సౌరవిద్యుదుత్పత్తికి అపార అవకాశాలున్నాయి.

హేతుబద్ధంగా ఆలోచించాలి

సౌరవిద్యుత్ ఉత్పత్తి వ్యయం పదేళ్ల క్రితంతో పోలిస్తే గణనీయంగా తగ్గింది. దేశంలో సౌరవిద్యుత్ ఉత్పత్తి కార్యక్రమాలను ప్రోత్సహించేందుకు భారత సౌరవిద్యుత్ సంస్థ(ఎస్‌ఈసీఐ) పనిచేస్తోంది. 2016లో డిస్కమ్‌లు కుదుర్చుకున్న పీపీఏలను సమీక్షిస్తామన్న ఏపీ ప్రభుత్వ చర్యలను ఈ సంస్థ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. 2016లో అప్పటి ఏపీ ప్రభుత్వ డిస్కమ్‌లు యూనిట్ సౌరవిద్యుత్‌ను రూ.4.43కు కొనడానికి చేసుకున్న పీపీఏలను ఇప్పటి ఏపీ ప్రభుత్వ తప్పుపడ్డదాన్ని ఎస్‌ఈసీఐ ఆక్షేపించడం సహేతుకమే. పైగా 2016లో అప్పుడున్న పరిస్థితుల దృష్ట్యా అదే చాలా తక్కువ ధర. అదే స్థాయి ధరలకు జాతీయ స్థాయిలో ఎన్టీపీసీ, గుజరాత్ విద్యుత్ సంస్థలూ పీపీఏలను చేసుకున్నాయి. ఈ పీపీఏలయ్యాక మరెక్కడో యూనిట్ రూ.2.44కు తగ్గిందని పాత పీపీఏలను ఇప్పటి ప్రభుత్వం సమీక్షించి రద్దు చేస్తాననడమూ విద్యుత్ రంగంలో పెట్టుబడులపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతుంది. ఇంత తక్కువ ధర ఒక టెండర్‌లో వచ్చిందంటే ఆ సమయంలో అక్కడున్న ప్రత్యేక పరిస్థితులు కారణమని ఎస్‌ఈసీఐ చెప్తున్న వాదనలో నిజముంది. అదే ధరను దేశమంతా వర్తింపజేయాలనడమూ సరికాదు. ఏ మన్నువుకూ అన్నీ ప్రాంతాల్లో ఒకే ధర ఉండదు. ఒకప్పుడు థర్మల్ విద్యుత్ యూనిట్ రెండు రూపాయలకే వచ్చేది. ఇప్పుడు బొగ్గు, భూమిల వ్యయం, అప్పులపై వడ్డీలు పెరగడం వల్ల థర్మల్ విద్యుత్ యూనిట్ ధర కొత్త కేంద్రాల్లో ఆరేడు రూపాయల వరకూ పడుతోంది. దీంతో పోలిస్తే కొత్త సౌరవిద్యుత్ కేంద్రాల్లో తక్కువకే కరెంటు వస్తోంది. రాష్ట్రంలో ప్రభుత్వం మారినప్పుడల్లా పీపీఏల సమీక్షలు, రద్దు విధానాలు చేపడుతుంటే మొత్తం దేశంలో కొత్త విద్యుత్కేంద్రాల స్థాపనకు పెట్టుబడులు పెట్టడానికి ప్రైవేటు రంగం సంశయిస్తుంది. కొత్తగా థర్మల్ విద్యుత్కేంద్రం స్థాపించాలంటే సగటున మెగావాట్లకు ఏడు కోట్ల రూపాయలకు పైగా ఖర్చవుతుంది. సమీప భవిష్యత్తులో ఇది రూ.10 కోట్లకు చేరినా ఆశ్చర్యపోనవసరం లేదు. పాత థర్మల్ కేంద్రాల్లో కాలుష్య నియంత్రణకు అదనాతన పరికరాలు అమర్చడానికి అదనంగా లక్ష కోట్ల పెట్టుబడులు రూపాయల రూపా పెట్టుబడులు పెట్టాలి. దేశంలో విద్యుత్ వినియోగం భారీగా పెరుగుతున్న క్రమంలో ఉత్పత్తి కేంద్రాలు పెర్గయితున్న రావాలి. అందుకోసం 11 ఏళ్లలో జమినం రూ.12 లక్షల కోట్ల పెట్టుబడులు విద్యుత్ రంగానికి అవసరం. ప్రైవేటు పెట్టుబడిదారులు నిధులు గుమ్మరిస్తేనే విద్యుత్ వెలుగులు సాధ్యం. ఇవన్నీ దృష్టిలో పెట్టుకునే ఏ ప్రభుత్వమైనా నిర్ధరుణలు తీసుకోవాలి. తాత్కాలిక ప్రయోజనాల కోసం మొత్తం రంగాన్ని ప్రభావితం చేసే నిర్ధరుణలు తీసుకుంటే దీర్ఘకాలంలో దేశ ప్రగతిపై అది ప్రతికూల ప్రభావం చూపుతుంది. పీపీఏ ఎవరు కుదుర్చుకున్నా అందులోని వాస్తవికాంశాలన్నీ సమీక్షించి అమోదముద్ర వేసే ఈఆర్‌సీలో న్యాయమూర్తులు, విద్యుత్ రంగ నిపుణులుంటారు. వారు అమోదించిన పీపీఏలో తప్పులుంటే వాటిపై విచారణ జరిపేందుకు పైకోర్టు, సుప్రీంకోర్టులున్నాయి. నిరంతర విద్యుత్ సరఫరా కలిగిన దేశాలే ప్రపంచంలో అభివృద్ధి చెందుతున్నాయి. విద్యుత్ రంగంలో అస్థిరతలు, కరెంటు కోతలున్న ఏ రాష్ట్రమూ, దేశమూ అభివృద్ధి చెందిన దాఖలాలు లేవు. డిమాండు అధికంగా ఉన్నప్పుడు గతేడాది ఐదనన ఎక్స్ఛేంజీలో రోజువారీ తాత్కాలిక ఆమ్మకాల్లో యూనిట్ ధర రూ.16 దాటింది. విద్యుత్కేంద్రాల పీపీఏల్లో తప్పులున్నాయంటూ వాటిని మూసేస్తే- భవిష్యత్తులో అధిక ధరలకు కరెంటు కొనలేక కోతలు విధించాల్సి రావచ్చు!

ప్రభుత్వాలే పీపీఏలను నిర్రయిస్తే ఇక ఈఆర్‌సీలెందుకు?

పాత ఒప్పందాల రద్దు విధానాలతో కొత్త పెట్టుబడులొస్తాయా?

ప్రైవేటు నిధులు ఆగితే 'నిరంతర కరెంటు సరఫరా' కష్టం

– మంగమూరి శ్రీనివాస్

చదువుల చెదరంగం

ఒకప్పుడు అసంఖ్యాక గురుకులాలు, సాటిలేని మేటి మహా విశ్వవిద్యాలయాలకు నెలవైన దేశం మనది. యావత్ ప్రపంచానికే జ్ఞానజ్యోతి పెట్టిన మనకర్తి భారతావనిది. ఆటువంటిచోట విద్యారంగ దుఃస్థితిని ఎలా ఊహించగలం! ఇప్పుడు ఇదే మనం చూస్తున్నది. ఇదేమిటి అనుకుంటారా? ఎవరు ఎలా ఉండిపోయారు? ఏమి చేస్తున్నారు? ఎలా ఉండిపోతున్నారు? ఎందుకు ఇలా ఉండిపోయారు? ఇలా ఉండిపోవడానికి కారణాలేమిటి? ఇలా ఉండిపోవడం వల్ల ఏమి జరుగుతుంది? ఇలా ఉండిపోవడం వల్ల ఏమి జరగాలి? ఇలా ఉండిపోవడం వల్ల ఏమి జరగకూడదు? ఇలా ఉండిపోవడం వల్ల ఏమి జరగకుండా ఉండాలి

మెట్రో రైలుకు తప్పిన ప్రమాదం

- పట్టాలపై పడిన రక్షణ కడ్డీ
- అరగంటకు పైగా ఆగిన రైళ్ల రాకపోకలు
- ఎల్‌బీనగర్-మియాపూర్ మార్గంలో ప్రయాణికులకు ఇబ్బందులు

ఈనాడు - హైదరాబాద్



అసెంబ్లీ మెట్రో స్టేషన్‌లో పట్టాలపై అడ్డంగా పడిన కడ్డీ

పీడుగులు, మెరుపుల నుంచి రక్షణగా అసెంబ్లీ మెట్రో స్టేషన్ పైభాగంలో ఏర్పాటు చేసిన కడ్డీ(లైటనింగ్ అరెస్టర్ రాడ్) శనివారం మధ్యాహ్నం 2.30 గంటల ప్రాంతంలో పట్టాలపై అడ్డంగా పడింది. ప్రమాదాన్ని గుర్తించిన లోకో పైలెట్ ఉన్నపళంగా రైలును ఆపేయడంతో పెను ప్రమాదం తప్పింది. ఆయన అప్రమత్తం చేయడం మేరకు కంట్రోల్‌రూం నిబ్బాంది విద్యుత్తు సరఫరాను తక్షణం నిలిపేశారు. ఆ సమయంలో రైలులో 300 మంది ప్రయాణికులు ఉన్నారని అంచనా. "సాంకేతిక కారణాలతో మెట్రో 15 నిమిషాలు ఆలస్యమైందని సిబ్బంది ప్రకటించడం, అప్పటికే మీడియాలో, సామాజిక మాధ్యమాల్లో రైలు ట్రాక్ మారిందనే ప్రచారం జరగడంతో ప్రయాణికులు ఒకింత ఆందోళనకు గురయ్యారు. స్టేషన్‌కు కొద్ది దూరంలో రైలును ఆపడం, చాలాసేపు కదలకపోవడంతో ఏం జరుగుతుందో అర్థంకాక భయపడ్డారు. ఆస్రమాతో బాధపడుతున్న ప్రయాణికులు ఒకరు లోపల ఉపిరి ఆడటం లేదని ఫిర్యాదు చేయడంతో, మెట్రో ముందు భాగంలోని అత్యవసర ద్వారం తెరిచి పట్టాల మధ్యలోంచి ప్రయాణికులను సమీపంలోని స్టేషన్‌కు తరలించారు. కడ్డీ తొలగించి మార్గం సుగమం చేసేందుకు అరగంటకుపైగా సమయం పట్టింది. ఈ లోపే పెనుక నుంచి వస్తున్న మెట్రోని నాంపల్లి స్టేషన్‌లోనే నిలిపేశారు. ఈ పరిణామాలతో ఎల్‌బీనగర్-అసెంబ్లీ మార్గంలో మెట్రోలు ఎక్కడికక్కడ ఆగిపోయాయి. ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మొత్తంగా అంబేడ్కర్ నగర్-మియాపూర్ మార్గంలో సేవల్లో అంతరాయం ఏర్పడింది.

అర్ధగంటే ఆలస్యమైంది: మెట్రోరైలు ఎండీ ఎన్వీఎస్‌రెడ్డి

ఈదురు గాలులకు లైటనింగ్ అరెస్టర్ రాడ్ అసెంబ్లీ మెట్రో స్టేషన్ సమీపంలో పట్టాలపై పడింది. ముందు జాగ్రత్తగా విద్యుత్తు సరఫరా నిలిపేశాం. కడ్డీ తొలగించిన వెంటనే సరఫరాను పునరుద్ధరించి క్రైళ్లను యధాతథంగా నడిపాం. అరగంట పాటు మెట్రో ఆపడం వెనుక భద్రతపరమైన కారణాలే ఉన్నాయి. వాతావరణం వరకు నిర్వాహణపరంగా తమవిలు పెంచాలని ఎల్‌అండ్‌టీ మెట్రో ఐజి సీర్సు, ఆపరేషన్ సిబ్బందికి ఆదేశించాం.

నేటికీ కొనసాగుతున్న వివక్ష

- దేశంలో ఆచరణకు నోచుకోని సమానత్వం
- 'నల్సార్' స్నాతకోత్సవంలో చరిత్రకారుడు రామచంద్ర గుహ ఆవేదన

ఈనాడు డిజిటల్, హైదరాబాద్: భారతదేశంలో నేటికీ వివక్ష కొనసాగుతోందని, సమానత్వ సాధన వందల ఏళ్లుగా ఆసంపూర్తిగానే మిగిలిపోయిందని ప్రముఖ చరిత్రకారుడు, రచయిత, సామాజిక వ్యాఖ్యాత రామచంద్ర గుహ అభిప్రాయపడ్డారు. దేవుడు, చట్టం, సామాజిక అభ్యాసాలలో అందరూ సమానులే అన్న భావన తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. హైదరాబాద్ షామీర్‌పేటలోని నల్సార్ న్యాయ విశ్వవిద్యాలయంలో శనివారం 17వ స్నాతకోత్సవం జరిగింది. తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, విశ్వవిద్యాలయ కులపతి, జస్టిస్ రామచంద్ర ఎస్ చౌహాన్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి రామచంద్ర గుహ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సమాజంలో మహిళలు, దళితులపై కొనసాగుతూ వస్తున్న అసమానతలపై ఆందోళన చెందారు. వందల ఏళ్లుగా వివక్షకు గురవుతున్న ఈ రెండు వర్గాలకు ఆండగా నిలిచిన ఉద్యమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. కేరళలో ఉన్నత కులస్థుల చర్చి లోపల, తక్కువ కులస్థుల చర్చి వరండా, బాల్కనీలలో కూర్చునే సంస్కృతి కొనసాగుతోందన్నారు. పంజాబ్‌లో సిక్కులు, దేశంలోని దళితులు, ముస్లింలు ఇలాంటి ఇబ్బందులే ఎదుర్కొంటున్నారని చెప్పారు. దేవతలను పూజించే హిందూ సంస్కృతిలో మహిళలను పురుషుల కంటే తక్కువగా చూస్తున్నారన్నారు. 1920 నుంచి 1930లలో దేవాలయాల్లో దళితుల ప్రవేశం కోసం సామాజిక ఉద్యమాల్లో పాల్గొన్న గాంధీజీ, కేరళలో దళిత వివక్ష విముక్తికి కృషి చేసిన నారాయణగురులకే ఆయన నివాళులర్పించారు. నల్సార్ విశ్వవిద్యాలయానికి పరిశోధన సామర్థ్యంలో గొప్ప విలక్షణత ఉందని కితాబిచ్చారు. ఇక్కడి విద్యార్థులు, అధ్యాపకులు చేసిన పరిశోధనలు తనను ఆకట్టుకున్నాయన్నారు.

నల్సార్ న్యాయ విశ్వవిద్యాలయ స్నాతకోత్సవంలో విశ్వవిద్యాలయ కులపతి, జస్టిస్ ఆర్‌ఎస్ చౌహాన్, చరిత్రకారుడు రామచంద్రగుహల నుంచి గౌరవ డాక్టరేట్‌ను స్వీకరిస్తున్న భారత అటార్నీ జనరల్ కేకే వేణుగోపాల్

కేకే వేణుగోపాల్‌కు డాక్టరేట్

స్నాతకోత్సవంలో భాగంగా ప్రముఖ న్యాయ కోవిదుడు, భారత అటార్నీ జనరల్ కేకే వేణుగోపాల్‌కు గౌరవ డాక్టరేట్ ప్రదానం చేశారు. అంతకుముందు విశ్వవిద్యాలయ ఉపకులపతి ఫైజాన్ ముస్తఫా వార్షిక నివేదికను సమర్పించారు. దేశంలో ఏ న్యాయ విశ్వవిద్యాలయానికి సాధ్యమవని న్యాక్ గుర్తింపు(3.60 స్కోర్)ను నల్సార్ సాధించిందన్నారు. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తులు, యూనివర్సిటీ వ్యవస్థాపక సభ్యులు జస్టిస్ ఎస్ఎస్‌ఎం జాఫ్రీ, వెంకటరమణరెడ్డి, వ్యవస్థాపక ఉపకులపతి రణబీర్ సింగ్, రిజిస్ట్రార్ బాలకిష్టారెడ్డి పాల్గొన్నారు. 380 మంది విద్యార్థులకు వివిధ డిగ్రీలు, వివిధ కోర్సుల్లో ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు బంగారు పతకాలు ప్రదానం చేశారు.

సీఎం కార్యాలయ ఉద్యోగినంటూ వసూళ్లు

- సబ్ రిజిస్ట్రార్లను బెదిరిస్తున్న నిందితుడి అరెస్ట్
- రూ.58 లక్షలు దండుకున్నట్టు గుర్తించిన టాస్క్‌ఫోర్స్ పోలీసులు

ఈనాడు, హైదరాబాద్: ముఖ్యమంత్రి కార్యాలయం ఉద్యోగినంటూ అధికారులను బెదిరించి రూ.లక్షలు వసూలు చేసుకుంటున్న నేరస్థుడు రాయబండి సూర్యప్రకాష్ చారి అలియాస్ సూరిబాబును హైదరాబాద్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. సచివాలయం సమీపంలో సంచరిస్తుండగా శనివారం అదుపులోకి తీసుకుని, సిద్దిపేట పోలీసులకు అప్పగించామని మధ్య మండలం టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు తెలిపారు.

నిందితుడు సూర్యప్రకాష్ చారి

సబ్ రిజిస్ట్రార్లు...పైచేయి కంపెనీలే లక్ష్యం

రంగారెడ్డి జిల్లా కుంటూరుకు చెందిన సూర్యప్రకాష్ చారి గతంలో స్థిరాస్తి వ్యాపారం చేసేవాడు. భూములు, స్థలాల క్రయ, విక్రయాల కోసం తరచూ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు వెళ్లేవాడు. అక్కడి ఉద్యోగులు లంచాలు, కమీషన్లు తీసుకోవడాన్ని గమనించాడు. వారిని బెదిరిస్తే డబ్బు సంపాదించవచ్చని భావించాడు. కొద్ది రోజుల సందర్శకుడిలా సచివాలయానికి వెళ్లి, అక్కడి అధికారుల తీరు, మాట్లాడే శైలిని పరిశీలించాడు. జిల్లాల సబ్‌రిజిస్ట్రార్ ఫోన్ నంబర్లు, ప్రైవేటు కంపెనీల చిరునామాలు సేకరించాడు. ఉద్యమం కొనసాగుతున్న రోజుల్లో సబ్ రిజిస్ట్రార్లకు ఫోన్ చేసి ఆమరవీరులకు సాయం చేయాలని చెప్పి సూరిబాబు డబ్బు డిమాండ్ చేసేవాడు. కొందరు ఫిర్యాదు చేయగా, హయత్‌నగర్ పోలీసులు ఎనిమిదేళ్ల క్రితం అరెస్టు చేశారు.

అన్నదానం పేరుతో దందాలు

జైలు నుంచి బయటకు వచ్చిన సూరిబాబు 'అమరవీరులకు అన్నదానం పేరుతో వసూళ్ల పర్వం కొనసాగించాడు. సబ్ రిజిస్ట్రార్లు, ప్రైవేటు కంపెనీల యాజమాన్యాలను బెదిరించి గత ఆరేళ్ల వ్యవధిలో రూ.50 లక్షలకు పైగా వసూలు చేశాడు. ఆరడిపై 11 కేసులు నమోదు చేసిన పోలీసులు రెండేళ్ల క్రితం మరోసారి అరెస్టు చేశారు.శిక్ష అనుభవించి ఏడాదిన్నర క్రితం బయటకొచ్చిన నిందితుడు కొంతకాలం విరామం తీసుకున్నాడు. 2 నెలలుగా మళ్లీ దందుకోవడం మొదలుపెట్టాడు. పలువురు సబ్ రిజిస్ట్రార్లను బెదిరించి 8 లక్షలకుపైగా వసూలు చేశాడు. "ఈ క్రమంలో కొద్దిరోజుల క్రితం సిద్దిపేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి ఫోన్ చేశాడు. తెలంగాణ పోరాట యోధుడు సంస్థగత కార్యక్రమం సందర్భంగా అన్నదానం చేస్తున్నామని, రూ.లక్ష ఇవ్వాలని సబ్ రిజిస్ట్రార్‌ను డిమాండ్ చేశాడు. తాను సీఎం కార్యాలయం ఉద్యోగినని, అడిగిన సొమ్ము ఇవ్వకపోతే ఐబీలో చెయిస్తానంటూ హెచ్చరించాడు. సబ్ రిజిస్ట్రార్‌కు అనుమానం వచ్చి సీఎంలో కార్యాలయాన్ని సంప్రదించగా అతను మోసగాడని తెలిసింది. నిందితుడు హైదరాబాద్ టాస్క్‌ఫోర్స్ పోలీసులకు దొరికిపోయాడు" అని ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు వెల్లడించారు.

'కన్‌కార్' ప్రయోగం విజయవంతం

- సంగారెడ్డి జిల్లా నుంచి కేరళకు తరలిన బియ్యం

ఈనాడు డిజిటల్, హైదరాబాద్: రైస్ మిల్లులో మరాడించిన బియ్యాన్ని గోదాముల్లో నిల్వ చేయకుండా నేరుగా కన్‌కార్ (కంటెయినర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) ద్వారా ఇతర రాష్ట్రాలకు రవాణా చేసే ప్రయోగం విజయవంతమైంది. శనివారం సంగారెడ్డి జిల్లా నుంచి ఒక రేక్(80 కంటెయినర్లు)లో 2500 మెట్రిక్ టన్నుల బాయిల్డ్ బియ్యాన్ని కేరళ రాష్ట్రం కొచ్చిలోని (భారత ఆహార సంస్థ) ఎఫ్‌సీఐ గోదాముకు తరలించారు. తెలంగాణలో పెరుగుతున్న ధాన్యం దిగుబడులకు అనుగుణంగా బియ్యం నిల్వలకు గోదాములు కేటాయించాలని పౌరసరఫరాల శాఖ ఎఫ్‌సీఐకి పలుమార్లు విజ్ఞప్తి చేసింది. ముఖ్యంగా బాయిల్డ్ బియ్యం నిల్వకు గోదాముల్లో స్థలం కేటాయించకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు పేర్కొంది. రాష్ట్ర ప్రభుత్వంపై ఆర్థిక భారం పడుతుందనే విషయాన్ని సంస్థ దృష్టికి తీసుకెళ్లింది. దీంపై సానుకూలంగా స్పందించిన ఎఫ్‌సీఐ.. రాష్ట్రంలో కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) బియ్యం నిల్వ సమస్యను అధిగమించేందుకు కన్‌కార్ ద్వారా బియ్యాన్ని ఇతర ప్రాంతాలకు తరలించేందుకు అంగీకరించింది. తెలంగాణ పౌరసరఫరాల శాఖ ఒక ప్రకటనలో పేర్కొంది.

సెప్టెంబరు 30 నుంచి శ్రీవారి బ్రహ్మోత్సవాలు

తిరుమల, నూస్‌టుడే: తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలను సెప్టెంబరు 30 నుంచి అక్టోబరు 8 వరకు నిర్వహించనున్నట్లు తితిదే తెలిపింది. స్వామివారి వాహన సేవల వివరాలు, తేదీలను శనివారం వెల్లడించింది. ఉదయం 9 నుంచి 11 గంటల వరకు, రాత్రి 8 నుంచి 10 గంటల వరకు స్వామివారి వాహనసేవలు జరుగుతాయని వివరించింది. గరుడ వాహన సేవను రాత్రి 7 గంటలకే ప్రారంభించనున్నట్లు పేర్కొంది. సెప్టెంబరు 5న స్వామివారికి స్వర్ణ రథోత్సవం ప్రత్యేకంగా జరుగుతుందని తెలిపింది. ఉత్సవాల నేపథ్యంలో ఆలయ శుద్ధిలో భాగంగా సెప్టెంబరు 24న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహిస్తామని, 29న ఉత్సవాలకు అంకురార్పణ జరుగుతుందని వివరించింది. 30న సాయంత్రం ధ్వజారోహణంతో ఉత్సవాలు ప్రారంభమవుతాయని, ఇదే సమయంలో రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు సమర్పించే కార్యక్రమం జరుగుతుందని పేర్కొంది.

ఎట్టకేలకు భారీ వర్షాలు

- వెంకటాపూర్‌లో అత్యధికంగా 12 సెంటీమీటర్ల వర్షం
- తగ్గిన ఉష్ణోగ్రతలు.. నల్గొండలో అత్యల్పంగా 21 డిగ్రీలు

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలో ఎట్టకేలకు భారీ వర్షాలు కురుస్తున్నాయి. చాలా కాలం తరువాత నైరుతి రుతుపవనాలు చురుగ్గా కదులుతున్నాయి. ఆది, సోమవారాల్లో తైరం బారీ వర్షాలు అక్కడక్కడ కురుస్తాయని వాతావరణ కేంద్రం అధికారి రాజారావు తెలిపారు. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం శనివారం ఛత్తీస్‌గఢ్‌పై కేంద్రీకృతమైంది. దీనికి అనుబంధంగా 7.6 కిలోమీటర్ల ఎత్తున ఉపరితల ఆవర్తనం ఉన్నందున రుతువవనాల కదలికలు వేగవంతమైనట్లు పేర్కొన్న. ఈ నెల 31న బంగాళాఖాతం వాయవ్య ప్రాంతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశాలున్నాయి. శనివారం ఉదయం నుంచి సాయంత్రం వరకూ 274 ప్రాంతాల్లో ఒక మాదిరి వర్షాలు కురిశాయి. శుక్రవారం ఉదయం 8 నుంచి శనివారం ఉదయం 8 గంటల వరకూ అత్యధికంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా వెంకటాపూర్‌లో 12, వెంకటాపురంలో 11, ఏటూరునాగారంలో 9, భూపాలపల్లిలో 8, భద్రాద్రి జిల్లా మణుగూరులో 9, మిన పాక, దుమ్ముగూడెంలో 7, జగిత్యాల జిల్లా సారంగాపూర్‌లో 8 సెంటీమీటర్ల వర్షం కురిసింది.

చలి వాతావరణం

అధిక వర్షాలతో ఉష్ణోగ్రతలు బాగా తగ్గి చలి వాతావరణం ఏర్పడింది. శుక్రవారం రాత్రి నల్గొండలో అత్యల్పంగా 21 డిగ్రీల ఉష్ణోగ్రత ఏర్పడింది. గత పదేళ్ల జులై నెల అత్యల్ప ఉష్ణోగ్రత ఇదే. ఇంతకుముందు ఈ పట్టణంలో జులై నెల అత్యల్ప ఉష్ణోగ్రత 2017 జులై 18న 22 డిగ్రీలుగా రికార్డులో ఉంది. మెదక్ పట్టణంలో సైతం శుక్రవారం రాత్రి 19.8 డిగ్రీలుంది. ఇక్కడ గత పదేళ్ల జులై నెల అత్యల్పం 2018 జులై 8న 19.3 డిగ్రీలు కాగా ఇప్పుడు దానికి చేరువగా వచ్చింది. పగటి పూట చల్లని వాతావరణం ఉంటోంది.

జన జీవితాల్ని బాగు చేయడమే స్థానిక ఎన్నికల లక్ష్యం కావాలి: జేపీ

హైదరాబాద్, నూస్‌టుడే: త్వరలో జరగనున్న మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికలు రాజకీయ పార్టీల కోసమా, వ్యక్తుల కోసమా కాదనీ లోక్‌సత్తా వ్యవస్థాపకుడు జయప్రకాశ్ నారాయణ్ అన్నారు. ప్రజల కోసం స్థానిక ఎన్నికలు జరిగితేనే పురపాలన, రోజువారీ జన జీవితాలు బాగుపడతాయని చెప్పారు. మున్సిపల్ ఎన్నికల్లో లోక్‌సత్తా పార్టీ పోటీ చేస్తున్న నేపథ్యంలో 'పురపాలన పురోగతికి ప్రగతి సూత్రాలు- లోక్‌సత్తా విధానాలు' పేరుతో తెలంగాణ రాష్ట్ర విభాగం రూపొందించిన గోడపత్రికను శనివారం హైదరాబాద్‌లో జేపీ ఆవిష్కరించారు. పార్టీ రాష్ట్ర కన్వీనర్ తుమ్మనపల్లి శ్రీనివాస్, సీనియర్ నేతలు కటారి శ్రీనివాస్‌రావు, నందిపేట రవీందర్, డోసపాటి రామ, శ్రీనివాసవర్మ తదితరులు పాల్గొన్నారు. జేపీ మాట్లాడుతూ.. కేంద్రం నుంచి రాష్ట్రాలకు 50శాతం నిధులు వస్తున్నట్టే.. రాష్ట్ర ప్రభుత్వం నుంచి మున్సిపాలిటీలు, కార్పొరేషన్లకు చేరాలి రాష్ట్ర బడ్జెట్ నుంచి నిధులు బదిలీ చేయడం, నాణ్యమైన విద్య, వైద్యం, మౌలిక వసతుల కోసం లోక్‌సత్తా పోరాటం కొనసాగించాలన్నారు.

టిక్ టాక్.. ఉద్యోగం కట్!

వైద్యారోగ్య శాఖ కరీంనగర్ కార్యాలయంలో ముగ్గురి సస్పెన్షన్

కరీంనగర్ పట్టణం, నూస్‌టుడే: విధులను మిస్సరించి ఉద్యోగులు టిక్‌టాక్ వీడియోల మాయలో పడి మాట్లాడ చెల్లించుకుంటున్న మటలలు రోజులో జుకు పెరిగిపోతున్నాయి. ఖమ్మం బల్లియా, సిరిండ్రాబాద్ గాంధీ ఆసుపత్రిలో జరిగిన ఉదంతాలు మరవకముందే కరీంనగర్‌లోనూ ఇలాంటివే చోటుచేసుకుంది. పలితంగా వైద్యారోగ్య శాఖ జిల్లా కార్యాలయంలో పనిచేస్తున్న ముగ్గురు మహిళా ఉద్యోగులు సస్పెన్షన్‌కు గురయ్యారు. వీరిలో జూనియర్ అసిస్టెంట్ కె.సుమత, దివ్యమణి, ల్యాబ్ టెక్నిషియన్ జయలక్ష్మి ఉన్నారు. ఈ ముగ్గురు జిల్లా వైద్యారోగ్య శాఖ పని వేళల్లో విధులు నిర్వర్తించకుండా వీడియో చిత్రీకరణ చేసి టిక్‌టాక్‌లో పోస్టు చేశారు. ఆ వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. విషయం తెలుసుకున్న డీఎంహెచ్‌వో రాంమనోహర్ రావు ముగ్గురికి షోకాజ్ నోటీసులు జారీ చేశారు. సదరు ఉద్యోగులు ఇచ్చిన వివరణ సంతృప్తికరంగా లేకపోవడంతో ఆ ముగ్గురూ క్రమశిక్షణ రాహిత్యానికి పాల్పడినట్లు తేల్చారు. ఈ విషయాన్ని జిల్లా పాలనాధికారి దృష్టికి తీసుకెళ్లి ఆయన ఆదేశాల మేరకు ముగ్గురినీ సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్టు రాంమనోహర్‌రావు తెలిపారు. ఈ ముగ్గురూ రెండేళ్ల కిందట కాయకల్ప నిరూపణకాల ద్వారా ఉద్యోగులే చేరారు. క్రమబద్ధీకరణ కావాల్సిన సమయంలో ఇలా సస్పెండ్ కావడం ఆ శాఖలో చర్చనీయాంశంగా మారింది.

దుబాయి విమానాశ్రయం నుంచి శివాజీ వెనక్కి

హైదరాబాద్, నూస్‌టుడే: సినీ నటుడు శివాజీని దుబాయ్‌లోకి ప్రవేశించకుండా అక్కడి అంతర్జాతీయ విమానాశ్రయం అధికారులు అడ్డుకున్నారు. తిరిగి హైదరాబాద్‌కు వెళ్లిపోవాలని సూచించారు. రెండు రోజుల క్రితం ఈ మటన వోటుచేసుకుంది. ఎందుకు తిప్పి పంపించారన్న కారణాలు తెలియరాలేదు. టీవీ9 చానల్‌నూ కొనుగోలు చేసిన అలంద మీడియా టీవీ9 మాజీ సీఈవో రవిప్రకాశ్, శివాజీలపై పిర్యాదు చేయగా సైబరాబాద్ పోలీసులు కొద్దిరోజుల క్రితం ఇద్దరిపై కేసు నమోదు చేశారు. తాలంత పిర్యాదుల వివరణకు హాజరు కాకపోవడంతో విదేశాలకు వెళ్లకుండా లుక్‌అవుట్ నోటీసులు జారీ చేశారు. దాన్ని సవాల్ చేస్తూ శివాజీ హైకోర్టును ఆశ్రయించగా.. శివాజీ కదలికలపై ఎలాంటి ఆంక్షలు విధించవద్దంటూ కోర్టు పోలీసులకు సూచించింది. సైబరాబాద్ పోలీస్ కమిషనర్ వి.సి.సజ్జనార్‌కు వివరణ కోరగా.. శివాజీని దుబాయి ఇమ్మిగ్రేషన్ అధికారులు ఎందుకు తిప్పిపంపించారో తమకు తెలీదన్నారు. తాము నమోదు చేసిన కేసుకు ఆ విషయానికి సంబంధం లేదని తెలిపారు.

పాఠశాలల్లో పెరటి తోటలు పెంచాలి

కలెక్టర్లకు విద్యాశాఖ కార్యదర్శి లేఖలు

హైదరాబాద్, నూస్‌టుడే: గ్రామీణప్రాంతాల ప్రజల్లో పాఠశాలలు, కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లో (జేజీబీవీ) పెరటి తోటలు ఏర్పాటు చేయాలని విద్యాశాఖ నిర్దేశించింది. ఈ మేరకు పెరటి తోటల ఏర్పాటు, వాటి ప్రయోజనాలపై విద్యాశాఖ కార్యదర్శి జనార్దన్‌రెడ్డి కలెక్టర్లకు శనివారం లేఖలు రాశారు. పాఠశాల ఆవరణలో పెరటి తోటలు ఏర్పాటు చేసి అందులో పండించే కూరగాయలను మధ్యాహ్న భోజనంలో అందించవచ్చని సూచించారు. బడిలో బాళీగా ఉన్న 5-10శాతం స్థలాన్ని వాడుకోవచ్చన్నారు. స్థలం లేకుంటే బడి ప్రాంగణాల్లో చిన్నతొట్టెలో, కుండీలలో, పాత కుండల్లో పెంచుకోవచ్చని చెప్పారు. విత్తనాల కోసం ఉద్యానశాఖ సహకారం తీసుకోవాలని, వాటి ఏర్పాటులో గ్రామస్థులు, దాతలు, విద్యార్థులనూ భాగస్వామ్యం చేయాలని సూచించారు. కలెక్టర్ల ఆధ్వర్యంలో ఉద్యాన, ఇతర విభాగాలతో డీఈఓలు సమన్వయం ఏర్పాటు చేయాలంటూ తెలిపారు.

వై.ఎస్.జగన్ పీఏ పేరుతో వసూళ్లు

నలుగురు విశాఖపట్నం యువకుల అరెస్ట్

ఈనాడు, హైదరాబాద్: వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి(ప్రతిపక్ష నేత హోదాలో ఉన్నప్పుడు) వ్యక్తిగత సహాయకుడి పేరును ఉపయోగించుకుని ఎమ్మెల్యే టికెట్లు ఇప్పిస్తామంటూ అక్రమాలకు పాల్పడిన నలుగురు విశాఖపట్నం యువకులు పంచరి విష్ణుమూర్తి, గంధవరపు తరుణ్, ఎం.జగదీష్, పి.జయకృష్ణలను హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు శనివారం అరెస్టు చేశారు. రాజమహేంద్రవరం జైల్లో ఉన్న వీరిని పీటీవారెంట్‌పై హైదరాబాద్‌కు తరలించి కోర్టుల్లో హాజరు పరిచి..అనంతరం జైలుకు పంపించామని క్రైం ఇన్‌స్పెక్టర్ మోహన్ రావు తెలిపారు. హైదరాబాద్‌లో ఉంటున్న వైష్ణవి సంయుక్త కార్యదర్శి హర్ష వర్ధన్‌రెడ్డి ఫిర్యాదు మేరకు గత డిసెంబరులో కేసు నమోదు చేశామని, అప్పటి నుంచి నిందితుల కోసం గాలిస్తున్నామని తెలిపారు.

రొమ్ము క్యాన్సర్‌ను కనిపెట్టే జాకెట్

ఆదిలాబాద్: రొమ్ము క్యాన్సర్‌ను కనిపెట్టే ఓ సరికొత్త జాకెట్‌ను కేంద్ర ఎల్ క్రైస్తిక్, ఐటీ మంత్రిత్వ శాఖ ఆవిష్కరించింది. దర్శల్-ఇమేజింగ్ (శరీర భాగాలను స్కాన్‌చేసి చిత్రాలను రూపొందించే) టెక్నాలజీతో పనిచేసే ఈ జాకెట్‌ను కేంద్ర మంత్రి సంజయ్ ధోత్రే మహారాష్ట్రలోని ఆకోలా జిల్లా మహిళా ఆసుపత్రికి అందజేశారు. ఎవరికైనా ఈ జాకెట్‌ను కొద్ది నిముషాల పాటు ధరింపజేస్తే.. వారికి రొమ్ము క్యాన్సర్ ఉన్నా, పెరుగుతున్నా వైద్యులు కనిపెట్టేయవచ్చు. 'భారత్‌లో తయారీలో బాగంగా దేశంలో ఈ జాకెట్ తయారీకి ఓ జపాన్ కంపెనితో ఒప్పందం కుదుర్చుకున్నట్లు ఎల్ క్రైస్తిక్, ఐటీ విభాగం కార్యదర్శి అజయ్ సాహ్నీ తెలిపారు. ప్రాజెక్టులో భాగంగా పరిశోధనలు జరిపిన డాక్టర్ ఏ.సీఎస్, సేషన్‌లో ఇన్‌స్ట్రుమెంట్స్ సెంటర్‌కు చెందిన అవినాశ్ గుప్త ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

నవంబరు 3న ఎన్‌టీఎస్‌ఈ

ఈనాడు, హైదరాబాద్: జాతీయ ప్రతిభా అన్వేషణ పరీక్ష (ఎన్‌టీఎస్‌ఈ) మొదటి స్థాయి పరీక్ష నవంబరు 3న జరగనుంది. ఆ పరీక్షకు ప్రస్తుతం పదో తరగతి చదువుతున్న విద్యార్థులు bse.telangana. gov.in వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తుచేసుకోవచ్చు. ఆగస్టు 28 లోపు బ్రైజరీ బ్రాంచీలో చలానా ద్వారా పరీక్ష రుసుం చెల్లించాలి. వివరాలను ప్రధానోపాధ్యాయులు, డీఈఓలు లేదా వెబ్‌సైట్ నుంచి తెలుసుకోవచ్చని ప్రభుత్వ పరీక్షల విభాగం సంచాలకుడు తెలిపారు.

రామడుగు పంపుహౌస్‌ను పరిశీలించిన సీఎండీ

రామడుగు పంపుహౌస్‌ను బ్రాన్స్‌కో-జెన్‌కో సీఎండీ డి.ప్రభాకరరావు శనివారం పరిశీలించారు. సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు ప్రభుత్వ సంహాలాలు పెంటారెడ్డితో కలసి శనివారం ఉదయం ఆయన ఈ పంపుహౌస్‌కు వెళ్లారు. కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి గోదావరి నీరు వస్తున్నందున విద్యుత్ సరఫరా వ్యవస్థను తనిఖీ చేశారు.

TELANGANA STATE INDUSTRIAL INFRASTRUCTURE CORPORATION LIMITED (TSIIC)
(Government of Telangana Undertaking)
5th floor, Parishrama Bhavanam, H.No: 5-9-58/B, Fateh Maidan Road, Hyderabad-04. Ph : 040-2323 7672.
e-Procurement Notice
Chief Engineer, TSIIC Ltd., Hyderabad invites bids for the following work
TN.No.12 : Repairs and maintenance of existing LED street lights for 3 Years at IALA Cherlapally under IALA works. ECV Rs.34,44,250.00
Bid download starts date : 25.07.2019 from 06.00 PM
Last date for submission of bids : 01.08.2019 upto 03.00 PM
TN.No.13 : Providing Street Lights with 9M long Octogonal hot dipped galvanized double arm poles with 2 x 120W LED fittings along the main roads at Seed park, Bandamailaram, Mulugu(V), Siddipet Dist. ECV Rs. 59,94,700.00
Bid download starts date : 26.07.2019 from 07.00 PM
Last date for submission of bids : 02.08.2019 upto 03.00 PM
The details of tender notices and bid documents can be downloaded from web site: www.tender.telangana.gov.in
Sd/- Chief Engineer

తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి
"పర్యావరణ భవన్", ఎ-3, ఇండస్ట్రియల్ ఎస్టేట్, సనత్‌నగర్, హైదరాబాద్ - 18.
మట్టి వినాయక విగ్రహాల సరఫరా కొరకు టెండరు ప్రకటన
టెండరు నెం. TSTS/CS/TSPCB - Clay Ganesh 2019, తేది : 27-07-2019
సమాజ సేవ రంగంలో మట్టి వినాయక విగ్రహాల సరఫరా కొరకు పేరొందిన తయారీదారుల నుండి టెండర్లు కోరడమైనది. వివరములకు TSTS మరియు TSPCB వెబ్‌సైట్‌లను పరిశీలించగలరు. పూర్తి వివరములకు www.tender.telangana.gov.in నుండి డౌన్‌లోడ్ చేసుకోగలరు. బిడ్ దాఖలుకు చివరితేది 03.08.2019 మధ్యాహ్నం 3 గంటల వరకు మరియు అదేరోజు మధ్యాహ్నం రం.3.30 వి.లకు తెరవడమైనది. 5.30.07.2019 మధ్యాహ్నం 12 గంటలకు TSPCB కార్యాలయం, సనత్‌నగర్‌నందు ప్రి-బిడ్ సమావేశం జరుగును.
సం/- సభ్య కార్యదర్శి, TSPCB

EDUCATION
★ BSc (Hons) Agriculture LNCT University, Bhopal. ✆ 9154097528, 9676188543
★ Adm. Guidance MBBS, BDS, BVSC, BAMS, BHMS ✆ 9676010270, 6303447877
★ Ag.Bsc SEATS AVIBLE IN ICAR COLLEGES @MAHARASTRA ✆ 9100948360, 7993680148
★ Spot Admissions Full/Part Time Degree, PG, MBA, M.Sc. Nutrition Ph.D. College Estd: 2001. Principal ✆ 8186047777.
ADMISSION GUIDANCE
ICAR-Ag.BSC/MBBS(A)
VETERINARY (BVSC)BDS
BPT/PHARMA-D/BAMS/BHMS
9700880567

ఈనాడు పెళ్లిపందిరి
అనువైన సంబంధాల ఎంపికలో మీ ఆత్మీయ బంధువు
TG
ఈనాడు పెళ్లిపందిరి.నెట్ శీఘ్రమైన కళ్యాణప్రాప్తికన్న పెళ్లి సంబంధాలు వెతుకుతున్నారా..... www.eenadupellipandiri.net లో ఉచితంగా రిజిస్టర్ చేసుకోండి.
గమనిక : రిజిస్ట్రేషన్ కోసం ID Proof తప్పనిసరి.
040-49051234, 8008928686, 8008938686
వివాహ శుభ సమయాల్లో శుభాంత మెట్టే పెళ్లి కానుక ఈనాడు లో ప్రకటన
వివరాలకు మీ సమీపంలోని "ఈనాడు" కార్యాలయాన్ని సంప్రదించండి.

తప్పుచేసి బుకాయించడం తగదు!

తప్పులెన్నువారు తమ తప్పులెరుగరు' అన్నాడు వేమన. మనలో చాలామంది ఈ కోవలోకే వస్తారు. ముఖ్యంగా భర్తలను ప్రతిదానికీ తప్పుపట్టే భార్యలు- లేదంటే ప్రతిచిన్న విషయానికీ భార్యలను ఒంకపెట్టే భర్తలు ఎందరో! ఈ తప్పు పట్టడాలు, సన్నాయి నొక్కులు నొక్కడాలు నిత్యకృత్యంగా మారితే ఏదో ఒకనాటికి జీవితభాగస్వామి మనసే విరిగిపోయే ప్రమాదం ఉంటుంది.

కనుక నవదంపతులు ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని తమ నాలుకను అదుపులో ఉంచుకోవడం అవసరం. మాటలో ప్రేమానురాగాలు తొంగిచూడాలే తప్ప ఎత్తిపొడుపులు, అనవసర వ్యంగ్యాలు, అవహేళనలూ పక్షిన పెట్టడం అవశ్యం. ముఖ్యంగా హాస్యం పేరుతో సరదా పదాలు ముసుగున భాగస్వామిని వెక్కిరించడం, ఎగతాళి చేయడం మానుకోండి. ఇంకా ముఖ్యంగా భాగస్వామి పుట్టింటివారిని తక్కువచేసే మాటాడకండి. సంసార జీవితంలో 'శాంతి పర్వానికి ఇది మొదటే అడుగు అని గుర్తుంచుకోండి.

మనుషులన్నాక తప్పు చేయడం సహజం. అనుకోకుండా జరిగే ఆ తప్పుకు మందు 'సారీ' చెప్పడమే. ఆ చెప్పేది కూడా ఎవరికి? తన భార్య/భర్తకు. పరస్పరం ప్రేమించుకుని లేదా ఇష్టపడి తనతో నూరేళ్ల విహారాలందాన్ని పంచుకునే ప్రియాతి ప్రియమైన జీవితభాగస్వామికే. అలాంటప్పుడు ఆహ్వానించడకు? తనవైపు నుంచి తప్పు జరిగినప్పుడు.. మన్నించమని అడగడానికి బేషజం ఎందుకు? అయితే ఆ అక్కర్లేన ఎదలోతుల్లోంచి నిజాయితీగా రావాలి తప్ప పెదాలదుట పలుకు కారాదు. మొక్కుబడి అంతకన్నా కారాదు. మరోసారి అలాంటి పొరపాటు పునరావృతం కాదని బరోసా ఇచ్చేలా ఆ క్షమాపణ ఉండాలి. నిజానికి కొందరు నవదంపతులలో చిన్నచిన్న చిల్లరమల్లర తగాదాలు, గిల్లికజ్జాలే విడిపోవడానికి కారణమవుతున్నాయంటే అతిశయోక్తికాదు.

వివరించండి..

పొరపాటున మీవైపు నుంచి ఒక తప్పు జరిగింది. అది భాగస్వామి మనసును చాలా గాయపరిచింది. అప్పుడు చేయాల్సింది మిమ్మల్ని మీరు సమర్థించుకోవడం కాదు. మనస్ఫూర్తిగా సారీ చెప్పడం. అదెలా జరిగింది? పూర్వాపరాలతో వివరించడం తరువాతి మెట్టు. మరోసారి సదరు పొరపాటు జరగనీయబోనంటూ హామీ ఇవ్వడం తుది అంకం. ఆదేదో కోర్టులోనో ఆఫీసులోనో చెప్పినట్టుగాకాక - జరిగిన తప్పుకు మీరెంతో బాధపడుతున్న విషయం భాగస్వామికి అర్థమయ్యేలా చెప్పడం విధాయకం.

అప్పుడు ఆతను/ఆమె కూడా 'ప్రేమించుటయే నిజమైతే మన్నించుటయే రుజువు కదా!' అని క్షమించేస్తారు. వారి గుండె గాయం ఇట్టే మానిపోతుంది. ఇంట్లో ప్రశాంతతతోపాటు ఇద్దరికీ మనశ్శాంతి లభిస్తుంది.

గమనించండి..

నవదంపతులు కనుక మీరు కొట్టాడుకుంటారు తిట్టాడుకుంటారు ఆపైన ఇట్టే కలిసిపోతారు. కానీ తలోగా ఇంట్లోని పెద్దలు ఎంతటి ఒత్తిడికి లోనవుతారో ఎంతటి ఆసౌకర్యానికి గురవుతారో అది కూడా గుర్తించండి. వారు అనారోగ్యంలో ఉన్నట్లయితే మరింత ఇబ్బంది పడిపోతారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని పిల్లివంకవరకూ భార్యాభర్తల అభిప్రాయభేదాలు తమ పడక గదికే పరిమితం చేసుకోవడం మేలు. జీవితభాగస్వాములు కూడా తమ మధ్య నెలకొన్న పొరపొచ్చాలను... వెనువెంటనే తొలగించుకుని మనసులను శాశ్వత చేసుకుని తేలికపడడం అత్యుత్తమం. అన్నింటికంటే ముఖ్యం ప్రతి చిన్న అంశాన్నీ సాగలాగి 'నా మనోభావాలు దెబ్బతిన్నాయంటూ' మంటం ఎక్కి ముసుగు తన్నడం ఎవరికీ మేలుచేయదు. పైగా పండంటి సంసారానికి చేటు తెస్తుంది. దంపతులయ్యాక ఇప్పుడు మీరు అమ్మగారు నాన్నదాటు బిడ్డలు కాదుగనుక పెద్దరికాలు మెలగాలి. హుందాగా ప్రవర్తించాలి. నలుగురిలో మంచి వ్యక్తులుగా పేరు తెచ్చుకోవాలి. అవునా?

- చంద్రప్రతాప్

ఈ కథనాలపై మీ అభిప్రాయాలు, సూచనలు pelli@eenadu.net బు మెయిల్ చేయండి.

పెళ్లిపందిరి' ప్రకటనలు పాఠకులకు అనుకూలంగా వర్గీకరించి ప్రచురింపబడతాయి. ఈ విషయంలో ఎట్టి కంప్లయింట్లకు ఆస్కారం లేదు.

వధువు కావలెను

బ్రాహ్మణ 6K సిరిగిరి 26 పెళ్లి MS/ బిజినెస్/ 7L/ PA/ 30Y 5'5" లోపలుపుర్వజాత్ 15 పాదం Hyderబ్రిదమిన కుటుంబం సంప్రదించగలరు 9441780727 (A)

Reddy/ Australia - PR/ B.Tb/ NRI/ 31/ 5'8"/ 160L ★ USA/ H1/ 30/ 5'8"/ 220L ★ Sweeden/ 26/ 6/ 3L/M/ 10 Cr. ★ Cont.E.C.Reddy - Mar - Bussau - Hyd. - 9849321339. (A)

Reddy/ Business ★ MS/ 28/ 5'11" 50 Cr ★ 25/ 6/ 50 Cr. ★ 29/ 6/ 50 Cr. ★ 30/ 5'11" 200 Cr. ★ 30/ 6/ 50 Cr. ★ Cont.E.C.Reddy - Mar - Bussau - Hyd - 9347807015. (A)

Reddy/ MBBS/ PG ★ 27/ 5'11" 50 Cr ★ 30/ 5'11" 50 Cr. ★ 26/ 5'10" 20 Cr. ★ 27/ 6/ 20 Cr. ★ USA. 32/ 6 ★ 28/ 5'10" ★ 29/ 5'7" 30/ 6/ 50 Cr. ★ Cont. E.C.Reddy - Mar - Bussau - Hyd/ 9849321339. (A)

కమ్మ: 27, 6'1", IIT (KGP), MBA (IIM) (AHMD), 50 Cr ★ 30, 5'11", IIT (Chennai), MBA (IIM) (CAL), 50 Cr. ★ 27, 6'2", IIT (బంగ్లోర్), 50 Cr. ★ 91339 94567, స్వేచ్ఛ. (B)

కమ్మ 31, 5'11", MCH (మణిపాల్స్), 50 Cr. ★ 30, 5'11", IIM (మధ్యప్రదేశ్‌మాలా), 50 Cr. ★ 32, 5'10", IIM (మధ్యాలా), 20 Cr. ★ 35, 5'7", MD (పేడియాట్రిక్స్), 25 L/A, 50 Cr. ★ 98610 33567, స్వేచ్ఛ. (B)

కమ్మ (క్రైస్తవ) 27, 6'0", IIT (Bombay), 22 L/A, 50 Cr. ★ 32, 6'2", MCH (Indiqy), 20 Cr. ★ 32, 6'0", MCH (పుణ్యక జాలాలి), 20 Cr. ★ 35, 5'7", MD (పేడియాట్రిక్స్), 25 L/A, 50 Cr. ★ 98610 33567, స్వేచ్ఛ. (B)

పెళ్లిబ్రహ్మణ/ B.Tech, MBA/ C.Govt Asst మేనేజర్ (రిలయన్స్ బ్యాంక్)/ 78000/- PM/ 5'10" ఎత్తు/ 26 సంలు పదుకికి తగిన వదువు కావలెను. 8896612010 (A)

నాయి/ M.Tech, NITT/ C.Govt Jr. ఇంజినీర్ (ప్రైవ్)/ 12 Lakhs P.A/ 5'9" ఎత్తు/ 28 సంలు పదుకికి తగిన వదువు కావలెను. ✆9908209244 (A)

పద్మశాలి/ M.Tech, IITT/ C.Govt. ఎంట్రెన్స్ ఇంజినీర్ (ECIL)/ 12 Lakhs P.A/ 5'9" ఎత్తు/ 28 సంలు పదుకికి తగిన వదువు కావలెను. ✆ 9985395014 (A)

యాదవ/ B.Tech/ C.Govt బ్యాంక్ మేనేజర్ (రిలయన్స్ బ్యాంక్)/ 50,000/- PM/ 5'9" ఎత్తు/ 28 సంలు పదుకికి తగిన వదువు కావలెను. ✆ 9515756529 (A)

ముదిరాజు కాపు/ B.Tech, NIT/ Govt A.E (కన్ స్ట్రక్షన్)/ 80,000/- PM/ 5'9" ఎత్తు/ 28 సంలు పదుకికి తగిన వదువు కావలెను. ✆ 9912280929 (A)

Kamma 34/5'11" Fair, UK, P.R (Citizen) Well Settled Groom Seeks Below 30Y 5'5" Fair, Any Professional Degree Bride from Decent Family. No Agents, Direct Contact: 9701467799 (A)

గౌడ/ కట్టుపనక్షత్రేలు 27/ 5'10" B.Tech/ SWE/ Accenture 85,000/- PM ఆంధ్రమైన పెళ్లిపెట్టి పదుకికి తగిన వదువు కావలెను. ✆ 9246964555 (A)

కమ్మ 28 5'9" B.Tech St. SWE MNC 17 Lakhs P.A పెళ్లిపెట్టి పదుకికి సొంపైదాయక కుటుంబానికి చెందిన వదువు కావలెను. ✆ 9393891760 (A)

యాదవ (కట్టుపనక్షత్రేలు) 27/ 5'10" B.Tech/ SWE/ TCS 14 Lakhs P/A అంధమైన పెళ్లిపెట్టి పదుకికి తగిన వదువు కావలెను. ✆ 9246171703 (A)

Reddy/ MBBS/ PG ★ 27/ 5'11" 50 Cr ★ 30/ 5'11" 50 Cr. ★ 26/ 5'10" 20 Cr. ★ 27/ 6/ 20 Cr. ★ USA. 32/ 6 ★ 28/ 5'10" ★ 29/ 5'7" 30/ 6/ 50 Cr. ★ Cont. E.C.Reddy - Mar - Bussau - Hyd/ 9849321339. (A)

కమ్మ: 27, 6'1", IIT (KGP), MBA (IIM) (AHMD), 50 Cr ★ 30, 5'11", IIT (Chennai), MBA (IIM) (CAL), 50 Cr. ★ 27, 6'2", IIT (బంగ్లోర్), 50 Cr. ✆ 91339 94567, స్వేచ్ఛ. (B)

కమ్మ 31, 5'11", MCH (మణిపాల్స్), 50 Cr. ★ 30, 5'11", IIM (మధ్యప్రదేశ్‌మాలా), 50 Cr. ★ 32, 6'0", IIM (మధ్యాలా), 20 Cr. ★ 35, 5'7", MD (పేడియాట్రిక్స్), 25 L/A, 50 Cr. ✆ 98610 33567, స్వేచ్ఛ. (B)

కమ్మ (క్రైస్తవ) 27, 6'0", IIT (Bombay), 22 L/A, 50 Cr. ★ 32, 6'2", MCH (Indiqy), 20 Cr. ★ 32, 6'0", MCH (పుణ్యక జాలాలి), 20 Cr. ★ 35, 5'7", MD (పేడియాట్రిక్స్), 25 L/A, 50 Cr. ✆ 98610 33567, స్వేచ్ఛ. (B)

పెళ్లిబ్రహ్మణ/ B.Tech, MBA/ C.Govt Asst మేనేజర్ (రిలయన్స్ బ్యాంక్)/ 78000/- PM/ 5'10" ఎత్తు/ 26 సంలు పదుకికి తగిన వదువు కావలెను. 8896612010 (A)

నాయి/ M.Tech, NITT/ C.Govt. Jr. ఇంజినీర్ (ప్రైవ్)/ 12 Lakhs. P.A/ 5'9" ఎత్తు/ 28 సంలు పదుకికి తగిన వదువు కావలెను. ✆ 9908209244 (A)

పద్మశాలి/ M.Tech, IITT/ C.Govt. ఎంట్రెన్స్ ఇంజినీర్ (ECIL)/ 12 Lakhs. P.A/ 5'9" ఎత్తు/ 28 సంలు పదుకికి తగిన వదువు కావలెను. ✆ 9985395014 (A)

గమనిక

పెళ్లిపందిరి ప్రకటనలకు ప్రతి సృందినీచేయుండు తగిన రీతిలో క్రుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. వధువు/వరుడి పేరూ, వయస్సు, ఆదాయం గురించిన వివరాలకు సంబంధించి ప్రకటన దారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయింలతో మరియు మీరు చేసుకునే ఆర్థిక లావాదేవీలతో (వధువు/వరుడు పూర్తి వివరాల కోసం డబ్బు డిపాజిట్ చేయడం(ట్రాన్స్‌ఫర్ చేయడం వగైరా) ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధంలేదు. "భవిష్యత్‌లో కలగబోయే సంతానానికి ఎలాంటి జన్యుపరమైన వైకల్యాలు లేకుండా నివారించుకునేందుకు జీవిత భాగస్వామిని ఎంచుకునే ముందు ఆరోగ్యపరీక్ష చేయించవలసినదిగా కూడా సూచించడమైనది". పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.



వైశ్యపాత్రమ/ B.Tech, MBA/ C.Govt Asst మేనేజర్ (రిలయన్స్ బ్యాంక్)/ 78000/- PM/ 5'10" ఎత్తు/ 26 సంలు పదుకికి తగిన వదువు కావలెను. 8896612010 (A)

నాయి/ M.Tech, NITT/ C.Govt. Jr. ఇంజినీర్ (ప్రైవ్)/ 12 Lakhs. P.A/ 5'9" ఎత్తు/ 28 సంలు పదుకికి తగిన వదువు కావలెను. ✆ 9908209244 (A)

పద్మశాలి/ M.Tech, IITT/ C.Govt. ఎంట్రెన్స్ ఇంజినీర్ (ECIL)/ 12 Lakhs. P.A/ 5'9" ఎత్తు/ 28 సంలు పదుకికి తగిన వదువు కావలెను. ✆ 9985395014 (A)

నాయి/ బ్రాహ్మణ 36 ఎత్తు 5'8" ఆయిల్పేస్ రాజర్ 2nd, మాస్టర్స్ పెళ్లిపెట్టి పదుకికి తగిన వదువు కావలెను. కుటుంబం లేదు Con: W/o 9848568441 (A)

CNB/DIV/VBG/Govt.Job/ 5L PA 47Y/ 5' 5" గల వరునికి తగిన వదువు కావలెను. డెకెన్ 70131 15583 (N)

Mala Hindu 27 సం॥ M.Tech Andhra Bank Cashier Hei: 5'10" పదుకికి పెద్దైన డిగ్రీ వదువు కావలెను. వాట్సాప్ 3ం. 9493285326 (A)

కాపు లేట్ మాస్టర్లో 40Yrs పెళ్లిపెట్టి పదుకికి 1వ, 2వ సంబంధం గల వదువు కావలెను. ✆ 7032918043 (A)

వరుడు కావలెను

Reddy/ MBBS/ PG ★ 25/ 5'6" 30 Cr ★ 25/ 5'4" 10 Cr. ★ 29/ 5'7" 30 Cr ★ 23/ 5'3" 40 Cr ★ 23/ 5'7" 30 Cr ★ 25/ 5'3" 50 Cr ★ Cont.E.C.Reddy - Mar - Bussau - Hyd. Ph: 9849321339. (A)

Reddy/ B.Tb/ Tech - Family ★ 24/ 5'5" 50 Cr ★ 26/ 5'3" 50 Cr. ★ 26/ 5'5" 50 Cr ★ 24/ 5'6" 50 Cr. ★ 28/ 5'8" 50 Cr. ★ Cont.E.C.Reddy - Mar Bussau - Hyd. Ph: 9347807015. (A)

Reddy/ B.Tb IT BTS/ MS/ HI/ USA ★ 26/ 5'7" ★ 27/ 5'9" ★ 30/ 5'3" ★ 31/ 5'5" ★ 26/ 5'7" 30 Cr ★ Cont.E.C.Reddy - Mar - Bussau - B Hills - Hyd. Ph: 9849321339/ 9347807015. (A)

బ్రాహ్మణ/ 26/ B.Sc/ ★ 23/ B.Tech/ SWE/ 4L/ ★ 26/ MA/ Wkg/ 2.4L/ ★ 28/ B.Tech/ MS (US) $65L/ ★ 23/ B.Pharma/ 3L/ ★ 29/ MBA/ Wgno/ ★ 9494096081 (A)

మడిగోళ్ 28, 5'5", MD (Psychiatist), 40 Cr తగిన వదువుకు Doctors, Own Industry లేదా Preferable మడిగోళ్, మన్య, పెద్ద కాపు ఈ కులానికి చెందిన సుప్రదంగలరు. ✆ 96666 58789, RBM (B)

కమ్మ: 26, 5'5", MD (పీడియాట్రిక్స్), 50 Cr ★ 25, 5'7", MS (OBG), 25 Cr ★ 29, 5'4", MS (OBG), 30 Cr ★ 29, 5'8", MS (OBG), 35 Cr. ✆ 98480 79629, స్వేచ్ఛ. (B)

కమ్మ (క్రైస్తవ): 26, 5'8", MD (GM), 50 Cr ★ 29, 5'7", MS, 50 Cr ★ 28, 5'6", MS, 12 L/A, 25 cr ★ 32, 5'7", B.Tech, 50 Cr. ✆ 91339 94567, స్వేచ్ఛ. (B)

పద్మనాయక వెలమ: 35, 5'9", MS, 80L, 30 Cr. 05 లో MS, Doctors దయిన, Preferable పద్మనాయక వెలమ కమ్మ నరుడు పెద్ద ఈ మాట కలాలకు హత్తుకు సుప్రదంగలరు. ✆ 9963 2022, RBM (B)

Brahmin community only wanted groomal from Hindu Brahmin community age 27-32 with BE/B.Tech/M.Tech/MCA with 5-6 years IT experience and willing to settle in USA for their US born (citizen)daughter age 26 with B.S Biology, early marriage preffered, please contact Tel:+1-260-760-5282 (USA),9052781289(India) (E)

కమ్మ పిడి 30Y, B.Tech, 30 కోట్ల స్థిరాస్తి బిగి పేరేళ్ళ లేని ఒంటరి వదువుకు వరుడు కావలెను. (ఆస్తి కలి వదువు ప్రస్తుత లేదు) Send Photos Whats app 9030916643 (A)

రెడ్డి పిడి 30Yrs B.Tech 25 కోట్ల ప్రాపర్టి బిగి పిల్లలు లేని ఒంటరి వదువుకు వరుడు కావలెను. (ఆస్తి కలి వట్టేంపు లేదు) Send Photos Whats app 8121016556 (N)

పొదరి, కుల ఆస్తి పట్టేంపు లేదు H: 5.4, Fair 8 కోట్ల ప్రాపర్టి కల అందమైన వదువుకు (1వ, 2వ) వరుడు కావలెను. (W) : సం॥ 87900 93506 (N)

బ్రాహ్మణ/ 22/ 5'1"/ 8th ★ 25/ 5'2"/ 5th ★ 28/ 5'2"/ 10th. జిల్లాలు ఇచ్చుకోలేని పొరపాటు వచ్చుకున్నారు. పురోహితం అయినా OK. వాట్సప్: 8712244110. (A)

విశ్వబ్రాహ్మణ/ కమ్మ: 27/ 5'5" పెయింట్/ఇంజనీర్/ (ఉద్రత్ 4కి లేదో), సొంత ఇల్లు అందమైన వదువుకే వరుడు కావలెను. (1st & 2nd మార్క్ OK) Ph: 8897587969 (A)

కులవిత్తిపుట్టిలు, బ్రాహ్మణ/ 47Y/ 5'4" పెయింట్/ 2nd మార్క్/ PG/ Govt లేదంటే/ 70L PM. సొంత ఇల్లు వదువుకే వరుడు కావలెను. (ఇల్లరికం ఉంది) Ph: 7893744393 (A)

కాపు 23, 5'4" Fr B.Tech SWE Infosys, 30,000/- PM సొంపైదాయక కుటుంబానికి చెందిన వదువుకు తగిన వరుడు కావలెను. ✆ 9966158793 (A)

కమ్మ ఆస్తి వదువుపురాణికి దేశ, విదేశాలలో మంచి ఉద్యోగం గల B.Tech/ MBA వదువుకుకు వరుడు కావలెను. సంప్ర: 7724029999/ 7724039999 (A)

బ్రాహ్మణ/ 30/ 5'3"/ ఐటిలో ★ 34/ 5'3"/ 10th ★ 39/ 5'2"/ ఐటిలో చదువుకున్నవుకుకు వరుడు కావలెను. ఆస్తి శాలలు ప్రత్యేకం. వాట్సప్: ✆ 8374994855 (A)

పద్మ పెళ్ళి 28/ ఐకు ప్రస్తిత్రేలు/ 39/ 5'4" ట్రాన్స్‌పోర్ట్ ఫ్లీట్ ఓనర్/ 2L P.M/ ఓనర్ పిల్ల/ 13 ఏ ప్రాపర్టీ/ 30 ఏ మార్కెటింగ్ గల అందమైన వదువుకు వరుడు కావలెను ✆ 9010181127 (A)

పొదరి/ లేటు మాస్టర్లో/ 28y/ 5'4" "GAMCA" Govt.జాబ్ 10 కోట్ల ప్రాపర్టిగల అందమైన వదువుకు కులవిత్తిపుట్టిలే వరుడు కావలెను. ✆ 9121540854 (A)

కాపు (కులవిత్తిపుట్టిలు లేదు) 24/ 5'5" B.Tech/ SWE/ Accenture 40,000/-PM అందమైన పెళ్లిపెట్టి పదువుకు B.M.Tech/ MBA/ MCA/ PG వదువు కావలెను. ✆ 8246191907 (A)

బ్రాహ్మణ 1988/ 5'5" ఫ్యవుదు నక్షత్ర, భరద్వాజ గోత్రం BA వదువుకు తగిన వదువు కావలెను. ఏ శాఖ అయినా OK. పురోహితుడు అయినా OK. ✆ 9515731663 (A)

రెండువేళ్లి – CNB, బలిజ, 27, 5'5", ఫైలట్, M.Tech, SWE, 1 Cro. pro, వదువుకుకి వరుడు కావలెను. 0877 2230289, 76610 24447 (D)

80 మార్కు 23, 5'5" Fair B.Tech (NIT) FCI Officer (C.Govt) 40,000/- P/M అందమైన పెళ్లిపెట్టి పదువుకే వరుడు కావలెను. ✆ 9948006247 (A)

కుల, ఆస్తి ప్రస్తిత్రేలు. లావు, పిడి, 28, 5'9", ఫుల్ పెయింట్, MBA, సహచర్ మాస్టర్లో, 2 సంలు పాపు, 20 కోట్ల ఆస్తి గల అందమైన వదువుకు 1వ, 2వ వదువు కావలెను. ✆ 7730958051 (A)

కమ్మ ప్రతిశ్రేలు, 1 to 50 Cr ఫైన, 24 to 39, B.Tech, MS, MBA,PG డిగ్రీ, అందమైన అస్తి గల NRI/ USA వదువుకు వరుడు కావలెను. శాదుడు: 9849413031

కాపు, 39Y, (పిల్లలు పుట్టే అవకాశం లేదు) వదువుకు 2nd పెళ్ళి పిల్లలు గల పెల్ సెటిల్డ్ Any, FC/BC వరుడు కావలెను. 9666405928

బ్రాహ్మణ్య, 26, 5'4", డిగ్రీ/ 28, 5'4", అందమైన వదువుకు వరుడు కావలెను/ పురోహితుడు/ జాబ్, బిజినెస్, B.Tech, Ph: 8978691424/ 040-40035518

కుల ప్రసక్తిలేదు, రాజులు, 24, V/Fair, 5'4", B.Tech 15 ఎకరాల కొబ్బరితోట, ఒకే కూతురు, 28 కోట్ల ఆస్తి గల అందమైన వదువుకు వరుడు కావలెను. Ph: 9705687588

కమ్మ/ 21y/ 5'.8"/ Fair/ B.Tech/ 10 Cr. ఆస్తి వదువుకు 6/ 26-27y, USలో MS H1B ఖళ్లి, ప్రాపర్టి ఉన్న కమ్మ వరుడు కావలెను. ✆ 85228 03333. (G)

కమ్మ కులవిత్తిపుట్టిలు/ 58Y, 5'.3"/ MHO (VRS) పిడి/ విధ్యుత్ సెటిల్డ్ ఎమిరాట్/ సొంత ఇల్ల/ పొలాలు ఉన్న మహిళకు వరుడు కావలెను. ✆ 7997216075. (C)

కాపు/ కొమ్ము నాయి/ 45Y/ 5'.2"/ MBBS, MD/ ఫెమిలీ & సెల్ప్ Dpt. ఎస్టేషన్ లీగల్ ప్రైవేట్/ సోల్జర్/ సొంత హాస్పిటల్ ఉన్న మహిళకు వరుడు కావలెను. ✆ 7997216075. (C)

నాయిబ్రాహ్మణ అమ్మాయి M.Sc/ Agri.C.Govt. అగ్రికల్చర్ Dept Officer 40,000/- 5'4" ఎత్తు 25 సంలు అందమైన వదువుకు వరుడు కావలెను. ✆ 7286966723 (A)

32 సంలు డైవర్స్డ్ 7 సంలు అబ్బాయి కలదు. Intermediate 15000/- Salary Any Caste in Hindu Hyd. ✆ 9885868308 (A)

హిందు, మాల 30 సంలు 5'4" ఫైలట్ M.Tech ఎక్కిన కుమార్తె బాగా స్థిరపడిన ఫైలట్‌లో సెటిల్ అయిన వదువుకు పెళ్లిపెట్టి పదుకు కావలెను. ✆ 9440389235. (C)

మాల (SC) Free మాలమహానాడు ఆధ్వర్యంలో వివాహ సంబంధాలు సెటిల్‌మెంట్‌కి కొరకు సంప్రదిం 90109 22444/ 75694 60054.

36 సం॥ సెకెండ్ మ్యారేజ్ వదువుకు 40 సం॥ పెళ్లిపెట్టి పదుకు కావలెను పోటో బయోడేటాతో సంప్రదించగలరు Whats App No: 7032827141 (A)

పెద్ద (క్రైస్తవ) 34/ 5', B.Tech/ Software Engineer, Hyd. 3 కోట్ల ఆస్తిగల వదువుకుకు పెళ్లిపెట్టి పదుకు కావలెను. ✆ 9505551788 (A)

కొడి 2nd: 40/ 5'4"/ M.Sc/ USA/ ట్రేడర్స్ ★ 33/ 5'7"/ B.LIT/ Hyd ★ 35/ 5'5"/ MBA/ MNC/ Hyd ఆస్తులుకుకు తగిన సంబంధములు కావలెను సంప్రదించండి "ఈనాడు" Hyd. 8790660309 (A)

★ ★ ★

వివాహ వేదిక

2D సంలు అనుబంధం కల్గిన బ్రాహ్మణ వివాహ వేదిక శ్రీ సత్యసాయి వివాహవేదిక 9849414098, 040-66317515, satyasaivivahavedika.com (A)

P.Supriyareddy, Rich Reddy Boys & Girls India & Abroad Matches, All EMP/ Govt/ Pvt/ SWE/ Doc's/ Business/ Divorcees from all Regions. Contact: Srinagar Colony, Hyd. Ph: 040-23544820, 23545762, Email: pallelisupriyasreddy@gmail.com (A)

ఆసక్తి 4 అబిదారం కలదుకి. కాపు వదువుకుకు వివాహ పరిచయవేదిక. పోటో & బయోడేటాతో USA డాక్టర్స్, సాఫ్ట్‌వేర్ ఆస్తి కలదులు. ✆ 81252 09688. (B)

వైశ్యబ్రాహ్మణ పెళ్లి సంబంధాల ప్రత్యేక వివాహ వేదిక గుంటూరు బ్రహ్మచారి, బిజినెస్ డిపాంట్ రేటు. ✆ 0863-2261898, 94911 25725 (I)

మాల, మాదిగ IAS, IPS, IRTS, MBBS, MD, MS, USA, Govt JOBS, SWE 78930 13266/ 99666 21170 (N)

పద్మశాలి వధువు వరుల సంబంధాలకై సంప్రదించండి For Quick Marriage ★ Shyam ✆ 9000487865/ Blue Trend Matrimonial (P) Ltd (A)

కాపు వధువు వరుల సంబంధాలకై సంప్రదిం For Quick Marriage ★ Suresh ✆ 7702272594/ Blue Trend Matrimonial (P) Ltd (A)

బ్రాహ్మణ వధువు, వరుల సంబంధాలకై సంప్రదించండి. S.N.శర్మ Hyd. ✆ 9246600342, 8019207503. bratmininformation.matri@gmail.com (A)

ఎల్డి Govt ఎస్టేషన్ ★ సెకండ్స్ కొరకు ఆస్తి మతాలు కులాల 1వ, 2వ లేదో/ పిడి/ ప్రైవేట్ వివాహాలు & Govt ఎస్టేషన్ సంబంధాలు కలవు వివిధస్థ సెటిల్డ్ ✆ 7798313625 (A)

ఉచిత వధువరులకై అన్ని కులాల వారు. డా. జి.సాంబ సోషల్ సర్వీస్ సెంటరుకు నెం॥ 1-4-238 కిరి తట్టీ మస్జిదుకు దగ్గర్. ✆ 9849061055, 6281511425 (A)

కొడి మ్యారేజ్ బ్యూరో Hyd. 15 సంలు అనుబంధం. (Only for Goods) ఇంజినీర్స్/ డాక్టర్స్/ NRI/ బిజినెస్ 1వ, 2వ పెళ్లి సంబంధ. ✆ 7036801052 (A)

సంగమ్మత/ బిన్న/ గుండ్ల పెళ్లి సంబంధాలు సంప్రదిం ప్రకాశం గారు 9866049030 మరియు కొండాపూర్ 7674965427 మరియు 6281439710 (A)

★ ★ ★

కమ్మ పిడి వధువుకు వరుడు సంబంధాలకై సంప్రదిం For Quick Marriage ★ Sri Ram ✆ 9000487865/ Blue Trend Matrimonial (P) Ltd (A)

కాపు వధువు వరుల సంబంధాలకై సంప్రదిం For Quick Marriage ★ Suresh ✆ 7702272594/ Blue Trend Matrimonial (P) Ltd (A)

బ్రాహ్మణ వధువు, వరుల సంబంధాలకై సంప్రదించండి. S.N.శర్మ Hyd. ✆ 9246600342, 8019207503. bratminiinformation.matri@gmail.com (A)

ఎల్డి Govt ఎస్టేషన్ ★ సెకండ్స్ కొరకు ఆస్తి మతాలు కులాల 1వ, 2వ లేదో/ పిడి/ ప్రైవేట్ వివాహాలు & Govt ఎస్టేషన్ సంబంధాలు కలవు ఎటిసెర్స్ సెటిల్డ్ ✆ 7798313625 (A)

కేవలం యాదవ/కుర్మ వివాహ సంబంధాలకై గోకుల్ మ్యారేజెస్, పద్మశాలీనగర్ www.gokulmarriage.com; Hyd: 9440831748, Gunt: 9440759945, VSP: 9441735157 (A)

కులవిత్తిపుట్టిలేనివారికి, ఆస్తి కులాల 1వ/ 2వ లేదో/ పెళ్లి/ పిడి/ బిజినెస్/ ఇంజనీర్/ డాక్టర్/ NRI/ బిజినెస్ 1వ, 2వ పెళ్లి సంబంధ. ✆ 7036801052 (A)

గౌడ మ్యారేజ్ బ్యూరో Hyd. 15 సంలు అనుబంధం. (Only for Goods) ఇంజినీర్స్/ డాక్టర్/ NRI/ బిజినెస్ 1వ, 2వ పెళ్లి సంబంధ. ✆ 7036801052 (A)

సంగమ్మత/ బిన్న/ గుండ్ల పెళ్లి సంబంధాలు సంప్రదిం ప్రకాశం గారు 9866049030 మరియు కొండాపూర్ 7674965427 మరియు 6281439710 (A)

★ ★ ★

నిలబడే నిశ్చింతగా పంటకు ఎరువు

మొక్కజొన్న, వేసవిపు పంటకు పైపాటూగా ఎరువు పోసే సమయమిది. వెదజల్లే పద్ధతిలో కాకుండా దంటుకు యూరియా వేయాల్సి ఉంటుంది. మొగిలో పడకుండా మొక్క అడుగు భాగంలో మందు వేయాలంటే నడుమంతా వంచాలి. దీనికి ఇద్దరి నుంచి ముగ్గురు కూలీలు అవసరం. ఇలాంటి సమస్యల నుంచి బయటపడేందుకు నిజామాబాద్ జిల్లా నందిపేట మండలం వెల్మల్ గ్రామానికి చెందిన మట్ట పురుషోత్తం అనే యువరైతు తన ఆలోచనతో కొత్త పరికరానికి రూపకల్పన చేశారు. రెండున్నర అడుగుల పొడవులో పీవీసీ పైపు ఏర్పాటు చేసి కింద 'వి' ఆకారంలో రంధ్రం చేసి పై నుంచి రబ్బరు సొయింతో ఎరువు వేసేలా దీన్ని తయారు చేశారు. ఇందుకు రూ. 300 ఖర్చు వుతుందని పురుషోత్తం 'న్యూస్‌టుడే'కు వివరించారు. మొక్క వేరు భాగంలో ఎరువు పడాలంటే నడుం వంచకుండానే నిటారుగా నిల్చొని పోయవచ్చని తెలిపారు. ఒకరే పొలమంతా ఎరువు వేయవచ్చని పేర్కొన్నారు.

- న్యూస్‌టుడే, వెల్మల్

పంచాయతీ పరిషత్ దక్షిణాది సమన్వయకర్తగా నాగుబండి

ఈనాడు, హైదరాబాద్: అఖిల భారత పంచాయతీ పరిషత్ దక్షిణాది రాష్ట్రాల సమన్వయకర్తగా తెలంగాణకు చెందిన నాగుబండి సత్యనారాయణ నియమితులయ్యారు. పంచాయతీరాజ్ సంస్థల బలోపేతం కోసం జాతీయ స్థాయిలో ఏర్పాటైన స్వచ్ఛంద సేవా సంస్థ ఇది. సంస్థ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు ఆశోక్‌చౌహాన్, తమను నియమిస్తూ ఉత్తర్వులు ఇచ్చినట్టు సత్యనారాయణ కు ప్రకటనలో తెలిపారు.

'భగీరథ' నీటితో చెరువు నిండింది

- ట్యాంకులు లేక వృథాగా పోతున్న వైనం

కౌటాల - న్యూస్‌టుడే

వర్షాలు లేవు. వరదలు రాలేదు. అయినా కుమురం భీం జిల్లాలోని కౌటా

మనసును తాకే కథలతో... మనీనిచ్చే సినిమాలు తీయడం ఆయనకు స్క్రిప్ట్‌తో పెట్టిన విద్య. అందుకే ఆయనను దిల్ రాజు అనడం కంటే... దిల్ దిమాక్ రాజు అంటే బాగుంటుంది. ఆయన జడ్జిమెంట్‌కు తిరుగుండదని సినీ పరిశ్రమ భావించే నిర్మాత, పంపిణీదారు. వంతులేసుకొని పదికిలోమీటర్లు సైకిల్ తొక్కుకుంటూ సినిమా చూసిన రోజుల నుంచి... పరిశ్రమలో 20ఏళ్ల ప్రస్థానం గురించి 'హాయ్'తో ఎన్నో విషయాలు పంచుకున్నారు.



దిల్.. దిమాక్.. రాజు

ఆ మాటిచ్చే సినిమాల్లోకి వచ్చా

● మీ దగ్గర ఉన్నన్ని కథలు ఎవరి దగ్గరా లేవని చెబుతుంటారు. అన్ని కథలున్నాయా?

ప్రస్తుతం 12 కథలకు సంబంధించిన పనులు జరుగుతున్నాయి. ఎవరైనా వచ్చి కథ చెబితే, అందులో చిన్న పాయింట్ నచ్చినా, దాన్ని పట్టుకుని మరో కొత్త కథ రాయిస్తుంటాను. నవతరం దర్శకులతో పనిచేయడం నాకు చాలా ఇష్టం. వాళ్లు ఓపిగ్గా కూర్చుని కథలు రాస్తారు. మధ్యమధ్యలో నేనూ వాళ్లతో కూర్చుని, నా ఆలోచనల్ని పంచుకుంటుంటాను. ఒక్కో కథకు యేడాది నుంచి రెండేళ్ల సమయం పట్టొచ్చు. ఒక్కోసారి కథ పూర్తయ్యాక.. అలాంటి ఆలోచనతో మరో సినిమా వచ్చేయొచ్చు. లేదంటే... ఆ కథపై మనకున్న ఇష్టం తగ్గిపోవొచ్చు. అలాంటి కథలు చాలానే వస్తున పెట్టేశాం.

● ఇక సినిమాలు వద్దు.. వెనక్కి వెళ్లిపోదాం అని ఇప్పుడైనా అనుకున్నారా?

96లో అలాంటి పరిస్థితి వచ్చింది. 'ప్రియమైన శ్రీవారు', సౌందర్య నటించిన 'అరుంధతి' సినిమాలు కొని నష్టపోయాను. తిరిగి ఊరెళ్లిపోయా. దిల్ ఫండ్ మొదలెట్టా. ఆ సమయంలో కాస్ట్యూమ్స్ కృష్ణగారు కలిశారు. కన్నడలో 'అనురాగ సంగమం' అనే సినిమా హిట్టయ్యింది. మీరు కొంటానంటే దాన్ని తెలుగులో రీమేక్ చేస్తాం' అన్నారు. కోడి రామకృష్ణ దర్శకత్వంలో "పెళ్లిపందిరి' పేరుతో రీమేక్ చేశారు. చాలా పెద్ద హిట్టయ్యింది. నేను పోగొట్టుకున్న డబ్బులన్నీ సంపాదించిపెట్టింది. ఆ తరవాత 'తొలిప్రేమ' కొన్నాను. ఆ సినిమాతో స్థిరపడిపోయాను. 1999లో సొంత ఆఫీసు పెట్టా. 'ఒకే ఒక్కడు' నా తొలి సినిమా. 'నువ్వు వస్తానని', 'సతీ' ఇలా పంపిణీదారుడిగా సోలోగా చేసిన మూడు సినిమాలూ బాగా ఆడాయి. ఆ విజయాలు నా ప్రయాణానికి బాటలు వేశాయి.

● మా పిల్లోడిని హీరోని చేయండి, మావాడ్ని దర్శకుడ్ని చేయండి అంటూ మీ దగ్గరకు చాలా మంది వస్తుంటారు కదా! వాళ్లందరికీ ఎలా సర్దిచెబుతుంటారు?

మా కుటుంబ సభ్యులు చాలామంది సినిమాల్లోకి వస్తామంటారు. హీరో అవ్వాలని చాలామంది వచ్చారు. వాళ్లందరినీ కూర్చోబెట్టి వాస్తవ పరిస్థితుల్ని వివరించడానికి ప్రయత్నిస్తా. ఇప్పటి వరకూ హీరోగా ఎదిగి, విజయాలు సాధించినవాళ్లు ఎంత కష్టపడ్డారో, ఎదగలేని వాళ్లు ఎన్ని ఇబ్బందులు పడ్డారో పూసగుచ్చినట్టు చెబుతా. చాలామంది అర్థం చేసుకుంటారు. ఇంకొంతమంది మొండిగా హీరోలైపోయి, సినిమాలు మొదలెట్టి చేతులు కాల్చుకున్నారు. దర్శకత్వం ఆలోచనతో వచ్చినవాళ్లకూ ఇదే మాట.

● చిన్నప్పుడు ఎలాంటి సినిమాల్ని ఎక్కువగా చూసేవారు?

చిన్నప్పుడు చూసిన సినిమాలేం పెద్దగా గుర్తు లేదు. హైదరాబాద్ వచ్చాకే.. సినిమాలపై అవగాహన పెరిగింది. మా ఊరు నుంచి నిజామాబాద్ వెళ్లి సినిమా చూడాల్సివచ్చేది. నేనూ, శిరీష్ ఒకే సైకిల్‌పై పద కిలోమీటర్లు వెళ్లేవాళ్లం. 'వెళ్లేటప్పుడు నేను తొక్కుతా.. వచ్చేటప్పుడు నువ్వు తొక్కు' అని వంతులు వేసుకునేవాళ్లం. అప్పట్లో 'సినిమాకి వెళ్తున్నాం' అంటే ఇంట్లో డబ్బులు ఇచ్చేవాళ్ల కాదు. నేల టికెట్టు రూపాయి. ఇంట్రవెల్‌లో సమోసా, సైకిల్ స్టాండ్‌కి అర్థ రూపాయి... ఉంటే సరిపోయేది.

● సొంతూరి ప్రస్తావన వచ్చినప్పుడల్లా.. మీకేం గుర్తొస్తుంటుంది?

నా బాల్యం బాగా గుర్తొస్తుంది. చిన్నప్పుడు ఆడిన ఆటలు, వేసిన వేషాలూ గుర్తొస్తాయి. నిజానికి అప్పటికంటే ఇప్పుడే నా సొంతూరుతో ఎక్కువ అనుబంధం ఏర్పడింది. అక్కడ వేంకటేశ్వరస్వామి ఆలయం నిర్మించాను. వెళ్లినప్పుడు స్నేహితులు పలకరిస్తూనే ఉంటారు.

● వేంకటేశ్వరస్వామిపై భక్తి ఎప్పటి నుంచి?

పద్నాలుగేళ్లకే డబ్బులు సంపాదించాలన్న కోరిక పెరిగింది. అదే ధ్యేయంగా మారింది. ఓసారి కొంత డబ్బులు సంపాదించాక... తిరుపతి వెళ్లా. అప్పటి నుంచీ అనుబంధం మొదలైంది. ఏ నిర్ణయం తీసుకున్నా తిరుపతి వెళ్లడం ఓ అలవాటుగా మార్చుకున్నా. ఇంట్లో వాళ్లందరూ స్వామి భక్తులే. అందుకే మా సంస్థకూ ఆయన పేరే పెట్టా.

● భాగస్వాములు, స్నేహితులైనటువంటి శిరీష్, లక్ష్మణ్ మీకు చేదోడు వాదోడుగా ఉంటారు. మీ మధ్య ఎప్పుడూ గొడవలు రావేమో?

వాళ్లు నా పాయింట్ ఆఫ్ వ్యూ నుంచే ఆలోచిస్తుంటారు. ఓ కథ ఎంచుకుని, దాన్ని ఫైనల్ చేశాకే... వాళ్ల దగ్గరకు తీసుకెళ్తా. తమ అభిప్రాయాల్ని నిర్మొహమాటంగా చెబుతారు. వాళ్ల నిర్ణయాల్ని, ఆలోచనల్ని గౌరవిస్తాను. చివరి నిర్ణయం మాత్రం నాదే. నా నిర్ణయాలకు వాళ్లెప్పుడూ అడ్డు చెప్పలేదు.

● నటించాలని ఎప్పుడూ అనుకోలేదా?

కాలేజీలో ఇంకాస్త అందంగా ఉండేవాడ్ని. స్నేహితులంతా 'హీరోగా ప్రయత్నించొచ్చు కదా' అనేవారు. నేను సీరియస్‌గా తీసుకోలేదు. సినిమా అనేది ఎదగడానికి ఉపయోగపడే రంగమని ఆ రోజుల్లో నేనంతగా నమ్మేవాడ్ని కాదు. 25 ఏళ్లొచ్చాకే సినిమాకి కనెక్టయ్యా. సినిమాలపై ప్రేమ పెంచుకున్నా. డబ్బులు సంపాదించడానికి ఇదో మార్గమని అనిపించింది.

● అంతకు ముందు ఆటో మొబైల్ వ్యాపారం చేసేవారు కదా? ఆ రంగంలోనూ మీరు హీరోనా?

ఆ రంగంలోనూ బాగానే సంపాదించా. దాదాపు తొమ్మిదేళ్లు ఆ వ్యాపారంలో ఉన్నాను. రోజూ ఒకే పని కాదనం వల్ల విసుగొచ్చింది. ఆ తరవాతే సినిమాలవైపు దృష్టి పెట్టాను. ఇప్పుడక్కడ వచ్చిన కొత్తలో కొన్ని షోరూంలు వచ్చాయి. 'తొమ్మిదేళ్లు ఆటోమొబైల్ రంగంలో విజయవంతంగా ఉన్నాను. ఇప్పుడ ఉండలేనా?' అంటూ కనీసం పనిచేయడం మొదలెట్టాను. ఓ విధంగా సినిమాల్లో నా విజయానికి స్ఫూర్తి ఆటో మొబైల్ రంగమే. అందుకే ఆ వ్యాపారాన్ని ఇప్పటికీ వదల్లేదు. ఆ బిజినెస్ మా సోదరులు చూసుకుంటున్నారు.

● చదువు ఎలా సాగేది?

చదువు పెద్దగా అబ్బలేదు. ఓ విధంగా చెప్పాలంటే ఫూల్ స్టూడెంటేనే. సీఆరీసీ గ్రూపు తీసుకుని.. ఓ యేడాది చదివి వదిలేశా. మా పిల్లల్నీ చదువు విషయంలో ఒత్తిడి చేయలేదు. నాకు ఓ అమ్మాయి. ఎనిమిదో తరగతి వరకూ తనకు మార్కులు చాలా తక్కువ వచ్చేవి. 'ఇది అస్సలు చదవడం లేదు' అంటూ మా ఆవిడ గోల పెట్టేది. 'నేనేమైనా చదివానేంటి? తనపై ఒత్తిడి తీసుకురాకు' అని చెప్పేవాడ్ని. అనూహ్యంగా తొమ్మిదో తరగతి నుంచి మా అమ్మాయికి చదువుపై ఆసక్తి పెరిగింది. ఆ తరవాత ఎంబీఏ చేసింది. చదువు విషయంలో పిల్లలపై ఒత్తిడి తీసుకురాకూడదు.

● ఇంటికెళ్తే అందరూ ఉంటారు. మీ శ్రీమతి తప్ప. ఆ లోటు ఇప్పటికీ కనిపిస్తుందా?

ఆ జ్ఞాపకాల నుంచి బయటపడిన్నట్టే ఉంటాను. బయటపడలేను. ఆ బాధ ఇప్పటికీ ఉంది. అది నా ఒక్కడికే తెలుస్తుంది. తను దేనికీ ఎప్పుడూ అడ్డు చెప్పలేదు. 'అస్తమానం సినిమాలే కాదు.. మాక్కూడా కొంచెం సమయం ఇవ్వండి' అని అంటుండేది. నేనూ వీలైనంత సమయం కేటాయించేవాడ్ని. హాలీడేస్‌కి టూర్ ప్లాన్ చేసేవాళ్లం. 'ఏదింటికి సినిమాకి వెళ్లాం.. రెడీగా ఉండండి' అని చెప్పి, మర్నిపోయిన సందర్భాలు ఉన్నాయి. 'మీరు అట్నుంచి అటు ధియేటర్‌కి వచ్చేయండి..' అని ఫోన్లో పురమాయించేవాడ్ని. తను అడిగినంత సమయం ఇవ్వలేకపోయా అన్న బాధ ఇప్పటికీ ఉంది.

● మీ మనవడితో బాగా అడుకుంటున్నారా?

ఇప్పుడు బ్రైమ్ అంతా వాడితోనే. వాడుంటే ఓ ఎనర్జీ వచ్చేస్తుంది. 'మిస్టర్ మజ్నూ'లోనూ నటించాడు. దర్శకుడు వెంకీ అట్లూరి నాకు బాగా తెలుసు. మా అమ్మాయి పెళ్లి వీడియో తనే తీశాడు. 'మిస్టర్ మజ్నూ' స్క్రిప్టు రాసుకుంటున్నప్పుడే 'మీ మనవడు నాకు కావాలి' అని అడిగాడు. లండన్ లో షూటింగ్ అంటే.. మహర్షి షూటింగ్ వదిలేసి మనవడి కోసం లండన్ వెళ్లాను.

– మహమ్మద్ అన్వర్
ఫొటో : వసంత్

● పంపిణీదారుడిగా, నిర్మాతగా చిత్రసీమలో ఇరవై ఏళ్ల అనుభవం సంపాదించుకున్నారు. సినిమాకి సంబంధించిన లాభాల్కులు, మ్యాజిక్కులు అన్నీ అర్థమైనట్టేనా?

కొంచెం కొంచెం అర్థమైనట్టే. అనుభవమే అన్నీ నేర్పుతుంది. ఒక్కోసారి అనుకున్న ఫలితం రావొచ్చు. కొన్నిసార్లు రాకపోవచ్చు. ఇంకొన్నిసార్లు మనం అనుకున్న దానికంటే సినిమా బాగా ఆడొచ్చు. ప్రతీ సినిమా ఓ పాఠం లాంటిదే. చిత్రసీమలో ఇది వరకు ప్రతీ ఏడేళ్లకు ఓసారి ట్రెండ్ మారేది. ఇప్పుడు అలా కాదు. యేడాదికి ఒకసారి మారిపోతోంది.

● 'దిల్‌రాజు జడ్జిమెంట్‌కి తిరుగుండదు' అని పరిశ్రమలో అందరూ చెబుతుంటారు. అది మీకెలా సాధ్యమైంది?

పంపిణీ రంగం నుంచి వచ్చి, నిర్మాతని అవ్వడం బాగా కలిసొచ్చింది. ప్రతీ సినిమానీ నేను రెండు మూడు సార్లు చూస్తుంటా. డబ్బులు పెట్టినకు కదా, నా డబ్బులు వస్తాయా రావా' అనే కోణంలో ఓసారి సినిమా చూస్తా. ఆ సినిమా విడుదలయ్యాక.. 'నాకు నచ్చింది ప్రేక్షకులకు నచ్చుతుందా? లేదా' అనేది తెలుసుకోవడానికి మరోసారి చూస్తా. ఓ సాధారణ ప్రేక్షకుడిలా మూడోసారి సినిమా చూస్తా. కథ వింటున్నప్పుడు, స్క్రిప్టు దశలో ఉన్నప్పుడు ప్రేక్షకుడిలానే ఆలోచిస్తాను. అక్కడ నాలోని నిర్మాత బయటకు వస్తే లెక్కలు మొదలై, నా అభిరుచి మరుగున పడిపోతుంది.

● ఈ రంగంలో క్లిష్ట పరిస్థితులు ఎదుర్కొన్నారా?

చాలాసార్లు. మృగరాజు, దేవీపుత్రుడు సినిమాలు కొనాలని చాలా ఆశపడ్డాను. దేవీపుత్రుడుకి అడ్వాన్సూ ఇచ్చాను. మాకంటే డబ్బులు ఎక్కువ ఆఫర్ చేశారని, మరొకరికి ఆ సినిమా అమ్మారు. నేను కట్టిన మొత్తానికి వడ్డీ తీసుకుని బయటకు వచ్చేశాను. మృగరాజు చివరి నిమిషాల్లో డ్రాప్ అయ్యాను. ఆ రెండు సినిమాలు కొనుంటే.. పరిస్థితి ఎలా ఉండేదో అని ఆలోచించుకుంటే ఇప్పటికీ వణుకు వస్తుంటుంది. నిర్మాతగా ఇంత భయంకరమైన పరిస్థితులు రాలేదు.

● ఈ సినిమా ఎందుకు తీశానా? అని బాధపడిన సందర్భాలున్నాయా?

'మరోచరిత్ర' విషయంలో బాధపడ్డాను. అది చేయాల్సిన సినిమా కాదు. మా కజిన్ నిరంజన్ రెడ్డి కోసం చేసిన సినిమా అది. రూ.5 కోట్లతో తీయాలనుకున్నాం. వివిధ సమస్యలతో బడ్జెట్ డబుల్ అయ్యింది. ఓ క్లాసిక్ సినిమాని ముట్టుకోకూడదన్న పాఠం నిలువ పది కోట్లన్నమాట.. (నవ్వుతూ). 'రామయ్య వస్తావయ్యా' బాగా నిరాశ పరిచింది.

● మీకంటే డబ్బు బాగా ఉన్నవాళ్లు, కార్పొరేట్ సంస్థలూ సినిమాలు తీశాయి. వాళ్లెందుకు నిలదొక్కుకోలేకపోయారు?

సినిమా అనేది అలరించి, పెట్టుబడుల సంగమం. నేను ఇంట్లో కూర్చుని... ఎవరి చేతుల్లోనో డబ్బుపెట్టి 'సినిమా తీయండి' అంటే కుదరదు. మన డబ్బుతో, మన అభిరుచితో, మన చేతులతో మనమే సినిమా తీయాలి. చాలా మంది 'ఒక్క సినిమా చేస్తే చాలు.. నిర్మాతగా నా పేరు చూసుకుంటే చాలు' అనుకుని ఈ రంగంలోకి అడుగుపెడుతుంటారు. వాళ్లకు సినిమా అంటే సరైన అవగాహన ఉండదు. దీంతో ఇబ్బందులు తప్పవు.

● మీ సినిమాలు ఎందుకు ఆడుతున్నాయి? మీ దగ్గర ఏదో మ్యాజిక్ ఉందా?

ఏ సినిమా ఆడుతుందో ఎవరికీ తెలియదు. ఒక్కోసారి అనుకున్న ఫలితం రావొచ్చు. కొన్నిసార్లు రాకపోవచ్చు. ఇంకొన్నిసార్లు మనం అనుకున్న దానికంటే సినిమా బాగా ఆడొచ్చు. ప్రతీ సినిమా ఓ పాఠం లాంటిదే. చిత్రసీమలో ఇది వరకు ప్రతీ ఏడేళ్లకు ఓసారి ట్రెండ్ మారేది. ఇప్పుడు అలా కాదు. యేడాదికి ఒకసారి మారిపోతోంది.

● మీ సినిమా ఎందుకు ఆడుతుందో మీకు తెలుసా? మీ దగ్గర ఏదో మ్యాజిక్ ఉందా?

ఏ సినిమా ఆడుతుందో ఎవరికీ తెలియదు. ఒక్కోసారి అనుకున్న ఫలితం రావొచ్చు. కొన్నిసార్లు రాకపోవచ్చు. ఇంకొన్నిసార్లు మనం అనుకున్న దానికంటే సినిమా బాగా ఆడొచ్చు. ప్రతీ సినిమా ఓ పాఠం లాంటిదే. చిత్రసీమలో ఇది వరకు ప్రతీ ఏడేళ్లకు ఓసారి ట్రెండ్ మారేది. ఇప్పుడు అలా కాదు. యేడాదికి ఒకసారి మారిపోతోంది.

● 'దిల్‌రాజు జడ్జిమెంట్‌కి తిరుగుండదు' అని పరిశ్రమలో అందరూ చెబుతుంటారు. అది మీకెలా సాధ్యమైంది?

పంపిణీ రంగం నుంచి వచ్చి, నిర్మాతని అవ్వడం బాగా కలిసొచ్చింది. ప్రతీ సినిమానీ నేను రెండు మూడు సార్లు చూస్తుంటా. డబ్బులు పెట్టినకు కదా, నా డబ్బులు వస్తాయా రావా' అనే కోణంలో ఓసారి సినిమా చూస్తా. ఆ సినిమా విడుదలయ్యాక.. 'నాకు నచ్చింది ప్రేక్షకులకు నచ్చుతుందా? లేదా' అనేది తెలుసుకోవడానికి మరోసారి చూస్తా. ఓ సాధారణ ప్రేక్షకుడిలా మూడోసారి సినిమా చూస్తా. కథ వింటున్నప్పుడు, స్క్రిప్టు దశలో ఉన్నప్పుడు ప్రేక్షకుడిలానే ఆలోచిస్తాను. అక్కడ నాలోని నిర్మాత బయటకు వస్తే లెక్కలు మొదలై, నా అభిరుచి మరుగున పడిపోతుంది.

● ఈ రంగంలో క్లిష్ట పరిస్థితులు ఎదుర్కొన్నారా?

చాలాసార్లు. మృగరాజు, దేవీపుత్రుడు సినిమాలు కొనాలని చాలా ఆశపడ్డాను. దేవీపుత్రుడుకి అడ్వాన్సూ ఇచ్చాను. మాకంటే డబ్బులు ఎక్కువ ఆఫర్ చేశారని, మరొకరికి ఆ సినిమా అమ్మారు. నేను కట్టిన మొత్తానికి వడ్డీ తీసుకుని బయటకు వచ్చేశాను. మృగరాజు చివరి నిమిషాల్లో డ్రాప్ అయ్యాను. ఆ రెండు సినిమాలు కొనుంటే.. పరిస్థితి ఎలా ఉండేదో అని ఆలోచించుకుంటే ఇప్పటికీ వణుకు వస్తుంటుంది. నిర్మాతగా ఇంత భయంకరమైన పరిస్థితులు రాలేదు.

● ఈ సినిమా ఎందుకు తీశానా? అని బాధపడిన సందర్భాలున్నాయా?

'మరోచరిత్ర' విషయంలో బాధపడ్డాను. అది చేయాల్సిన సినిమా కాదు. మా కజిన్ నిరంజన్ రెడ్డి కోసం చేసిన సినిమా అది. రూ.5 కోట్లతో తీయాలనుకున్నాం. వివిధ సమస్యలతో బడ్జెట్ డబుల్ అయ్యింది. ఓ క్లాసిక్ సినిమాని ముట్టుకోకూడదన్న పాఠం నిలువ పది కోట్లన్నమాట.. (నవ్వుతూ). 'రామయ్య వస్తావయ్యా' బాగా నిరాశ పరిచింది.

● మీకంటే డబ్బు బాగా ఉన్నవాళ్లు, కార్పొరేట్ సంస్థలూ సినిమాలు తీశాయి. వాళ్లెందుకు నిలదొక్కుకోలేకపోయారు?

సినిమా అనేది అలరించి, పెట్టుబడుల సంగమం. నేను ఇంట్లో కూర్చుని... ఎవరి చేతుల్లోనో డబ్బుపెట్టి 'సినిమా తీయండి' అంటే కుదరదు. మన డబ్బుతో, మన అభిరుచితో, మన చేతులతో మనమే సినిమా తీయాలి. చాలా మంది 'ఒక్క సినిమా చేస్తే చాలు.. నిర్మాతగా నా పేరు చూసుకుంటే చాలు' అనుకుని ఈ రంగంలోకి అడుగుపెడుతుంటారు. వాళ్లకు సినిమా అంటే సరైన అవగాహన ఉండదు. దీంతో ఇబ్బందులు తప్పవు

ఈనాడు సినిమా

కళ్యాణ వైభోగమే

'రణరంగం'లో శర్వానంద్, కల్యాణి ప్రియదర్శన్

పెళ్లి సందడి నేపథ్యంలో తరచుగా పాటలొస్తుంటాయి. ఒక్కటయ్యే రెండు మనసుల ఊసుల్ని, ఆ మూడు ముళ్ల బంధాన్ని, వేడుకకి వచ్చిన బంధుమిత్రుల కోలాహలాన్ని ఒకొక్క రచయిత ఒక్కో శైలిలో ఆవిష్కరిస్తుంటారు. తుళ్లింతలు, సన్నాయులు, అక్షింతలు అంటూ మరోసారి పెళ్లి వేడుకని అందంగా ఆవిష్కరించారు రచయిత బాలాజీ... 'రణరంగం' చిత్రం కోసం! శర్వానంద్, కల్యాణి ప్రియదర్శన్, కాజల్ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రమిది. సుధీర్‌వర్మ దర్శకత్వం వహిస్తున్నారు. పెళ్లి పాట ప్రయాణం గురించి రచయిత బాలాజీ 'ఈనాడు సినిమా'తో పంచుకొన్న విషయాలివీ...

పల్లవి: సీతాకళ్యాణ వైభోగమే..
రామా కళ్యాణ వైభోగమే
శుభం అని ఇలా అక్షింతలు
అలా దీవెనలతో
అటూ ఇటు జనం హడావిడితనం
తుళ్ళింతల ఈ పెళ్లిలోగిళ్ళలో!!
పదంధని బంధువులొచ్చుటై
సన్నాయుల సందడి మొదలై
తథాస్తని ముడులు వేసే...
॥ సీతా కళ్యాణ వైభోగమే...॥

చరణం:1
దూరం తరుగుతుంటే...
గారం పెరుగుతుంటే
వణికే చేతులకు గాజుల చప్పుడు
చప్పున ఆపుకొని
గడేయక మరిచిన తలపే
వెయ్యందని సైగలు తెలిపే
క్షణాలిక కరిగిపోవా...
॥ సీతాకళ్యాణ వైభోగమే...॥

చరణం: 2
సరదా అలకలెన్నో
పరదా కబురులెన్నో
ఎగిరే గువ్వలకు తెలియని
రంగుల నింగిని చేరుకుని..
కనుల్లో కలలను లేపి
ఇలా నిజమైందని తెలిపి..
చెన్నెలే.. వేకువవదా...

చిత్రం: 'రణరంగం'
రచన: బాలాజీ
సంగీతం: ప్రశాంత్ పిళ్లై
గానం: శ్రీధర్

"పెళ్లి పాటలంటే పెళ్లికి సన్నద్ధం కావడం నుంచి ఆ వేడుకలో జరిగే సందడి, మన సంస్కృతి సంప్రదాయాల్ని వివరించే ప్రయత్నం చేస్తుంటాం. ఇదివరకు 'మిస్టర్ పర్‌ఫెక్ట్'లో నేను 'డోల్ డోల్ బాజే..' అంటూ పాట రాశా. పెళ్లి బాజాలు, పెద్దవాళ్ల మంతనాలు, పెళ్లి పందిరి, పీటలపై ఒలికే సిగ్గులు, ప్రమాణాలు ఇలా ఆ పాటలో పలు అంశాల్ని ప్రస్తావించా. కానీ ఈ సినిమాలో సందర్భం కొంచెం భిన్నంగా ఉంటుంది. తక్కువ సమయంలోనే పెళ్లి మొదలుకొని, తర్వాత రెండేళ్ల వైవాహిక జీవితం వరకు అందులో కనిపించాలి. అందుకే సూటిగా పెళ్లి చేసుకలేకే వెళ్లా. పల్లవిలో పెళ్లి సందడిని, చరణంలో తొలి రేయి ముచ్చట్లని పాటలో ఆవిష్కరించే ప్రయత్నం చేశా. శోభనం గది అనగానే పాల గ్లాసు, సిగ్గులే గుర్తుకొస్తాయి. మొదట్నుంచీ మనం సినిమాల్లో చూస్తున్నది అదే. కానీ ఇవ్వుడు కాలం మారింది కదా. అందుకు తగ్గట్టుగా పాట ఉండేలా సూటిగా 'దూరం తరుగుతుంటే... గారం పెరుగుతుంటే' అంటూ మొదలు పెట్టి 'క్షణాలిక కరిగిపోవా... అని చరణాన్ని ముగించా. పెళ్లి తర్వాత కబుర్లు, అలకల్ని దృష్టిలో ఉంచుకొని 'సరదా అలకలెన్నో పరదా కబురులెన్నో' అంటూ రెండో చరణం రాశా. కానీ సమయాభావం వల్ల రెండో చరణాన్ని పాటలో వాడలేదు. మలయాళ సంగీత దర్శకుడు ప్రశాంత్ పిళ్లై బాజే ఇచ్చారే నేను పాట రాశా. గాయకుడు శ్రీధర్ ఈ పాటని బాగా పాడారు. చిన్నపాటే అయినా విడుదల తర్వాత చాలా మంది ఫోన్ చేసి, సాహిత్యం బాగుందంటూ మెచ్చుకున్నారు. ఒక గీత రచయితకి అంతకంటే కావల్సింది ఏముంటుంది?".

బాలాజీ

ఒక ప్రశ్న ఒక జవాబు

నమంత

ఎదుటి వ్యక్తిలో ఎలాంటి లక్షణాలు తరచూ మీ కోపానికి కారణం అవుతుంటాయి?

నమంత: అబద్ధాలు ఆడేవాళ్లంటే నాకు అస్సలు ఇష్టం ఉండదు. కొంతమంది అవసరం ఉన్నా, లేకున్నా అబద్ధం ఆడేస్తారు. ఆ క్షణానికి తప్పించుకుంటారు. కానీ ఎవ్వుడో ఒకప్పుడు నిజం బయటపడి పోతుంది. అప్పుడు వాళ్లని ఎవరు నమ్ముతారు..? నిజం కాస్త కఠినంగా ఉంటుంది. అయినా సరే.. నిజమే చెప్పాలి. నిజం చెప్పడం వల్ల ఆ క్షణానికి బాధ కలగొచ్చు. కోపం రావొచ్చు. కానీ ఎదుటి వ్యక్తిపై ఒకరకమైన నమ్మకం ఏర్పడుతుంది. బద్ధకంగా ఉండేవాళ్లని నేను దూరం పెడుతుంటాను. అది విజేతల లక్షణం కాదు. ఎప్పుడూ ఏదో ఓ పనిచేస్తుంటే.. శరీరం కూడా చురుగ్గా ఉంటుంది.

నాగశౌర్య, అనూరిపు

సెట్లో సందడి

'శౌర్య'ం చూపిస్తాడు

'ఛలో'లాంటి విజయవంతమైన చిత్రాలతో యువ ప్రేక్షకుల మనసుల్ని కొల్లగొట్టారు నాగశౌర్య. తన సొంత నిర్మాణ సంస్థలో తెరకెక్కించిన చిత్రమది. ఇవ్వుడు 'అశ్వత్థామ' కూడా ఆ సంస్థ నుంచే వస్తోంది. ఈ సినిమా కోసం నాగశౌర్య కథా రచయితగానూ మారారు. నటన, నిర్మాణం, రచన - ఇలా మూడు బాధ్యతలూ తనే మోస్తున్నారు. శౌర్య ఎందుకనేవి ప్రేమకథలే అయినా, అందులోనూ కాస్తో కూస్తో యాక్షన్ ఉండేలా చూసుకుంటారు. మాసిని కూడా మెప్పించాల్సిందే కదా! అందుకే వీలున్నప్పుడల్లా పోరాట మట్టల్లో తన శౌర్యం చూపించడానికి సిద్ధమవుతుంటారు. 'అశ్వత్థామ'లోనూ అలాంటి ఓ యాక్షన్ సన్నివేశం ఉంది. అందుకోసం ఫైట్ మాస్టర్ అన్బరివుతో చర్చలు నడుస్తున్నాయి. మాస్ హీరో అయితే ఒక్క చెబ్బకు వందమంది రౌడీలు గాల్లో ఎగిరి పోతారు. కానీ శౌర్య అలా కాదు. ఏదైనా సరే సహజంగానే చూపించాలి. దానికోసమే ఫైట్ మాస్టర్ అన్బరివుతో ఇలా స్కెచ్చులు వేస్తున్నారు. రామోజీ ఫిలింసిటీలో కొంత భాగం తెరకెక్కించారు. దాంతో 60 శాతం చిత్రీకరణ పూర్తయింది. ఈ చిత్రంలో వినోదం, ప్రేమతో పాటు థ్రిల్లింగ్ అంశాలూ ఉంటాయని నాగశౌర్య తెలిపారు. ఈ చిత్రంతో రమణతేజ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. అన్నట్టు ఇటీవల నాగశౌర్య కాలికి గాయమైంది. దాంతో కొన్ని రోజులు విశ్రాంతి తీసుకోవాల్సి వచ్చింది. ఇవ్వుడు గాయం నుంచి శౌర్య కోలుకున్నారు. మూటింగ్ కూడా మొదలెట్టారు. "గాయం నుంచి కోలుకున్నా. కానీ యాక్షన్ దృశ్యాల్లో పాల్గొనడానికి, డ్యాన్సులు చేయడానికి ఇంకొంచెం సమయం పడుతుంది" అని 'ఈనాడు సినిమా'తో చెప్పారు నాగశౌర్య.

ఒక్కసారే సాధ్యం కాలేదు

దర్శకుడు కథ చెబుతుండగానే పాత్రలోకి పరకాయ ప్రవేశం చేశానే మాట నటుల నుంచి తరచూ వినిపిస్తుంటుంది. కొన్ని కథలు, పాత్రలు నటులకి ఆ స్థాయిలో కనెక్ట్ అవుతుంటాయి. అయితే పాత్రల్లో ఒదిగిపోవడం ఎంత ముఖ్యమో, వాటి ప్రభావం నుంచి బయటికి రావడం అంతకంటే ముఖ్యమని చెబుతోంది కీర్తిసురేష్. "నటులు రోజూ ఒక కొత్త పాత్రతో ప్రయాణం చేయాల్సి ఉంటుంది. అలాంటప్పుడు ఒక పాత్రలోనే ఉండిపోతే సమస్యలొస్తాయి. కొన్ని పాత్రలు వ్యక్తిగత జీవితంపై కూడా ప్రభావం చూపుతుంటాయి. ఆ విషయాన్ని కెరీర్ ఆరంభంలోనే పసిగట్టాను. అందుకే సెట్ నుంచి బయటికి వస్తుండగానే స్విచ్చాఫ్ చేసినట్టుగా ఆ పాత్రని అక్కడే వదిలెట్టి ఇంటికి రావడం అలవాటు చేసుకొన్నా. నా కెరీర్‌లో ఒకే ఒక్కసారి, 'మహానటి' విషయంలో మాత్రమే అది సాధ్యం కాలేదు. సినిమా తర్వాత కూడా కొన్నాళ్లపాటు ఆ కథ, పాత్ర నన్ను వెంటాడాయ'ని చెప్పింది కీర్తి. ఆమె త్వరలోనే 'మన్మథుడు 2'తో సందడి చేయబోతోంది. తెలుగు, తమిళం, హిందీల్లో అవకాశాలు అందుకొంటున్న కీర్తి ఇటీవల బరువు తగ్గి నాజూగ్గా మారింది.

కీర్తి సురేష్

జ్యోతిక, సూర్య

'జాక్ పాట్' కొట్టిన జ్యోతిక

జ్యోతిక ప్రధాన పాత్ర వహించిన చిత్రం 'జాక్‌పాట్'. కల్యాణ్ దర్శకుడు. సూర్య శివకుమార్ నిర్మాత. చెన్నైలో ప్రచార చిత్రాల్ని, పాటల్ని సూర్య విడుదల చేశారు. ఈ సందర్భంగా జ్యోతిక మాట్లాడుతూ "చాలా రోజుల తరవాత మా సొంత నిర్మాణ సంస్థలో పనిచేశాను. ఈ చిత్రం నాకు చాలా ప్రత్యేకం. యాక్షన్ సన్నివేశాలు చేసేటప్పుడు చాలా భయపడ్డాను. కానీ సూర్య ఇచ్చిన ప్రోత్సాహంతో నటించగలిగాను. రేవతి లాంటి అనుభవజ్ఞురాలితో కలిసి పనిచేయడం ఎంతో ఆనందంగా ఉంద"న్నారు. సూర్య మాట్లాడుతూ "ఈ కథ నాకు బాగా నచ్చింది. మరో నిర్మాత అయితే సరిగా తీస్తారో, లేదో అన్న అనుమానంతో నేనే నిర్మాతగా మారాను. యాక్షన్‌తో పాటు వినోదానికీ ప్రాధాన్యం ఉంది. తమిళంతో పాటు తెలుగులోనూ ఈ చిత్రం మంచి విజయాన్ని అందుకుంటుందన్న నమ్మకం ఉంద"న్నారు. రేవతి, ఆనంద్‌రాజ్, మొట్ట రాజేంద్రన్, మనస్సూర్ అలీఖాన్, జగన్ తదితరులు నటించారు. సంగీతం: విశాల్ చంద్రశేఖర్.

అభిమానులే నా కామ్రేడ్స్

- విజయ్ దేవరకొండ

చెర్రి, నవీన్ ఎర్నేని, విజయ్ దేవరకొండ, రష్మిక, భరత్ కమ్మ, యష్ రంగినేని, వై.రవిశంకర్

"నా కెరీర్‌లోనే 'డియర్ కామ్రేడ్' మర్చిపోలేని గొప్ప చిత్రం" అన్నారు విజయ్ దేవరకొండ. ఆయన కథానాయకుడిగా నటించిన ఈ చిత్రంలో రష్మిక నాయిక. భరత్ కమ్మ దర్శకుడు. నవీన్ ఎర్నేని, వై.రవిశంకర్, మోహన్, యష్ రంగినేని నిర్మాతలు. ఇటీవలే తెలుగు, తమిళ, మలయాళ, కన్నడ భాషల్లో విడుదలైంది. ఈ సందర్భంగా శనివారం హైదరాబాద్‌లో విజయ్ దేవరకొండ మాట్లాడుతూ "ఈ చిత్రం నాకు చాలా ప్రత్యేకం. సినిమా చేస్తోన్న నేను ఏడాది పాటు భావోద్వేగాలకి లోనై ఏడ్చిన క్షణాలెన్నో. ప్రేక్షకులూ అలాంటి భావోద్వేగానికే గురయ్యారు. సినిమా చూస్తున్నంతసేపూ కథలో లీనమైపోయారు. నేను చేయగలిగిందంతా చేశాను. రష్మిక చాలా బాగా నటించింది. అన్ని భాషల వారికీ నచ్చేలా భరత్ తెరపై చూపాడు. తొలి భాగం నచ్చింది. ద్వితీయార్థం భావోద్వేగభరితమై కట్టిపడేసింది. కామ్రేడ్స్ అంటే మిత్రులు. అభిమానులే నా కామ్రేడ్స్. వాళ్లకే దీన్ని అంకితమిస్తున్నా. భరత్ వాళ్ల నాన్నకి అంకితం ఇస్తారు. ఇలాంటి సినిమా చేసినందుకు కొంచెం గర్వం గానూ ఉంద"న్నారు. ఇంత మంచి చిత్రంలో భాగం అయినందుకు ఆనందంగా ఉందన్నారు రష్మిక. "విజయ్ దేవరకొండ కెరీర్‌లోనే గొప్ప ప్రారంభపు వసూళ్లు వచ్చాయ"న్నారు నవీన్ ఎర్నేని. "ఇది యువతనే కాదు.. మహిళలు, కుటుంబాల్ని సైతం మెప్పిస్తుందని అంటున్నార"న్నారు యష్ రంగినేని. కార్యక్రమంలో వై.రవిశంకర్, చెర్రి పాల్గొన్నారు.

పూరి జగన్నాథ్, ఛార్మి, నిధి అగర్వాల్, సత్యదేవ్

ఎలాగైనా హిట్టు కొట్టాలని తీశా

"నా జీవితంలో విజయం కోసం ఎప్పుడూ ఎదురు చూడలేదు. తొలిసారి ఎలాగైనా హిట్టు కొట్టాలని ఈ సినిమా తీశా" అన్నారు పూరి జగన్నాథ్. ఆయన తెరకెక్కించిన చిత్రం 'ఇస్మార్ట్ శంకర్'. రామ్, నభా నటేష్, నిధి అగర్వాల్ నాయకానాయికలు. ఛార్మి, పూరి జగన్నాథ్ నిర్మించారు. ఇటీవలే విడుదలైంది. శనివారం హైదరాబాద్‌లో చిత్రబృందం విలేకర్ల సమావేశం నిర్వహించింది. పూరి మాట్లాడుతూ "మూడేళ్ల తర్వాత విజయాన్ని అందుకొన్నా. 'ఇస్మార్ట్ శంకర్ 2' చేసేందుకే 'డబుల్ ఇస్మార్ట్' పేరును రిజిస్టర్ చేయించాం. త్వరలోనే సినిమాని మొదలు పెట్టబోతున్నాం. పలువురు ప్రముఖ హీరోలు సినిమా బాగుందని మెచ్చుకున్నారు. ఇన్నాళ్లు నేను మంచి సినిమా తీయలేదని అర్థమైంది. ఇకపై ఇలాంటి సినిమాలే తీస్తా. 29 నుంచి తెలంగాణ టూర్‌కి వెళుతున్నామ"న్నారు. "మా సినిమా 9 రోజుల్లో రూ.63 కోట్లు సాధించిం"దన్నారు ఛార్మి. కార్యక్రమంలో నిధి అగర్వాల్, సత్యదేవ్, బాస్కరభట్ల, కాసర్ల శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

వాణిజ్యమండలి అధ్యక్షునిగా నారాయణ్‌దాస్

ముత్యాల రాందాస్, దామోదర్ ప్రసాద్, దిల్‌రాజు, నారాయణ్ దాస్ కె.నారంగ్

తెలుగు చలనచిత్ర వాణిజ్య మండలి అధ్యక్షునిగా ఏసియన్ పిలిమ్స్ అధినేత నారాయణ్‌దాస్ కె.నారంగ్ ఎన్నికయ్యారు. శనివారం హైదరాబాద్‌లో మండలి ఎన్నికలు జరిగాయి. ఇందులో ఉపాధ్యక్షులుగా దిల్‌రాజు, ముత్యాల రాందాస్, కార్యదర్శిగా దామోదర్ ప్రసాద్, సహాయ కార్యదర్శులుగా నట్టికుమార్, భరత్ చౌదరి, కోశాధికారిగా విజయేందర్ రెడ్డి నియమితులయ్యారు. ఈ ప్యానెల్ రెండేళ్లు పదవీకాలంలో ఉంటుంది. తపాసి ఎన్నికల్లో సి.కల్యాణ్ అధ్యక్షులైన 'మన ప్యానెల్', దిల్‌రాజు నేతృత్వంలోని 'యాక్టివ్ ప్రొడ్యూసర్స్' ప్యానెల్ పోటీ పడ్డాయి. 12 మంది ఎగ్జిక్యూటివ్ సభ్యుల కోసం జరిగిన ఎన్నికల్లో మన ప్యానెల్ నుంచి 9 మంది, దిల్‌రాజు ప్యానెల్ నుంచి ఇద్దరు, ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేసిన మోహన్‌గౌడ్ గెలుపొందారు. "పరిశ్రమలో నిర్మాతలు, పంపిణీదారులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తా" అన్నారు నారంగ్. ప్రొడ్యూసర్ సెక్టార్ నుంచి ఏలూరు సురేందర్‌రెడ్డి, డిస్ట్రిబ్యూటర్ సెక్టార్ నుంచి ఎన్.వెంకట్ అభిషేక్, సబ్జెక్టియోన్ సెక్టార్ నుంచి వై.సుప్రియ, ఎగ్జిబిటర్ సెక్టార్ నుంచి టి.ఎస్.కాంప్రసాద్ వైస్అధ్యక్షుగా ఎన్నికయ్యారు.

నటుడిగా నిరూపించుకోవాలి

హర్షిత్

"కథానాయకుడిగానే కాదు నటుడిగానూ నిరూపించుకోవాలి. మంచి పేరొస్తుందంటే చిన్న పాత్ర అయినా చేస్తా" అన్నారు హర్షిత్. తను హీరోగా నటించిన చిత్రం 'నేను లేను'. రామ్‌కుమార్ దర్శకుడు. సుక్రి కుమార్ నిర్మాత. ఇటీవలే విడుదలైంది. హర్షిత్ శనివారం హైదరాబాద్‌లో విలేకర్లతో మాట్లాడారు. "ఉత్కంఠ కలిగించే సైకలాజికల్ థ్రిల్లర్ 'నేను లేను'. ఇటీవల థ్రిల్లర్ చిత్రాలకు ఆదరణ పెరిగింది. ఇలాంటి కథల్లో ప్రేమ, పోరాటాలు, నృత్యాలు లాంటి కమర్షియల్ అంశాలకు 'పెద్దగా చోటు ఉండదు. కానీ మా చిత్రంలో ఇవన్నీ ఉన్నాయి. నా నటనకు, నృత్యాలకూ చక్కటి గుర్తింపు వచ్చింది. కొత్త అవకాశాలు వస్తున్నాయి" అన్నారు హర్షిత్. తన వ్యక్తిగత జీవితం గురించి చెబుతూ "సొంతూరు కర్నూల్‌లోనే పది వరకూ చదివా. ఇంటర్, బీటెక్ హైదరాబాద్‌లో చేశా. నటుణ్ణవ్వాలనే కోరికతో శిక్షణ పొందా. రామ్‌కుమార్‌తో పరిచయమయ్యాక ఆయన అవకాశమిచ్చారు. 'గణపతి బప్పా మోరియా'లో కథానాయకుడిగా నటించా. భవిష్యత్తులో కథానాయకుడిగానే చేయాలనే నియమాన్ని పెట్టుకోలేదు. నటుడిగా పేరు పొందాలనేది నా అభిలాష" అన్నారు.

ప్రవీణ కడియాల, అనిల్ కడియాల, తిరుమల రెడ్డి

గుణ వెనుక కథ ఇది

కౌర్తిరేయ, అనమ జంటగా నటించిన చిత్రం 'గుణ 369'. అర్జున్ జంధ్యాల దర్శకుడు. అనిల్ కడియాల, తిరుమల రెడ్డి నిర్మించారు. ఆగస్టు 2న విడుదల కానుంది. శనివారం హైదరాబాద్‌లో విలేకర్ల సమావేశంలో నిర్మాతలు మాట్లాడుతూ "యథార్థ సంఘటనలతో రూపొందించిన చిత్రం ఇది. కుమారుణ్ణి 'గుణ టీటెక్'గా చూడాలనుకుంటాడు తండ్రి. కానీ 'గుణ 369' అంటూ జైదీగా చూడాల్సివస్తుంది. గుణ ఎందుకు జైదీగా మారాల్సి వచ్చిందీ అనే విషయాల్ని ఆసక్తికరంగా చూపించాం. ప్రేమ, యాక్షన్, భావోద్వేగాల నేపథ్యంలో తెరకెక్కింది. సంగీతం, ఛాయాగ్రహణం అన్నీ సవ్యంగా కుదిరాయి. టీవీ రంగంలో నిర్వహించిన కొన్ని కార్యక్రమంలో బుల్లి తెర ప్రేక్షకుల్ని ఆకట్టుకున్నాం. ఇప్పుడు వెండి తెరపై దృష్టి పెట్టాం" అన్నారు. కార్యక్రమంలో సమర్పకురాలు ప్రవీణ కడియాల పాల్గొన్నారు.

వసుంధర

దట్టమైన కీకారణ్యాలు...
సామాన్యులు అడుగుపెట్టాలంటే హడలిపోయే ప్రాంతాలు...
పురుషులూ గుండెలు అరచేతిలో పెట్టుకునే పరిస్థితులు...
అయినా వారు నెట్టుకొస్తున్నారు...
కాదు కాదు.. నెగ్గుకొస్తున్నారు.
పులులను, అడవి జంతువులను...
అంతకన్నా ప్రమాదకరమైన మానవ మృగాలను ఎదుర్కొంటూ విధులు నిర్వర్తిస్తున్నారు.
వారూ సామాన్య మహిళలే కానీ విధుల్లో మాత్రం అపర శక్తులు.
అటవీ ప్రాంతంలో మహిళా ఉద్యోగుల స్వీయ అనుభవాలను చూద్దాం..

కారడవుల్లో కదన శక్తులు

ఆ విషాదం మర్చిపోలేను...

పేరు: గాజులస్వాతి
విధులు: బీట్ అధికారి
ప్రాంతం: మామడ రేంజ్, నిర్మల్ జిల్లా

నేను దిలావర్‌పూర్ ప్రాంతంలో అటవీ శాఖలో బీట్ అధికారిగా పనిచేస్తున్న రోజులవి. మా వారు మురళి అప్పుడు ప్రైవేటు కళాశాలలో లెక్చరర్‌గా చేసేవారు. రెండు రోజులు సెలవు దొరకడంతో నా వద్దకు వచ్చారు. అదే రోజు రాత్రి నాకు అధికారుల నుంచి ఫోన్ వచ్చింది. దిలావర్‌పూర్ రోడ్డు మీదుగా కలప వ్యాన్లు వెళ్తోందని, దాన్ని పట్టుకోవాలని ఆదేశాలు వచ్చాయి. సిబ్బంది వచ్చేసరికి ఆలస్యమవుతుంది. దీంతో మా వారిని తోడు తీసుకుని ఇద్దరం వాహనంలో బయలుదేరాం. వాళ్లను పట్టుకునే క్రమంలో ఒక్కుసారిగా మా బండి అదుపు తప్పి కింద పడిపోయాం. అంతే.. నాకు చేయి విరిగింది. ఆయనకు కాలు విరిగింది. గర్భస్రావమూ అయ్యింది. అప్పటికే ప్రభుత్వోద్యోగం కోసం శిక్షణ తీసుకుంటున్న ఆయన దాదాపు ఆరు నెలల పాటు ఆసుపత్రిలోనే ఉన్నారు. ఈ సంఘటనతో ఇద్దరం కుంగిపోయాం. అప్పుడు ఉన్న మా డీఎఫ్‌వో ప్రవీణ నాకు మానసిక స్థైర్యాన్నిచ్చిన మేమిద్దరం జీవితంలో విలువైనది కోల్పోయినందుకు ఇప్పటికీ బాధపడుతున్నాం. ప్రస్తుతం నిర్మల్ కార్యాలయంలో పనిచేస్తున్నా. 2017 ఫిబ్రవరి 22న జరిగిన ఆసంఘటన గుర్తు వచ్చినప్పుడల్లా ఏడుపొస్తుంది....

ఎదురు దాడులను ఎదుర్కొంటూ...

పేరు: శ్రీదేవి
విధులు: బీట్ అధికారి
ప్రాంతం: మానేపల్లి రేంజ్, కుమురంభీం

'అటవీ శాఖలో పనిచేసే వారెవరైనా కలప ఆక్రమణలను అరికట్టాల్సిందే. మగవారైనా, ఆడవారైనా విధుల్లో తేడా ఉండదు. ఓసారి అంబుగట్టులో కలప నిల్వ ఉంచారని సాయంత్రం వేళల్లో అధికారులకు సమాచారం వచ్చింది. వారు మమ్మల్ని వెళ్లమని ఆదేశించారు. నేను, నాతోటి బీట్ అధికారి లక్ష్మి కలిసి వాహనంలో వెళ్లాం. కలప నిల్వపై ఆరా తీస్తుండగా కొందరు స్థానికులు మమ్మల్ని అడ్డుకున్నారు. మాటామాటలు పెరుగుతుండగానే కొంతమంది హఠాత్తుగా మాపై కారం చల్లారు. ఒక్కుసారిగా కుప్పకూలిపోయాం. సమాచారం తెలిసి పోలీసులు వచ్చే వరకు మేమిద్దరం నిస్సహాయులమైపోయాం. అక్కడ ఎవరూ మాకు సాయం చేసేందుకు ముందుకు రాలేదు. ఇలాంటి సమయాల్లో ఏం చేయాలో అర్థం కాని పరిస్థితులుంటాయి. ఈ సంఘటన 2018 అక్టోబరులో జరిగింది. ఇప్పటికీ ఆ గ్రామానికి వెళ్తే మమ్మల్ని శత్రువుల్లానే చూస్తారు. ఆ సంఘటన తరువాత సాయంత్రం, రాత్రి వేళల్లో మహిళా ఉద్యోగుల వెంట మగవారిని తోడుగా పంపిస్తున్నారు.

బెదిరింపులు వచ్చినా...

పేరు: సరోజారాణి
విధులు: డిప్యూటీ రేంజ అధికారి
ప్రాంతం: దేవాపూర్ రేంజ్, ఆదిలాబాద్ జిల్లా

'అది మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతం. ఓ వైపు పులి అడుగు జాడలు, మరోవైపు స్మగ్లర్ల బెదిరింపులు. నిత్యం కత్తిమీద సామే. నీల్వాయి రేంజ పరిధిలో పులి జాడ వెతికే పని ఎక్కువ. ఎళ్లుడో ఓ చోట జంతువులను చంపుతూ పులి తన ఉనికి చూపుతుంది. అప్పటి నుంచి మాకు నిద్ర ఉండదు. ఓసారి మా రేంజ్ అధికారి అనితతో పాటు నేను, మా సిబ్బందితో కలిసి కెమెరాలు పరిశీలించేందుకు వెళ్లాం. 50 మీటర్ల దూరంలోనే పులి కనిపించింది. ప్రాణం గాల్లో కలిసినంత పనైంది. మా వెంట ఉన్న మగవాళ్లు చకచకా చెట్లు ఎక్కారు. మేమేమో ఎళ్కలేక ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని అలాగే శిలల్లా నిలబడిపోయాం. దాదాపు పావుగంట తరువాత పులి దాని దారిన వెళ్లక గానీ మేం ఊపిరి పీల్చుకోలేదు. గత నెలలో అడవి బర్రెల గుంపు ఎదురు వచ్చింది. ఈ పరిస్థితుల్లో మగవాళ్లైతే చెట్లో, గట్టులో ఎక్కేస్తారు. మేం మాత్రం ఆలోచనతో ఆ ఆపాయాన్ని దాటాం. నీల్వాయి రేంజ్ పరిధిలో పని చేస్తున్నప్పుడు ప్రాణహిత సరిహద్దు నుంచి కలప స్మగ్లర్లు, వేటగాళ్లు వస్తుండేవారు. దీంతో రాత్రుళ్లూ పెట్రోలింగ్ చేయాల్సి వచ్చేది. ఇలాంటి పరిస్థితుల్లోనూ కలప రవాణాను పకడ్బందీగా అరికట్టాం. కొన్ని సందర్భాల్లో బెదిరింపు ఉత్తరాలూ వచ్చేవి. ఆడదానివి, ఎన్ని రోజులుంటావో చూస్తామంటూ రాజకీయ బెదిరింపులూ ఎదుర్కొన్నా. ఎళ్కబడ వెళ్లినా ఉద్యోగమైతే ఇదే కదా.. అందుకే ధైర్యంగా, నిజాయతీగా పనిచేస్తున్నా. ఉన్నతాధికారుల అండ, ఆయుధాలు ఉంటే మేం ఎలాంటి సమస్యలైనా ఎదుర్కోగలం'.

గొత్తికోయల మధ్య...

పేరు: రాజేశ్వరి
విధులు: ఏఎస్ఎమ్
ప్రాంతం: చర్ల, భద్రాచలం

'చిన్ననాటి నుంచి కష్టపడేతత్వం నాది. 2008లో ఈ ఉద్యోగంలో చేరా. కుర్నపల్లి అనే మారుమూల ప్రాంతంలో విధులు. ఇక్కడ గొత్తికోయలు ఎక్కువగా ఉంటారు. ఈ ఆరోగ్య ఉపకేంద్రం పరిధిలో అన్ని గ్రామాలు కీకారణ్యంలోనే ఉన్నాయి. వర్షాలు కురిస్తే వాగులు పొంగి రాకపోకలు నిలిచిపోతాయి. అలాంటి సమయాల్లో అక్కడకు వెళ్లడం పెద్ద సాహసమే. కుర్నపల్లి వరకు దారి బాగానే ఉన్నప్పటికీ చింతగుప్ప వద్ద వాగు దాటాల్సి ఉంటుంది. దట్టమైన అడవుల మధ్యలో ఉన్న బత్తినపల్లి, రామచంద్రాపురం, బట్టిగూడెం, ఎర్రంపాడు, కొరుక్కొడిపాడ్ వంటి అటవీగ్రామాలకు వెళ్లాలంటే కాస్త్రోకూస్త్రో ధైర్యం ఉండాల్సిందే. వర్షాకాలంలో కాలుతీసి కాలు పెట్టలేం. గర్భిణులు ప్రసవ వేదన పడుతున్నప్పుడు వారికి ధైర్యం చెబుతూ ఆసుపత్రికి స్వయంగా తీసుకువెళ్తా. ఇళ్లలో కాన్పులు వద్దంటూ ఆదివాసీ మహిళల్లో చైతన్యం కల్పిస్తున్నా. మలేరియా ప్రభావిత గ్రామాలున్న ఇక్కడ విధులు నిర్వర్తించడం ప్రాణాంతకమైనా వెనుకెరిగి చూసేది లేదు. రాష్ట్రస్థాయిలో ఉత్తమ నైటింగేల్ అవార్డును అందుకున్నా. అలాంటి ప్రశంసలు వచ్చినప్పుడు ఈ కష్టాలు అన్నీ మర్చిపోతా....'.

గొడ్డళ్లతో వచ్చారు... కానీ...

పేరు: వి.సౌజన్య
విధులు: బీట్ అధికారి
ప్రాంతం: సోమన్‌పల్లి రేంజ్, ఆదిలాబాద్

'వౌతిక శాస్త్రంలో ఎమ్మెస్సీ పూర్తి చేశాక బీట్ అధికారి ఉద్యోగానికి ఎంపికయ్యా. 2012 నుంచి సోమన్‌పల్లిలోనే పనిచేస్తున్నా. నా బీట్ పరిధిలో ఆక్రమణల్లో ఉన్న భూములను గుర్తించి చెలికి తీయాల్సి ఉంటుంది. అటవీ భూములకు హద్దులు గుర్తించి కందకాలూ తవ్వాలి. ఇవి చేస్తూనే మొక్కలు నాటించి వాటిని సంరక్షించాలి. ఇంత కష్టపడుతున్నా... గ్రామస్థుల సహకారం అసలు ఉండదు. మేమే ధైర్యంగా వెళ్లి పనులు చేపట్టాలి. ఓసారి 15 హెక్టార్ల ప్రభుత్వ భూమి విషయంలో గ్రామస్థులు గొడ్డళ్లతో దాడికి వచ్చారు. నేనే కాస్త వెనక్కి తగ్గి వారికి అవగాహన కల్పించేలా సమావేశాలు నిర్వహించి భూమిని స్వాధీనం చేసుకున్నా. నా బీట్ పరిధిలో పొనూరు-బీరెల్లి ప్రాంతంలో ఇసుక రీచ్‌లు ఉంటాయి. ఈ విషయంలో గస్తీకోసం ఇరవైనాలుగ్గంటలూ వెళ్లాల్సి వస్తుంది. వాచర్లు ఉన్నా వారు స్థానికులే కావడంతో ఇసుక అక్రమ రవాణాను అడ్డుకోవడం ఇబ్బందిగానే ఉంటుంది. అటు పెద్ద వ్యక్తుల నుంచి ఒత్తిళ్లు ఉన్నా... ప్రజల సహకారం లేకపోయినా అన్నింటినీ తట్టుకుంటూ విధులు నిర్వర్తించాల్సిన పరిస్థితి. కష్టపడి పోలీలో తట్టుకుని తెచ్చుకున్న ఉద్యోగం కాబట్టి... ఇలాంటివాటన్నింటినీ తట్టుకుని ముందుకు వెళ్లడమే నా లక్ష్యంగా పెట్టుకున్నా...'.

– గట్టు సంతోష్‌కుమార్, తాండూర్ న్యూస్‌టుడే,
– సీహెచ్.శేషగిరి, చర్ల న్యూస్‌టుడే

ఆవిరిస్నానం... వీరి సౌందర్య రహస్యం

ఆరోగ్యానికి

టర్కిష్ మహిళలు చాలా అందంగా ఉంటారట. జన్యుపరంగా వచ్చే అందం కాకుండా... తరతరాలుగా వాళ్లు పాటిస్తోన్న కొన్ని సౌందర్య చిట్కాలే అందుకు కారణం. అవేంటో మనమూ చూసేద్దామా...

టర్కిష్ మహిళలు క్రమం తప్పకుండా గులాబీ నీటిని తమ సౌందర్య సంరక్షణలో వాడుతుంటారు. ఇవి చర్మాన్ని పొడిబారకుండా తాజాగా ఉంచుతాయి. గులాబీరేకల్ని నీటిలో వేసి మరిగించి చల్లారాక ఆ నీటిని ముఖానికి రాసుకుంటారు. స్నానం చేసిన తరువాత వాడతారు. వీరు హమ్మామ్స్‌కి ప్రాధాన్యం ఇస్తారు. ఇదో రకమైన ఆవిరిస్నానం. శతాబ్దాలుగా ఇది ప్రాచుర్యంలో ఉంది. దీనివల్ల వారి చర్మం మృదువుగా తయారవడమే కాదు...చర్మగ్రంథులు తెరుచుకుని మురికి బయటకు వస్తుంది. వీరు ప్రత్యేకమైన బ్లాక్ సోడానీ వాడతారు. దీనిలోని సుగుణాలు చర్మం లోపలి పొరల్లోకి వెళ్లి శుభ్రపరుస్తాయి. ప్రుక్తలోనూ పనిచేసే మృతకణాల్ని తొలగిస్తాయి. మొరాకోలోని అట్లాస్ పర్వత శ్రేణుల్లో దొరికే ప్రత్యేకమైన క్లేతో ఆ సబ్బు తయారు చేస్తారు. ఇవి మాత్రమే కాదు... వీరు పెరుగునీ ఎక్కువగా తీసుకుంటారు. దీనిలో ఉండే ప్రొబయోటిక్స్, ఇతర పోషకాలు చర్మాన్ని ఆరోగ్యంగా, అందంగా తీర్చిదిద్దుతాయి.

ప్రతిభకు ఉపకారవేతనం

ఈ వారం మహిళలు

నిశాంతిని

జోసెఫ్

వాళ్లు కేరళ క్యాడర్‌కు చెందిన ఐఏఎస్ అధికారులు. ఇద్దరూ యునైటెడ్ కింగ్‌డమ్ అందించే ప్రతిష్ఠాత్మక చెవెనింగ్ ఉపకారవేతనానికి ఎంపికయ్యారు. వాళ్లే మెరిన్ జోసెఫ్, నిశాంతిని. ఈ ఇద్దరు ప్రతిభావనులకు అక్కడ చదువుకోవడానికయ్యే పూర్తి ఖర్చును యూకే ప్రభుత్వమే భరించనుంది. ప్రపంచస్థాయి నాయకులను తయారు చేయడంలో భాగంగా 'ఇంటర్నేషనల్ అవార్డు స్కీం' రూపంలో బ్రిటన్ ప్రదర్శనం ఈ ఉపకారవేతనాలని అందిస్తోంది. జోసెఫ్ ప్రతిభాత్మక ఆఫ్‌షర్ విశ్వవిద్యాలయంలో పబ్లిక్ పాలసీలో పీజీ చేయనుంది. నిశాంతిని లండన్‌లోని యూనివర్సిటీ కాలేజీలో పోలిటిక్స్‌లో ఎంఎస్సీ విద్యనభ్యసించనుంది. కొల్లాం పోలీస్ కమిషనర్‌గా విధులు నిర్వర్తిస్తున్న జోసెఫ్ ఓ చిన్నారిని అత్యాచారం చేసిన నిందితుడిని సౌదీ నుంచి స్వదేశానికి తీసుకొచ్చి ఇటీవల వార్తల్లో నిలిచింది. 'కళాశాల రోజుల నుంచే యూకేలో చదవాలని కలలు కనేదాన్ని. సివిల్స్‌లో ర్యాంకు సాధించి సర్వీసులో చేరడంతో అది నెరవేరలేదు. ఇప్పుడు ఆ అవకాశం వచ్చింది. నా ఉద్యోగానికి సంబంధించిన అంశాన్నే నేను కష్టుడ చదవబోతున్నా. నా కెరీర్‌లో చిన్న బ్రేక్ తీసుకోవడానికి ఇదే సరైన సమయం' అని చెబుతుంది జోసెఫ్. నిశాంతిని తిరువనంతపురంలో ఎస్సీగా బాధ్యతలు నిర్వర్తిస్తోంది. నిర్భయ సెల్ రాష్ట్ర సమన్వయకర్తగా, జెండర్ పార్క్, టీప్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా అదనపు బాధ్యతలు చూస్తోంది. ఆమె కేరళ మొదటి మహిళ బెటాలియన్ కమాండంట్ కూడా. జోసెఫ్, నిశాంతిని భారత్, ఇంగ్లండ్‌కు మధ్యలో 'లివింగ్ బ్రిడ్జి'గా ఉంటారని ప్రధాని నరేంద్ర మోదీ వారిని ప్రశంసించారు.

ఇంట్లోనే ఫిట్‌మంత్ర

వ్యాయామాలు, కసరత్తులు చేయాలంటే జిమ్‌కే వెళ్లాలని లేదు. ఇంట్లోనే సమయానికి అనుగుణంగా కొన్ని రకాల వర్కవుట్లు చేసి ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ ఫిట్‌గా ఉండొచ్చు. అదెలా అంటారా... ఈ యాప్‌లు అలాంటివే. ఖాళీ సమయాల్లో వ్యాయామాలు చేయడానికి అవసరమయ్యే సూచనలు ఇస్తాయివి.

8 ఫిట్ వర్కవుట్స్ అండ్ మీల్ ప్లానర్

వ్యాయామాలు చేసి మీరు అనుకున్న లక్ష్యాలను సాధించిన తరువాత ఫిట్‌నెస్ ఎలా కాపాడుకోవాలో ఈ యాప్ చెబుతుంది. ఆహార, కసరత్తుల ప్రణాళికలు మీకు ఎప్పటికప్పుడు అందిస్తుంది. 20 నిమిషాల్లో పూర్తయ్యే వ్యాయామాల గురించి సమాచారం అందిస్తుంది.

కౌచ్ టు 5 కె

మీరు మారథాన్‌లో పాల్గొనేవారిలా పరుగెత్తాలనుకుంటున్నారా... తొమ్మిది వారాల్లోనే అందుకు మిమ్మల్ని సిద్ధం చేస్తుంది యాప్. ఒక రోజులో, ఒక వారంలో ఎంత సేపు నడవాలో, ఎంతసేపు పరిగెత్తాలో చెబుతుంది. వారంలో మూడు రోజులు యాప్ చెప్పిన ప్రకారం ప్రయత్నించినా ఫలితం ఉంటుంది.

ఫ్రీలెటిక్స్

అధిక బరువుతో బాధపడేవారికి ఈ యాప్ సరైన పరిష్కారం. ఇందులో వందల సంఖ్యలో ఉండే వ్యాయామ పాఠాలు బరువు తగ్గడంతో పాటు మంచి శరీర ఆకృతిని ఎలా పొందాలో చెబుతాయి. జిమ్‌కు వెళ్లాల్సిన పని ఉండదు. వ్యాయామ సామగ్రి అవసరం లేకుండా ఇంటి పనులతో పాటు ఇతర చిన్న చిన్న కసరత్తులతో ఎలా బరువు తగ్గించుకోవచ్చో ఇందులో తెలుసుకోవచ్చు.

స్ట్రాంగ్‌లిఫ్ట్స్

వ్యాయామంలో భాగంగా ఎత్తాల్సిన బరువులు ఎప్పటికప్పుడు పెంచుకోవాలని అనుకునే వారికి ఈ యాప్ సూచనలిస్తుంది. ఐదు విభాగాల్లో ఎక్కువ బరువులు ఎత్తేందుకు... శరీరాన్ని దృఢంగా మార్చుకునేందుకు ఇది ఉపయోగపడుతుంది.

క్లీలో

తక్కువ సమయం(ఏడు నుంచి 20 నిమిషాల్లో)లో చేయగలిగే వ్యాయామాల గురించి ఈ యాప్‌లో సమాచారం ఉంటుంది. ఎక్కువ ప్రభావం చూపే కసరత్తులు చేయాలనుకునే వారికి ఇది ఉపయోగపడుతుంది. అందుబాటులో ఉన్న వ్యాయామ సామగ్రితో తక్కువ సమయంలో వ్యాయామాలు ఎలా చేయొచ్చో తెలుసుకోవచ్చు. ఆన్‌లైన్ ట్రైనర్‌నూ సమకూస్తుంది యాప్.

బంగారం వెండి

27 న ముగింపు-క్రితం

తమిళనాడు (రూ. లలో)	
ఆర్నమెంట్ (గ్రా)	3,331 3,330
వెండి (గ్రా)	44.61 44.80

	హైదరాబాద్		విజయవాడ		ప్రొద్దుటూరు		రాజమహేంద్రవరం		విశాఖపట్నం	
బంగారం(24కా.)	35,990	34,900	35,900	35,970	34,850	34,850	35,960	35,990	35,820	35,820
ఆర్నమెంట్	33,620	33,620	33,200	33,330	32,310	32,200	33,310	33,300	33,320	33,320
వెండి(కిలో)	42,180	42,180	42,400	42,400	41,200	41,000	42,100	42,300	42,500	42,500

ఏ గాజులు ఎప్పుడు వేసుకోవచ్చు?

? నేను ఓ సంస్థలో పనిచేస్తున్నా. సందర్భానుసారంగా చీరలు మొదలు పాశ్చాత్య దుస్తులూ వేసుకొస్తుంటా. వాటిమీదకు అన్నిరకాల యాక్సెసరీలు నా దగ్గర ఉన్నా... గాజుల విషయంలోనే సమస్య ఎదురవుతోంది. కేవలం మ్యాచింగ్ ఒకటే ఉంటే సరిపోతుందా. ఇతర జాగ్రత్తలూ తీసుకోవాల్సి ఉంటుందా?

- ఓ సోదరి

✔ దుస్తులకు నప్పేలా రకరకాల రంగుల్లో గాజుల్ని ఎంచుకోవడం అందరూ చేసేదే. మీరు వాటికి అదనంగా కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే... మీకంటూ ఓ స్టైల్‌స్టేట్‌మెంట్ ఉంటుంది. లెహెంగా, గాగ్రా లాంటి వాటిమీదకు మ్యాచింగ్ ఒక్కటే కాదు మెటల్ లేదా రాళ్లు పొదిగిన గాజులు బాగుంటాయి. ఒకవేళ మీరెంచుకునే లెహెంగా సంప్రదాయబద్ధంగా ఉన్నట్లయితే బంగారు లేదా లక్క గాజుల్ని ఎంచుకోవడం మంచిది. పెళ్లి, ఇతర శుభకార్యాలకు బంగారు గాజులు, వాటి మధ్య గాజు రకాలు నప్పుతాయి. గౌను, జీన్స్ వంటి పాశ్చాత్య వస్త్రధారణ వేసుకుంటుంటే ఒక కడా లేదా కాస్త పెద్దగా ఉండే ప్యాస్టీ గాజు ప్రయత్నించి చూడండి. అనార్కలీ మీదకు ముత్యాలు, రాళ్లు పొదిగిన గాజులు, మెటల్ రకాలు అదిరిపోతాయి. సల్వార్ సూట్ల మీదకు కడా, రాళ్లు పొదిగిన రకాలు ట్రెండీగా కనిపిస్తాయి. సుక్ష్మ క్రాప్‌టాప్ లేదా టాప్ వేసుకుంటు నప్పుడు ముత్యాలు పొదిగినవీ, బ్రెడ్ బ్యాంగిల్స్ చక్కగా నప్పుతాయి. చీరలు కట్టుకుంటున్నప్పుడు మాత్రం నిండుగా, చీర రంగుకు మ్యాచ్‌అయ్యేవి వేసుకుంటే చాలు. ఈసారి ఇలా మార్పులు చేసుకుని చూడండి.

డియర్ వసుంధర

నిహారికారెడ్డి
డిజైనర్

పొరుగింటి పసందు!

రసగుల్లాలు తినాలంటే కోల్‌కతాలోనే తినాలి! హలీమ్ తింటే... హైదరాబాద్‌లోనే! మరి అటుకులతో చేసిన మసాలా పోహా తినాలంటే? కట్టుమీటా మిక్చర్ తినాలంటే? అవన్నీ ఇండోర్‌లోనే తినాలి. త్వరలో భాగోళిక గుర్తింపు సాధించడానికి సిద్ధమవుతున్న ఆ రుచుల గురించి తెలుసుకుందాం...

వాహ్వా... పోహా!

మన దక్షిణాదిలో టిఫిన్ అంటే ఇడ్లీలు, దోసెలు గుర్తొచ్చినట్టు.. ఇండోర్ వాళ్లకి అటుకులతో చేసిన మసాలా పోహానే గుర్తుకొస్తుంది. ఇది మనం చేసుకునే అటుకుల ఉప్మా మాదిరిగా కాకుండా.. పుల్లగా, తియ్యగా, కరకరలాడే కారప్పూస, పచ్చి ఉల్లిపాయలతో కలిసి ప్రత్యేకమైన రుచిలో ఉంటుంది. 'జీరావాన్' మసాలాపొడి వల్లే దీనికి ఆ ప్రత్యేకమైన రుచి వస్తుందట. ఎండు మామిడిపొడి, నల్ల ఉప్పు, జీలకర్రపొడి, అల్లం పొడి, ఎర్రని కశ్మీరి మిర్చికారం వాడి ఈ మసాలాపొడిని తయారుచేస్తారు. ఈ టిఫిన్ రుచితోపాటు ఆరోగ్యవంతం కూడా కావడంతో ఇండోర్ వాసులు పోహాని చాలా ఇష్టంగా తింటారు.

ఇండోరీ పోహా:

కావాల్సినవి: అటుకులు- కప్పు, ఉల్లిపాయ- ఒకటి, టమాటా- ఒకటి, పచ్చిమిర్చి- రెండు, కరివేపాకు- రెబ్బ, పల్లీలు- రెండుచెంచాలు, జీలకర్ర- అరచెంచా, ఆవాలు- అరచెంచా, పంచదార- అరచెంచా, పసుపు- పావుచెంచా, జీరావాన్ మసాలాపొడి- అరచెంచా, ఉప్పు- తగినంత, నిమ్మరసం- రెండు చెంచాలు, నూనె- తగినంత, దానిమ్మ గింజలు- మూడుచెంచాలు, లవంగాలతో చేసిన కారప్పూస- పావుకప్పు, కొత్తిమీర- కట్ట

తయారీ: ముందుగా అటుకుల్లో తగినన్ని నీళ్లపోసి కాసేపు నానబెట్టుకోవాలి. తర్వాత నీళ్లని వడకట్టేసి ఉప్పు కలిపి పక్కన పెట్టుకోవాలి. ఒక పాన్‌లో నూనె పోసి వేడి చేసుకుని ఆవాలు, జీలకర్ర, పల్లీలు, పచ్చిమిర్చి, కరివేపాకు వేసి వేయించుకోవాలి. అందులో అటుకులు వేసి బాగా కలియపెట్టుకోవాలి. ఆపైన పంచదార, జీరావాన్ మసాలాపొడి, కొత్తిమీర తరుగు వేసుకోవాలి. పొయ్యిలట్టేసి...అటుకులపైన ఉల్లిపాయముక్కలు, టమాటా ముక్కలు, దానిమ్మ గింజలు, కారప్పూస చల్లితే ఇండోరీ పోహా సిద్ధమవుతుంది.

● కోల్‌కతా రసగుల్లాకు, కడక్‌నాథ్ చికెన్‌కు భాగోళిక గుర్తింపులు వచ్చిన తర్వాత... ఆ స్ఫూర్తితో ఇండోరీపోహా, లవంగీ సేవ్(లవంగాలతో చేసిన కారప్పూస), ఛికాంజీ, కట్టుమీరా మిక్చర్లకి ప్రత్యేక భాగోళిక గుర్తింపు తీసుకురావడానికి మధ్యప్రదేశ్‌లోని వ్యాపార సంఘాలు కృషి చేస్తున్నాయి.

చేపలు.. పులుసులోకి బాగుంటాయ్.
చికెన్.. తందూరీ చేస్తే అదిరిపోతుంది
మటన్.. కుర్మాలోకి బాగా కుదురుతుంది
రొయ్యలు.. వేపుడు వేస్తే వదిలే ప్రసక్తే ఉండదు.. వీటన్నిటి రుచినీ రెండింతలు చేసే అద్భుతం ఒకటుంది. అదే ఆవకాయ! మామిడితో జట్టు కట్టిన ఆవకాయకు.. వీటితో గానీ లంకె కుదిరిందా.. ప్రతీ వారం కొత్తావకాయ రుచి చూడొచ్చు. అప్పుడు.. పచ్చడి మెతుకులు తిన్నా.. మృష్టాన్న భోజనమే అవుతుంది.

చేపా... రొయ్యా పచ్చడి చెయ్యి!

మటన్ పచ్చడి

రాజస్థాన్ పద్ధతిలో...

కావాల్సినవి:
బోన్‌లెస్ మటన్- 500గ్రా, అల్లంవెల్లుల్లి పేస్ట్- రెండు చెంచాలు, పసుపు, ఉప్పు- తగినంత, కారం- రెండు చెంచాలు, నూనె- రెండు కప్పులు, నిమ్మకాయలు- ఆరు(రసం తీసిపెట్టుకోవాలి), వెల్లుల్లిరేకలు- నాలుగు.

విడిగా వేయించుకోవడానికి: మెంతులు- అరచెంచా, జీలకర్ర- అరచెంచా, కలోంజి- పిత్తనాలు- అరచెంచా, దనియాలు- అరచెంచా.

తయారీ: ముందుగా మెంతులు, జీలకర్ర, కలోంజి, దనియాలని వేయించి.. చల్లార్చుకుని మెత్తగా పొడికొట్టుకోవాలి. అలాగే వెల్లుల్లి రేకలని మెత్తగా రుబ్బుకోవాలి. ఒక కడాయిలో శుభ్రం చేసిన మాంసం, ఉప్పు, పసుపు, అల్లంవెల్లుల్లి పేస్ట్ వేసి అందులోని నీరంతా పోయేంతవరకూ పొయ్యిమీద ఉంచాలి. తర్వాత.. తగినంత నూనె పోసి బాగా కరకరలాడేంతవరకూ మాంసం ముక్కలని దోరగా వేయించుకోవాలి. బాగా వేగిన మాంసం ముక్కల్లో కారం, వేయించి పొడికొట్టిన మెంతిపొడి మిశ్రమం, వెల్లుల్లి ముద్ద, నిమ్మరసం వేసి నూనె పైకి తేలేంతవరకూ పొయ్యిమీద ఉంచాలి. మసాలాలు అడుగంటకుండా చూసుకోవాలి. పొయ్యిట్టేసి చల్లారిన తర్వాత గాజు సీసాలో పచ్చడిని భద్రపరుచుకోవాలి. తడి తగలకుండా ఉంటే ఎక్కువ రోజులు నిల్వ ఉంటుంది.

వంజరాల పచ్చడి

గోవా స్టైల్...

కావాల్సినవి: వంజరం చేపలు- కిలో, ఎండుమిర్చి- 25, పసుపు, నూనె- తగినంత, మిరియాలు- పది, వెనిగర్- రెండు కప్పులు, దాల్చినచెక్కలు- నాలుగు, పంచదార- చెంచా, వెల్లుల్లిపాయలు- ఒకటి పెద్దది, ఒకటి చిన్నది, అల్లం- పావుకప్పు, కరివేపాకు- ఒక రెబ్బ, సన్నగా తరిగిన అల్లంవెల్లుల్లి పలుకులు- చెంచా

తయారీ: చేపముక్కలని శుభ్రం చేసుకుని ఉప్పు, పసుపు పట్టించి కనీసం గంటపాటు పక్కనపెడితే చేపముక్కల్లోని నీరంతా బయటకు వచ్చేస్తుంది. తడి లేకుండా ముక్కలని ఆరబెట్టుకోవాలి. ఎండు మిరపకాయలని కప్పు వెనిగర్ వేసుకుని అరగంటముందు నానబెట్టుకోవాలి. ఆ ఎండుమిరపకాయలని, దాల్చినచెక్క, మిరియాలు, పంచదార, పసుపు, అల్లం ముక్కలు, వెల్లుల్లి పలుకులు వేసి మిక్సీలో మెత్తగా రుబ్బుకోవాలి. అవసరం అయితే వెనిగర్ వేసి మిక్సీ పట్టాలే కానీ నీళ్ల వెయ్యకూడదు. లోతు లేని వెడల్పాటి పెనం లేదా పాన్‌లో చేపముక్కలని రెండు వైపులా కరకరలాడేలా కాల్చుకోవాలి. ఎక్కడా పచ్చిలేకుండా చేసుకోవాలి. ఈ ముక్కలని పక్కన పెట్టుకుని ఒక కడాయిలో రెండు కప్పుల నూనె వేసుకుని అందులో కరివేపాకు, సన్నగా తరిగిన వెల్లుల్లి పలుకులు, అల్లం పలుకులు వేసి వేయించుకోవాలి. అవి వేగిన తర్వాత రుబ్బి పెట్టుకున్న ఎండుమిర్చి పేస్ట్‌ని నూనెలో వేసి నూనె పైకి తేలేంతవరకూ మరగనిస్తాలి. చివరగా వేయించిన చేపముక్కలని వేసుకుని పదినిమిషాల తర్వాత పొయ్యి కట్టేయాలి. తడి తగలకుండా చేస్తే ఈ పచ్చడి చాలా రోజులు నిల్వ ఉంటుంది.

తెలుగు వారి...

చికెన్ ఆవకాయ

కావాల్సినవి: బోన్‌లెస్ చికెన్- కేజీ, పసుపు- అరచెంచా, ఉప్పు- తగినంత, జీడిపప్పులు- పది, బాదంపప్పులు- పది, లవంగాలు- ఐదు, యాలకులు- ఐదు, నిమ్మకాయలు- ఐదు(రసం తీసి పెట్టుకోవాలి), అల్లంవెల్లుల్లి పేస్ట్- మూడు చెంచాలు, కారం- ఏడు చెంచాలు

తయారీ: చికెన్‌ని శుభ్రం చేసి చిన్నముక్కలుగా తరిగి పెట్టుకోవాలి. ముక్కలకి పసుపు, ఉప్పు పట్టించి అరగంటపాటు పక్కనపెట్టుకోవాలి. కడాయిలో నూనె వేసుకుని చికెన్ ముక్కల్లోని నీరంతా పోయి ఎర్రని రంగులోకి వచ్చేంతవరకూ వేయించుకోవాలి. వీటిని ఒక పాత్రలోకి తీసుకోవాలి. పాన్‌లో లవంగాలు, యాలకులు పొడిగా వేయించుకుని చల్లారిన తర్వాత వాటిల్లో బాదం, జీడిపప్పులు కూడా వేసుకుని మిక్సీ పట్టుకోవాలి. ముందు చికెన్ వేయించిన కడాయిలోనే తగినంత నూనె వేసుకుని అల్లంవెల్లుల్లి పేస్ట్ వేసి వేయించుకోవాలి. దీనిలో ముందే మిక్సీ పట్టుకున్న పొడిని కూడా వేసి రెండు నిమిషాల పాటు వేయించుకుని ఇందులో మాంసం ముక్కలు, కారం, ఉప్పు వేసి పొయ్యి కట్టేయాలి. వేడి చల్లారిన తర్వాత నిమ్మరసం వేసి కలుపుకొంటే చికెన్ పచ్చడి రెడీ.

మంగళూరు....

రొయ్యల పచ్చడి

కావాల్సినవి: పలిచిన రొయ్యలు- 500గ్రా, పసుపు, ఉప్పు- తగినంత, ఆవనూనె లేదా నువ్వుల నూనె- రెండు చెంచాలు

వెనిగర్ మిశ్రమం తయారీ: వెనిగర్- నాలుగు చెంచాలు, నీళ్లు- రెండు కప్పులు, ఉప్పు- రెండు చెంచాలు

మసాలాకోసం: ఎండుమిర్చి- 15, ఆవాలు- రెండున్నర చెంచాలు, జీలకర్ర- రెండు చెంచాలు, పసుపు- అరచెంచా.

తాలింపు కోసం: పచ్చిమిర్చి- మూడు, కరివేపాకు- రెండురెబ్బలు, వెల్లుల్లి రెబ్బలు- పది, అల్లం- చిన్నముక్క, ఇంగువ- అరచెంచా, నువ్వుల నూనె- రెండు చెంచాలు

తయారీ: రొయ్యలకి పసుపు, ఉప్పు పట్టించి గంటపాటు పక్కన పెట్టేయాలి. ఒక కడాయిలో కొద్దిగా నువ్వుల నూనె తీసుకుని అందులో రొయ్యలని వేయించుకోవాలి. అవి ఉడికేటప్పుడు నీరు బయటకు వస్తుంది. ఆ నీరంతా ఇంకిపోయి దోరగా కరకరలాడేంతవరకూ రొయ్యలని వేయించుకోవాలి. వీటిని ఒక ప్లేట్‌లో తీసుకుని చల్లార్చుకోవాలి. వెనిగర్ మిశ్రమం కోసం చెప్పిన నీళ్లు, ఉప్పు, వెనిగర్ మిశ్రమాన్ని ఒక్కసారి మరిగించి చల్లార్చి పెట్టుకోవాలి. ఇప్పుడు ఎండుమిర్చి, ఆవాలు, జీలకర్ర వీటిని విడివిడిగా దోరగా వేయించుకుని చల్లార్చుకుని మిక్సీలో తడి లేకుండా చూసి పసుపు, రెండు చెంచాల వెనిగర్ మిశ్రమం కూడా వేసి మెత్తగా పేస్ట్‌లా అయ్యేలా రుబ్బుకోవాలి. ఒక కడాయిలో నూనె వేసి అందులో ఇంగువ, కరివేపాకు, తరిగిన వెల్లుల్లి, అల్లం పలుకులు, పచ్చిమిర్చి వేసి వేయించుకోవాలి. దీనిలో రుబ్బి పెట్టుకున్న మసాలా మిశ్రమం వేసి అందులో నూనె వేరయ్యేంతవరకూ ఆగాలి. ఇది చల్లారిన తర్వాత వేగిన రొయ్యలు, గ్రేవీకి తగినంత వెనిగర్ మిశ్రమం రుచి చూసుకుని వేసుకుంటే రొయ్యల పచ్చడి సిద్ధం.

తమిళనాడు...

వెల్లుల్లి గుడ్డు పచ్చడి

కావాల్సినవి: ఉడికించిన గుడ్డు- రెండు(తెల్లభాగం మాత్రమే), పసుపు- తగినంత, కారం- చెంచా, ఉప్పు- తగినంత, వెనిగర్- చెంచాన్నర, దనియాలపొడి- చెంచా, మెంతిపొడి- పావుచెంచా, గరంమసాలా- అరచెంచా, వెల్లుల్లి రెబ్బలు-నాలుగు, ఎండుమిర్చి- రెండు, చింతపండుగుజ్జు- చెంచా లవంగాలు, దాల్చినచెక్క, యాలకులు కలిపికొట్టిన మసాలా- పావుచెంచా, నిమ్మరసం- చెంచా.

తయారీ: ముందుగా ఉడికించిన గుడ్లలోని తెల్లభాగాన్ని చిన్నముక్కలుగా చేసుకోవాలి. పాన్ వేడి చేసుకుని అందులో తగినంత నూనె వేసి గుడ్డు ముక్కలని వేయించుకుని పక్కన పెట్టుకోవాలి. మిక్సీలో ఎండుమిర్చి, వెల్లుల్లిరెబ్బలు, వెనిగర్, దనియాలపొడి, జీలకర్రపొడి వేసి మిక్సీ పట్టుకోవాలి. పాన్‌లో కొద్దిగా నూనె వేసి వేడి చేసుకుని అందులో ఇంగువ వేసి ముందుగా మిక్సీ పట్టిన పేస్ట్‌ని వేసుకుని బాగా వేయించుకోవాలి. దీనిని వేయించుకున్న గుడ్డు ముక్కల్లో వేసి బాగా కలిపి అప్పుడు ఉప్పు, కారం, మెంతిపొడి, గరంమసాలా, ఉడికించుకున్న చింతపండు గుజ్జు, చివరిగా నిమ్మరసం వేసుకుంటే గుడ్డు పచ్చడి రెడీ.

కొత్త పరికరం!

ఇలా చేస్తే.. 98శాతం నీరు ఆదా!

అంట్లు తోమడానికి, కాయగూరలు కడగడానికి బోలెడు నీరు కావాలి. అలాగని కడగకుండా ఉండలేం కదా! సాధారణంగా సింకుల్లో ఏకధారగా ఒకేసారి ఎక్కువ నీరు పడుతూ ఉంటుంది. అలా కాకుండా ధారని వెడల్పు చేయగలిగితే పాత్రలని తేలిగ్గా తోముకోవచ్చు. మరి ఎలా వెడల్పు చేస్తాం? ఇందుకోసం పాసెట్ స్ప్రేయరు. ప్రత్యేకమైన నాజిల్స్ మార్కెట్లో దొరుకుతున్నాయి. వీటిని కుళాయికి అమర్చుకుంటే సరి. ఇవి నీటిని ఒకే ధారలా కాకుండా తుంపర్లుగా మార్చి చాలావరకు నీటిని ఆదా చేస్తాయి.

పొరక వంట!

మసాలా జొన్న రొట్టెలు

కావాల్సినవి: జొన్నపిండి- మూడు కప్పులు, పచ్చివల్లీలు- కప్పు, ఉప్పు- తగినంత, జీలకర్ర- చెంచా, నువ్వులు- చెంచా, కొత్తిమీర- చిన్నకట్ట, కరివేపాకు- రెండు రెబ్బలు, నూనె- తగినంత **తయారీ:** ముందుగా తగినన్ని నీళ్లు తీసుకుని ఉప్పు వేసి మరిగించుకోవాలి. మిక్సీలో పచ్చిమిర్చిని పేస్ట్ చేసుకోవాలి. వల్లీల పొట్టు తీసేసి వాటినీ మిక్సీ పట్టాలి. ఒక పాత్రలో జొన్నపిండి, వల్లీలపొడి, జీలకర్ర, నువ్వులు, కొత్తిమీర తురుము, కరివేపాకు, పచ్చిమిర్చి పేస్ట్ వేసుకుని.. వేడినీళ్ల పోసుకుంటూ పిండి గట్టిగా కలుపుకోవాలి. కాస్త మందంగా రొట్టెల్లా చేసుకుని నూనెతో రెండువైపులా కాల్చుకోవాలి.

– జి. కుల్లాయమ్మ, పులివెందుల

జీరోవేస్ట్ పద్ధతిలో...

తిను రాజా!

పుటుంబంతో కలిసి హోటల్‌కి వెళ్తే ఎంత ప్లాస్టిక్ వృథా అవుతుందో తెలుసా? స్ట్రాలు, డిస్పోజబుల్ కప్పులు, వాటర్ బాటిళ్లు. ఇంకా ప్లాస్టిక్ చెంచాలు, పోర్కులు ఇలా పర్యావరణానికి హానిచేసే చెత్త బోలెడు తయారవుతుంది. అసలు చెత్త ఉత్పత్తి చేయకుండా హోటల్‌లో నడపడం సాధ్యమేనా? సాధ్యమేనని నిరూపిస్తుంది బెంగళూరులోని 'ఈట్ రాజా' అల్పాహార దుకాణం. స్ట్రాలు, ప్లాస్టిక్ గ్లాసులు ఉపయోగించకుండా పూర్తిగా భూమిలో కలిసే పాత్రల్లోనే పదార్థాలని వడ్డిస్తోంది. ఉదాహరణకి పైనాపిల్ రసం తాగాలంటే తాలిచిన పైనాపిల్‌లోనే, పుచ్చకాయలోనే అందిస్తుంది. వంటకాలని మట్టిపాత్రల్లో లేదా గాజు పాత్రల్లోనే వడ్డిస్తారు. ఎక్కడా ప్లాస్టిక్ వాడరు. ఇక పండ్ల చెత్తని కూడా వృథా చెయ్యకుండా వాటితో బయో ఎంజైమ్స్ తయారుచేసి విక్రయిస్తోంది. ఇవి సహజ సిద్ధమైన శుభ్రతా కారకాలుగా ఉపయోగపడతాయి. స్నానాల గదులు కడగడానికి... వంటిల్లు శుభ్రం చేసుకోవడానికి కూడా ఇవి ఉపయోగపడతాయి. 'ఈట్‌రాజా'ని ప్రారంభించిన ఆనంద్ గతంలో ఆర్కిటెక్ కావడంతో ఎంతో మంది పర్యావరణ ప్రేమికులతో మాట్లాడిన స్ఫూర్తితో ఈ జీరోవేస్ట్ దుకాణాన్ని ప్రారంభించానని చెబుతున్నాడు.

చాంపియన్

రజతాలతో మెరిసిన నిఖత్, హుసాముద్దీన్

దిల్లీ: థాయ్‌లాండ్ ఓపెన్ బాక్సింగ్ టోర్నీలో తెలంగాణ బాక్సర్లు నిఖత్ జరీన్ (51 కేజీలు), మహమ్మద్ హుసాముద్దీన్ (56 కేజీలు) రజతాలతో మెరిశారు. అద్భుత ప్రదర్శనతో తుదిపోరు చేరిన వీళ్లు ఫైనల్లో ఓటమిపాలయ్యారు. ఆసియా క్రీడల స్వర్ణ విజేత దాంగ్ యూన్ (చైనా)తో శనివారం ఫైనల్లో తలపడ్డ నిఖత్ 0-5తో పరాజయంపాలైంది. పసిడి పోరులో హుసాముద్దీన్ 0-5తో డెడా (డాయోలాండ్) చేతిలో ఓడాడు. మరోవైపు పురుషుల 75 కేజీల విభాగంలో ఆశిష్ కుమార్ బంగారు పతకంతో సత్తాచాటాడు. తుది పోరులో ఆశిష్ 5-0తో కిమ్ జంజే (కొరియా)పై విజయం సాధించాడు. దీపక్ (49 కేజీలు), బ్రిజేశ్ వెండి పతకాలు దక్కించుకున్నారు. మంజూ రాణి (48 కేజీలు), ఆశిష్ (69 కేజీలు), బాగ్యబాటి కచారి (75 కేజీలు) కాంస్యాలతో సంతృప్తి చెందారు.

స్వర్ణాలపై మేరీ, గౌరవ్ గురి

దిల్లీ: ప్రెసిడెంట్స్ కప్ బాక్సింగ్ టోర్నీలో భారత బాక్సర్లు మేరీకోమ్, గౌరవ్ బిధూరి స్వర్ణాలకు అడుగు దూరంలో నిలిచారు. వీళ్లిద్దరూ తమ విభాగాల్లో తుది పోరుకు అర్హత సాధించారు. ఆరుసార్లు ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచిన దిగ్గజ క్రీడాకారిణి మేరీ.. మహిళల 51 కేజీల విభాగంలో హోరాహోరీగా సాగిన సెమీఫైనల్లో 3-2తో వియత్నాంకు చెందిన అన్హ్ టో కిమ్‌పై విజయం సాధించింది. ఆదివారం ఫైనల్లో మేరీ.. ఆస్ట్రేలియా బాక్సర్ ఫ్రాంక్స్ ఏప్రిల్‌ను ఢీకొంటుంది. పురుషుల 56 కేజీల సెమీఫైనల్లో గౌరవ్‌కు కూడా గట్టి పోటీ ఎదురైంది. అతను కూడా 3-2తోనే ఫిలిప్పీన్స్‌కు చెందిన ఒగారె జుబిలార్జ్‌పై నెగ్గాడు. టోర్నీలో ఇంకో తొమ్మిదిమంది భారత బాక్సర్లు తుది పోరుకు అర్హత సాధించడం విశేషం.

కోచ్‌గా మళ్లీ రవిశాస్త్రే!

ముంబయి: రవిశాస్త్రి.. టీమ్‌ఇండియా కెప్టెన్ విరాట్ కోహ్లి ఎంతగానో మెచ్చిన కోచ్. రవిశాస్త్రిని ఎంపిక చేసిన గంగూలీ, సచిన్, లక్ష్మణ్‌లతో కూడిన కమిటీనే అయినా.. విరాట్ అభీష్టం మేరకే అతడికి దిగ్గజ త్రయం ఓటేసిందన్నది స్పష్టం. రెండేళ్లు గడిచాయి. ఇప్పటికీ విరాట్ కోరుకుంటోంది అతడినే. పైగా గత రెండేళ్లలో టీమ్‌ఇండియా ప్రదర్శన బాగుంది. అందుకే రవిశాస్త్రినే కోచింగ్ కొనసాగించాలికి రంగం సిద్ధమవుతున్నట్లుంది. కోచ్ ఎంపిక కోసం కొత్తగా నియమించిన అడ్‌హాక్ కమిటీ సభ్యుడు అన్షుమన్ గైక్వాడ్ మాటల్ని బట్టి ఇది స్పష్టమవుతోంది. "పరిశీలిస్తే బట్టి చూస్తే కోచింగ్ రవిశాస్త్రి పనితీరు చాలా బాగున్నట్టే".. టీమ్‌ఇండియా కొత్త కోచ్ నియామకం కోసం బీసీసీఐ ఏర్పాటు చేసిన అడ్‌హాక్ కమిటీలో ఓ సభ్యుడైన అన్షుమన్ గైక్వాడ్ అన్న మాటలివి. కోచ్‌గా రవిశాస్త్రిని మార్చాల్సిన అవసరం లేదని గైక్వాడ్ చూచాయిగా చెప్పేశాడు కూడా. భారత జట్టుకు కోచింగ్ పని చేసిన అనుభవం ఉన్న గైక్వాడ్ కమిటీలో కీలకంగా వ్యవహరిస్తాడని అంచనా వేస్తున్నారు. ఈ కమిటీలో దిగ్గజ ఫాస్ట్‌బౌలర్ కపిల్ దేవ్, భారత మహిళల జట్టు మాజీ కెప్టెన్ శాంత రంగస్వామి కూడా ఉన్నారు. రవిశాస్త్రికి కపిల్ సన్నిహితుడే కాబట్టి ఆయన గైక్వాడ్ అభిప్రాయంతో విభేదించకపోవచ్చు. కుంబ్లే నిష్క్రమణ అనంతరం కోహ్లి కోరుకున్నట్లుగా రవిశాస్త్రిని కోచింగ్ చేశారు. ఇప్పుడు విరాట్.. శాస్త్రినే కొనసాగించాలనే దోరణుల సంకేతాలిస్తున్నట్లు తెలుస్తోంది. రవిని మార్చడం జట్టుకు మంచిది కాదని ఓ టీసీసీఐ అధికారి అభిప్రాయపడటం గమనార్హం. కోచ్ ఎంపికలో విరాట్ పాత్ర ఉండదని అంటున్నప్పటికీ.. కోచింగ్‌కు సరిపడా పని చేయాల్సిందే అతడే కాబట్టి తన అభీష్టానికి విరుద్ధంగా వెళ్లకపోవచ్చు. భారత మాజీ ఆటగాడు రాబిన్‌సింగ్ ఇప్పటికే కోచ్ పదవి కోసం దరఖాస్తు చేసుకున్నాడు.

అడ్‌హాక్ కమిటీ సభ్యుడు గైక్వాడ్ సంకేతాలు

సాయిప్రణీత్ ఔట్

టోక్యో: జపాన్ బ్యాడ్మింటన్ ఓపెన్లో భారత్ కథ ముగిసింది. బరిలో మిగిలిన ఏకైక షట్లర్ సాయిప్రణీత్ కూడా ఓడిపోయాడు. శనివారం జరిగిన పురుషుల సింగిల్స్ సెమీఫైనల్లో సాయి ప్రణీత్ 18-21, 12-21తో టాప్ సీడ్ కెంటో మొమొట (జపాన్) చేతిలో పరాజయం చవిచూశాడు. 45 నిమిషాల్లో ముగిసిన ఈ సమరంలో తొలి గేమ్‌లో కెంటోకు గట్టిపోటీ ఇచ్చిన సాయి.. రెండో గేమ్‌లో నిలువలేకపోయాడు. తొలి గేమ్‌లో ఒక దశలో 6-11తో వెనకబడిన ప్రణీత్.. వరుసగా ఐదు పాయింట్లు సాధించి ప్రత్యర్థిని సమం చేశాడు. ఆ తర్వాత గేమ్ 18-18 వరకు హోరాహోరీ సాగినా.. కీలక సమయంలో పాయింట్లు సాధించిన కెంటో 21-18తో గేమ్ గెలుచుకున్నాడు. రెండో గేమ్ ఆరంభంలో సాయి 9-6తో ఆధిక్యం సాధించాడు. అనవసర తప్పిదాలతో ప్రత్యర్థికి పుంజుకునే అవకాశం ఇచ్చి కోలుకోలేకపోయాడు.

మెరిసిన నదీమ్

విండీస్‌పై భారత్-ఎ విజయం

నార్తాంప్టన్: లెస్టర్షైర్ స్పిన్నర్ షాబాజ్ నదీమ్ (5/47) రెండో ఇన్నింగ్స్‌లోనూ ఐదు వికెట్లతో మెరవడంతో విండీస్-ఎతో జరిగిన తొలి అనధికార టెస్టులో భారత్-ఎ 7 వికెట్ల తేడాతో విజయం సాధించింది. కెప్టెన్ బ్రూక్స్ (53) రాణించడంతో ఓ దశలో 159/3తో నిలిచిన విండీస్‌ను.. నదీమ్‌తో పాటు సిరాజ్ (3/38) విజృంభించి రెండో ఇన్నింగ్స్‌లో 180 పరుగులకే ఆలౌట్ చేశారు. అనంతరం 97 పరుగుల లక్ష్యంతో శనివారం ఇన్నింగ్స్ కొనసాగించిన భారత్.. మూడు వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని అందుకుంది. శ్రీకర్ భరత్ (28), అభిమన్యు ఈశ్వరన్ (27) రాణించారు. నదీమ్ తొలి ఇన్నింగ్స్‌లోనూ 5 వికెట్లు పడగొట్టిన సంగతి తెలిసిందే.

సాయిప్రణీత్ ఔట్

టోక్యో: జపాన్ బ్యాడ్మింటన్ ఓపెన్లో భారత్ కథ ముగిసింది. బరిలో మిగిలిన ఏకైక షట్లర్ సాయిప్రణీత్ కూడా ఓడిపోయాడు. శనివారం జరిగిన పురుషుల సింగిల్స్ సెమీఫైనల్లో సాయి ప్రణీత్ 18-21, 12-21తో టాప్ సీడ్ కెంటో మొమొట (జపాన్) చేతిలో పరాజయం చవిచూశాడు. 45 నిమిషాల్లో ముగిసిన ఈ సమరంలో తొలి గేమ్‌లో కెంటోకు గట్టిపోటీ ఇచ్చిన సాయి.. రెండో గేమ్‌లో నిలువలేకపోయాడు. తొలి గేమ్‌లో ఒక దశలో 6-11తో వెనకబడిన ప్రణీత్.. వరుసగా ఐదు పాయింట్లు సాధించి ప్రత్యర్థిని సమం చేశాడు. ఆ తర్వాత గేమ్ 18-18 వరకు హోరాహోరీ సాగినా.. కీలక సమయంలో పాయింట్లు సాధించిన కెంటో 21-18తో గేమ్ గెలుచుకున్నాడు. రెండో గేమ్ ఆరంభంలో సాయి 9-6తో ఆధిక్యం సాధించాడు. అనవసర తప్పిదాలతో ప్రత్యర్థికి పుంజుకునే అవకాశం ఇచ్చి కోలుకోలేకపోయాడు.

డిఫెండర్లు సత్తాచాటడంతో యు ముంబా తిరిగి విజయాల బాట పట్టింది. గత మ్యాచ్‌లో జైపుర్ చేతిలో ఓడిన ఆ జట్టు.. ఈ సారి పుణెరి పల్టాన్‌ను చిత్తుచేసింది. సొంతగడ్డపై ఆడిన తొలి మ్యాచ్‌లో జయకేతనం ఎగరవేసింది. ప్రొ కబడ్డీ లీగ్ ఏడో సీజన్‌లో ముంబాకు ఇది రెండో విజయం కాగా.. పుణెరికి వరుసగా రెండో పరాజయం.

ముంబా ఉడుం పట్టు

ముంబయి

ట్యాక్లింగ్‌లో చెలరేగిన యు ముంబా మరో విజయాన్ని ఖాతాలో వేసుకుంది. శనివారం జరిగిన మ్యాచ్‌లో ఆ జట్టు 33-23 తేడాతో పుణెరి పల్టాన్‌ను ఓడించింది. కెప్టెన్ పజల్ (4), సందీప్ నర్వాల్ (4), సురేందర్ సింగ్ (4) త్రయం డిఫెన్స్‌లో సత్తాచాటి ప్రత్యర్థి రైడర్లను ఓ పట్టు పట్టారు. రైడింగ్‌లో అభిషేక్ సింగ్ (5)

బంగాల్, జైపుర్ మ్యాచ్‌లో..

ఆజట్టుకున్నాడు. పుణెరి జట్టులో సుర్జీత్ సింగ్ (6), పవన్ కడియాన్ (4) మెరిశారు. ఆరంభంలో మ్యాచ్ హోరాహోరీగా సాగింది. ఇరు జట్ల ఆటగాళ్లు పాయింట్ల కోసం పోటాపోటీగా తలపడ్డారు. దాంతో తొలి 12 నిమిషాల ఆట ముగిసే సరికి రెండు జట్లు 7-7తో సమంగా నిలిచాయి. ఐతే కీలక సమయంలో పుంజుకొన్న ముంబా 11-9తో రెండు పాయింట్ల ఆధిక్యం సంపాదించి తొలి అర్ధభాగాన్ని ముగించింది. విరామం తర్వాత ముంబా డిఫెండర్లు గొప్పగా పుంజుకున్నారు. ప్రత్యర్థిని ఆలౌట్ చేసి జట్టుకు 15-10తో ఆధిక్యాన్ని అందించారు. అక్కడి నుంచి ముంబా ఆధిపత్యం కొనసాగింది. ఎక్కడా వెనకబడలేదు.

పుణెరిపై విజయం

చివరి తొమ్మిది నిమిషాల ఆట మిగిలి ఉండగా మరోసారి పుణెరిని ఆలౌట్ చేసిన ముంబా 27-17తో తిరుగులేని ఆధిక్యంలో నిలిచింది. అదే జోరు కొనసాగించి మ్యాచ్ సొంతం చేసుకుంది.

జైపుర్‌పై పైచేయి: బంగాల్ వారియర్స్‌తో ఉత్కంఠభరితంగా సాగిన మ్యాచ్‌లో జైపుర్ పింక్ పాంథర్స్ పైచేయి సాధించింది. చివరి నిమిషాల్లో కెప్టెన్ దీపక్ హుడా (6) రాణించి ప్రత్యర్థిని ఆలౌట్ చేయడంతో జైపుర్ 27-25తో బంగాల్‌ను ఓడించింది. మ్యాచ్ ఆరంభంలో 4-0తో ఆధిక్యంలో నిలిచి బంగాల్ ఆధిపత్యం ప్రదర్శించింది. ఐతే తిరిగి పుంజుకొన్న జైపుర్ 10-10తో స్కోరు సమం చేసింది. కానీ మరోసారి రైడర్లు మెరవడంతో బంగాల్ 14-10తో తొలి అర్ధభాగాన్ని ముగించింది. అదే దూకుడు కొనసాగించిన ఆ జట్టు మరో రెండు నిమిషాల్లో మ్యాచ్ ముగుస్తుండగా 24-20తో విజయం దిశగా సాగింది. ఐతే అప్పుడే జైపుర్ ఆటగాళ్లు పట్టుదలగా ఆడి మ్యాచ్‌ను తమ వైపుకు తిప్పుకున్నారు. సందీప్ ధూల్ (8) ట్యాక్లింగ్‌లో మెరివడంతో చివరి నిమిషంలో బంగాల్‌ను ఆలౌట్ చేసి 26-24తో జైపుర్ ఆధిక్యంలోకి దూసుకెళ్లి మ్యాచ్‌ను దక్కించుకుంది.

ప్రొ కబడ్డీలో ఈనాడు

దిల్లీ × హరియాణా (రా.7:30 నుంచి)
ముంబా × బెంగళూరు (రా.8:30 నుంచి)

స్టార్ స్పోర్ట్స్‌లో ప్రసారం

మనవల్లే కబడ్డీ విశ్వవ్యాప్తం

ముంబయి: కబడ్డీకి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు రావడానికి భారత ఆటగాళ్ల అంకిత భావం, ఫిట్‌నెస్ కారణమని టీమ్‌ఇండియా కెప్టెన్ విరాట్ కోహ్లి అభిప్రాయపడ్డాడు. శనివారం ప్రొ కబడ్డీ లీగ్ ఏడో సీజన్ ముంబయి అంచె పోటీలకు కోహ్లి ముఖ్య అతిథిగా హాజరై మ్యాచ్‌ను ఆరంభించాడు. "ప్రొ కబడ్డీ లీగ్ రాకతో భారత కబడ్డీలో పెను మార్పులు చోటు చేసుకున్నాయి. చిన్నప్పుడు ఆడిన ఆటకు ప్రస్తుతం ఈ స్థాయిలో ఆదరణ లభిస్తుండడం ప్రత్యేక అనుభూతినిస్తోంది. ప్రపంచంలోనే అత్యుత్తమ కబడ్డీ జట్టు మనదే కావడం గర్వకారణం. వివిధ దేశాల నుంచి ఆటగాళ్లు వచ్చి ఈ లీగ్‌లో పాల్గొంటున్నారంటే పీకేఎల్ ఎంతగా వృద్ధి చెందుతుందో అర్థమవుతోంది. భారత ఆటగాళ్ల వల్లే కబడ్డీ విశ్వవ్యాప్తమైంది" అని కోహ్లి తెలిపాడు.

యాషెస్ జట్టులో ఆర్చర్

లండన్: ప్రతిష్ఠాత్మక యాషెస్ సిరీస్‌కు ఆస్ట్రేలియా జట్టును ప్రకటించిన మరుసటి రోజే ఇంగ్లాండ్ జట్టు ప్రకటన వెలువడింది. జో రూట్ నేతృత్వంలోని 14 మంది సభ్యుల జట్టును ఇంగ్లాండ్ సెలక్టర్లు శనివారం ప్రకటించారు. బెన్ స్టోక్స్ ప్లేయర్ కెప్టెన్‌గా వ్యవహరించనున్న ఈ జట్టులో ఫాస్ట్‌బౌలర్ జోఫ్రా ఆర్చర్‌కు చోటు దక్కడమే పెద్ద విశేషం. వెస్టిండీస్‌కు చెందిన 24 ఏళ్ల ఆర్చర్.. ఈ ఏడాదే ఇంగ్లాండ్‌కు ఆడే అర్హత సంపాదించాడు. ఇంగ్లాండ్ ప్రపంచకప్ గెలవడంలో అతడిది కీలకపాత్ర. ఆ ప్రదర్శనకు బహుమానంగా టెస్టు జట్టులోనూ చోటు దక్కింది. సేరుగా యాషెస్ లాంటి గొప్ప సిరీస్‌తో అతడి టెస్టు కెరీర్ ఆరంభం కాబోతోంది. ఆయిదు టెస్టుల యాషెస్ సిరీస్ ఆగస్టు 1న ఆరంభమవుతుంది.

జట్టు: జో రూట్ (కెప్టెన్), రోరీ బర్న్స్, జో డెన్లీ, జేసన్ రాయ్, బెన్ స్టోక్స్, బట్లర్, బెయిర్‌స్టో, మొయిన్ అలీ, అండర్సన్, సామ్ కరన్, క్రిస్ వోక్స్, స్టువర్ట్ బ్రాడ్, ఆర్చర్, ఓలీ స్టోన్

మరో స్విమ్‌చలనం

ఈనాడు క్రీడావిభాగం

స్విమ్మింగ్ అనగానే గుర్తొచ్చే పేరు మైకేల్ ఫెల్ప్స్.. పూలలో అతను సృష్టించిన ప్రకంపనలు అలాంటిలాంటివి కాదు.. 23 ఒలింపిక్స్ స్వర్ణాలు సాధించిన అనితర సాధ్యుడతను. ఫెల్ప్స్ వెళ్లాక ఆ స్థానాలో మెరుపులు మెరిపించిన గజ ఈతగాడు కనబడలేదు.. కానీ చాన్నాళ్ల తర్వాత ఒక స్విమ్మర్ పూలను ఊపేస్తున్నాడు.. దిగ్గజ ఫెల్ప్స్ రికార్డులనే తుడిచి పెడుతున్నాడు.. రాబోయే టోక్యో ఒలింపిక్స్‌లో కచ్చితంగా తన పేరు మార్మోగుతుందన్న సంకేతాలు ఇస్తున్నాడు.. ఆ స్విమ్మరే కేలబ్ డ్రెస్సెల్. అమెరికా యువ సంచలనం. తాజాగా దక్షిణ కొరియాలో జరుగుతున్న ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో ఇప్పటికే ఆరు స్వర్ణాలు గెలిచి సత్తా చాటిన ఈ స్విమ్ స్టార్ ప్రత్యేకతలేంటో చూద్దాం..

డ్రెస్సెల్ పసిడి సిక్సర్

ప్రపంచ స్విమ్మింగ్ ఛాంపియన్‌షిప్

గ్వాంగ్జూ (దక్షిణ కొరియా): అమెరికా సంచలన స్విమ్మర్ కేలబ్ డ్రెస్సెల్ జోరు కొనసాగుతోంది. ప్రపంచ స్విమ్మింగ్ ఛాంపియన్‌షిప్‌లో ఆరో స్వర్ణం అతడి ఖాతాలో చేరింది. శనివారం ఒక్క రోజే మూడు స్వర్ణాలు నెగ్గాడు. 100 మీ బటర్‌ఫ్లై, 50 మీ ఫ్రీస్టయిల్ వ్యక్తిగత పసిడి పతకాలతో పాటు 4×100 మీటర్ల మిక్స్‌డ్ ఫ్రీస్టయిల్ స్వర్ణాన్ని ఖాతాలో వేసుకున్నాడు. 100 మీ బటర్‌ఫ్లైలో 49.66 సెకన్లలో లక్ష్యాన్ని చేరి పసిడి సొంతం చేసుకున్నాడు. ఇదే విభాగం సెమీస్‌లో డ్రెస్సెల్ (49.50 సె) మైకేల్ ఫెల్ప్స్ (2009లో 49.72 సె) ప్రపంచ రికార్డును బద్దలు కొట్టాడు. 50 మీటర్ల ఫ్రీస్టయిల్‌లో 21.04 సెకన్లలో లక్ష్యాన్ని చేదించి అగ్రస్థానంలో నిలిచాడు. 4×100 మీ మిక్స్‌డ్ ఫ్రీస్టయిల్‌లో డ్రెస్సెల్, జాన్, కాడ్‌పోర్డ్, సిమోనర్ కూడిన అమెరికా జట్టు 3:19.40 నిమిషాల్లో లక్ష్యాన్ని చేరి ప్రపంచ రికార్డు సృష్టిస్తూ స్వర్ణం గెలిచింది. 100 మీ ఫ్రీయిస్టల్, 50 మీ బటర్‌ఫ్లై, 4×100 మీ ఫ్రీస్టయిల్‌లోనూ అతడు స్వర్ణాలు సాధించాడు. 4×100 మిక్స్‌డ్ మెడ్లీలో రజతం నెగ్గాడు.

2017 ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో 7 స్వర్ణాలు గెలిచి ఫెల్ప్స్ రికార్డును సమం చేసిన డ్రెస్సెల్.. ఈసారి ఆరణ్ని దాటే అవకాశాలు కనిపిస్తున్నాయి.

పూర్తి పేరు: కేలబ్ డ్రెస్సెల్
పుట్టింది: ఫ్లోరిడా (అమెరికా)
వయసు: 22 ఏళ్లు. ఎత్తు: 6.3 అడుగులు
అంతర్జాతీయ పతకాలు:
24 స్వర్ణాలు, 8 రజతాలు, 4 కాంస్యాలు

అతనొక్కడే

వరుసగా రెండు ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లలో 5 కంటే ఎక్కువ స్వర్ణాలు.. బంగారు చేప ఫెల్ప్స్‌కు కూడా సాధ్యం కాని రికార్డు ఇది. డ్రెస్సెల్ మాత్రం దీన్ని సునాయాసం చేశాడు. 2017 ప్రపంచ స్విమ్మింగ్ ఛాంపియన్‌షిప్‌లో ఏడు స్వర్ణాలు గెలిచిన అతను.. ఒక ఛాంపియన్‌షిప్‌లో అత్యధిక పసిడి పతకాలు గెలిచిన ఫెల్ప్స్ రికార్డును సమం చేశాడు. తాజా ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో అప్పటిదాకా ఆరు స్వర్ణాలు నెగ్గిన డ్రెస్సెల్.. ఫెల్ప్స్ రికార్డును బద్దలు కొట్టే దిశగా కదులుతున్నాడు.

రికార్డుల వేటగాడు

స్వర్ణాలు గెలవడమే కాదు రికార్డులను బద్దలుకొట్టడం ఫెల్ప్స్ స్టయిల్.. అతని బాటలోనే వచ్చిన డ్రెస్సెల్ సైతం రికార్డుల వేటలో ఉన్నాడు. తన ఆరాధ్యం ఫెల్ప్స్ సృష్టించిన 100 మీ బటర్‌ఫ్లై రికార్డును బద్దలు కొట్టిన డ్రెస్సెల్.. మరిన్ని రికార్డులపై కన్నేశాడు.

ఒలింపిక్స్‌లోనూ..

2016 రియో ఒలింపిక్స్‌లో డ్రెస్సెల్ రెండు స్వర్ణాలు గెలిచాడు. కానీ ఇవి వ్యక్తిగత పతకాలు కాదు.. 4×100 ఫ్రీస్టయిల్, 4×100 మెడ్లే రిలే రేసులో గెలిచినవి. ఈసారి టోక్యో ఒలింపిక్స్‌లో వ్యక్తిగత స్వర్ణాలు కొల్లగొట్టాలనే పట్టుదలతో ఉన్నాడీ 22 ఏళ్ల స్విమ్మర్.

ఈత మాత్రమే కాదు

డ్రెస్సెల్‌కు స్విమ్మింగ్ మాత్రమే కాదు ఇంకా చాలా ఆటలపై పట్టుంది. మాటింగ్ అంటే చాలా ఇష్టం. గుర్రాలు నడపడం ఎంతో సరదా. సోదరుడితో కలిసి టేబుల్ టెన్నిస్ ఆడడం, సినిమాలు చూడడం అతడి వ్యాపకాలు.

అంతా స్విమ్మర్లే

డ్రెస్సెల్ ఇంట్లో అందరూ స్విమ్మర్లే. తల్లిదండ్రులు మైకేల్, క్రిస్టీనాతో పాటు ముగ్గురు సోదరులు కూడా సిమ్మర్లే. చిన్నప్పుడు నీళ్లంటే భయపడే డ్రెస్సెల్.. నెమ్మదిగా ఆ భయాన్ని వదిలేశాడు. టీనేజర్‌గా ఉన్నప్పుడే అతను రికార్డుల మీద రికార్డులు సృష్టించాడు.

పచ్చబొట్టేసుకుని..

డ్రెస్సెల్‌ను చూడగానే కనిపించేవి పచ్చబొట్టులే.. ఎడమ చేయి మీద పైనుంచి కింద వరకు పచ్చబొట్టు చేయించుకున్నాడతను. ఈ పచ్చబొట్టులోనే పళ్ల తెరిచి దాడికి సిద్ధంగా ఉండే మొసళ్లే ఉంటుంది. భుజం మీద గద్ద బొమ్మ ఉంటుంది. దాని పక్కనే ఒక ఎలుగుబంటి కనబడుతుంది. ముంజేయిపై అమెరికా పతాకం ఉంటుంది. ఒలింపిక్స్‌పై తనకున్న మమకారాన్ని చూపిస్తూ ఒలింపిక్స్ రింగులు కుడి చేతిపై పచ్చపొడిపించుకున్నాడు డ్రెస్సెల్.

బాల్కనీ కూలి.. స్విమ్మర్లకు గాయాలు

గ్వాంగ్జు (దక్షిణ కొరియా): స్విమ్మింగ్ ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొనేందుకు వచ్చిన ఎనిమిది మంది స్విమ్మర్లు ఓ నైట్ క్లబ్‌లోని బాల్కనీ కూలి గాయాలపాలయ్యారు. ఈ ఘటనలో ఇద్దరు పొరులు మరణించారు. ఈ ఘటన అర్థెట్ గ్రామానికి దగ్గర్లోని కొయెట్ ఆర్క్ నైట్ క్లబ్‌లో జరిగినట్లు స్థానిక పోలీసులు శనివారం తెలిపారు. గాయపడిన వాళ్లలో రియో ఒలింపిక్స్ స్వర్ణ విజేత, యుఎస్ వాటర్ పోలో ఆటగాడు గిల్‌క్రిస్ట్ కూడా ఉన్నాడు.

27 ఏళ్లకే టెస్టులకు రిటైర్మెంటా?

కరాచీ: ఉన్నట్టుండి టెస్టు క్రికెట్‌కు గుడ్‌బై చెప్పేసిన పాకిస్తాన్ ఫాస్ట్‌బౌలర్ మహ్మద్ ఆమిర్‌పై ఆ దేశ మాజీ ఆటగాళ్లు మండిపడ్డారు. "ఆమిర్ నిర్ణయం ఆశ్చర్యపరిచింది. 27-28 ఏళ్లకు ఓ క్రికెటర్ ఆత్యున్నత దశలో ఉంటాడు. ఈ వయసులే టెస్టుల నుంచి తప్పుకోవడమేంటో" అని దిగ్గజ ఫాస్ట్‌బౌలర్ అక్రమ్ అన్నాడు. మరో మాజీ ఫాస్ట్‌బౌలర్ షోయబ్ అక్తర్ స్పందిస్తూ.. "ఆమిర్ పాకిస్తాన్ క్రికెట్ రుణం తీర్చుకోవాల్సిన సమయమిది. నేను 27 ఏళ్ల వయసులో ఉంటే టెస్టులాడటానికి చాలా ఇష్టపడతాను. టెస్టుల్లో పాక్ తడబడుతోంది. ఆమిర్ జట్టుకు సాయం చేయాల్సింది" అన్నాడు.

ఈనాడు బిజినెస్ వారాంతం

సదా సేవలోనే

వ్యవసాయ ఉద్యోగాలపై మక్కువ చూపించని యువత!

● తయారీ రంగంపైనా ఆసక్తి అంతంతే.. ● ఐటీ, టెలికాం, ఆర్థిక సేవల దిశగా అడుగులు

ఈనాడు వాణిజ్య విభాగం

భారత్.. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశం. అంతకుముందు ఈ కీర్తి కిరీటం చైనా సొంతం. చైనా పురోగమనంలో తయారీ రంగం కీలక పాత్ర పోషిస్తే.. భారత పురోగతిలో ముఖ్య భూమిక సేవ రంగానిది. అంతేకాదు.. భారత్‌కు మరో అదనపు బలం కూడా ఉంది. అదే యువ శక్తి. మరి ఈ యువతలో ఎక్కువ మంది సేవా రంగం వైపు అడుగులు వేస్తే భారత వృద్ధి పరుగుకు బ్రేకులేవీ ఉంటాయా? కేవలం ఒక్క సేవా రంగ వృద్ధిపై ఆధారపడినంత మాత్రాన భారత్ ప్రపంచాన్ని జయించగలదా..?

ప్రపంచంలో అధిక జనాభా ఉన్న దేశాలేవీ అంటే ఎవరైనా రక్కున చెప్పే పేర్లు చైనా, భారత్ అని. అత్యధిక జనాభాను కలిగి ఉండటం ఈ రెండు దేశాలకు ఓ ప్రధాన సమస్య అయినప్పటికీ.. వీటి వృద్ధికి సానుకూల అంశం కూడా ఇదే. కార్మిక వనరులు పుష్కలంగా అందుబాటులో ఉండటమే ఇందుకు కారణం.

ప్రపంచీకరణ తెచ్చిన మార్పు..

భారత్‌లో తయారీ రంగం చెప్పుకోదగిన స్థాయిలో వృద్ధి చెందలేదనే చెప్పాలి. దీనికి విదాసపరమైన అవరోధాలు, సరఫరా సమస్యలు ప్రధాన కారణం. అందుకే ఇప్పటికీ వ్యవసాయ రంగమే చాలా మందికి జీవనాధారంగా ఉంది. అయితే ప్రపంచీకరణ ఆనంతరం సాంకేతికత, కమ్యూనికేషన్ రంగం ప్రాముఖ్యంలోకి రావడంతో భారత్‌లో పరిస్థితులు మారాయి. దేశ ఆర్థిక వ్యవస్థలో సేవా రంగ ప్రాధాన్యం పెరిగింది. క్రమక్రమంగా వ్యవసాయ, తయారీ రంగాలను వెనక్కినెట్టి ఈ రంగం ఆర్థికాభివృద్ధిని చేజిక్కించుకుంది. పైగా సేవా రంగంలోనే అత్యధిక ఉద్యోగాల సృష్టి జరుగుతుందటం, వేతనాలూ అధికంగా ఉండటంతో వ్యవసాయ, తయారీ ఉద్యోగాలపై యువత ఆసక్తి పెద్దగా కనబరచడంలేదు. ప్రస్తుతం ఎక్కువ మంది ఆసక్తి చూపుతున్న ఉద్యోగాల్లో ఐటీ సేవలు ముందు వరుసలో ఉన్నట్లు సర్వేలు చెబుతున్నాయి. బ్యాంకింగ్ సేవలు, ఆరోగ్య సంరక్షణ, టెలికాం, కమ్యూనికేషన్ ఉద్యోగాలకు ప్రాధాన్యమిచ్చే వారి సంఖ్య కూడా గణనీయంగా పెరుగుతోంది.

ఆ వృద్ధి సరిపోదు..

భారత్ ప్రపంచంలోనే దిగ్గజ ఆర్థిక శక్తిగా అవతరించాలంటే.. సేవా రంగంలో ప్రస్తుతమున్న వృద్ధి ఏమాత్రం సరిపోదని కొందరు విశ్లేషకుల అభిప్రాయం. ప్రపంచ వివిధలోల్లో గట్టిగా పోటీపడేలా దేశీయ సేవా రంగ సామర్థ్యాన్ని పెంపొందించుకుంటే జనాభాపరంగా అత్యధిక యువతను భారత్ కలిగి ఉన్న నిరూపయోగమే అవుతుంది. యువ శక్తిని సరిగ్గా వాడుకుంటేనే భారత్ ప్రపంచ శక్తిగా అవతరిస్తుందనడంలో ఎలాంటి సందేహం అక్కర్లేదు.

సాంకేతిక అంకురాలే ఆయుధం..

భారత్‌లో ప్రస్తుతం 30 కోట్ల మంది స్మార్ట్ ఫోన్ల వినియోగిస్తున్నట్లు అంచనా. మధ్యతరగతి ప్రజల ఆదాయ స్థాయిలు పెరిగాయి. ఇవన్నీ కూడా అంకుర సంస్థల ఏర్పాటుకు మార్గం చూపాయి. ఆన్‌లైన్‌లో ఆర్థిక సేవల దగ్గర నుంచి రిటైల్ వరకు పలు రకాల సేవలను అందించే సంస్థలు ఇటీవలి కాలంలో అందుబాటులోకి వచ్చాయి. వినియోగదార్ల నుంచి కూడా వీటికి బాగానే ఆదరణ లభించింది. దీంతో ఆయా సేవా రంగాల్లో ఉద్యోగాల సృష్టి పెరిగింది. సేవా రంగం ద్వారా పరోక్షంగా ప్రయోజనం పొందే విభాగాల్లోనూ ఉద్యోగావకాశాలు పెరిగాయి. పట్టణ ప్రాంతాల్లోనే కాదు గ్రామీణ ప్రాంతాల్లోనూ యువత జీవనోపాధి పొందేందుకు ఈ రంగం విశేషరీతిలో దోహద పడుతోంది. దాంతో వ్యవసాయ రంగ ఉద్యోగాలకు ప్రాధాన్యమిచ్చే వారి సంఖ్య తగ్గుతూ వస్తోంది. అయితే సేవా రంగాన్ని ప్రోత్సహించేందుకు అనువైన పరిస్థితులు కల్పిస్తూనే.. తయారీ, వ్యవసాయ రంగాల్లో కూడా ఉద్యోగావకాశాలు పెరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

42%
వ్యవసాయ రంగంలో ఉద్యోగ వృద్ధి వాటా. 1981లో ఇది 70 శాతంగా ఉంది.

31%
సేవా రంగంలో ఉద్యోగ వృద్ధి వాటా. 1981లో ఇది 17 శాతంగా ఉంది.

భారత జీడీపీ వృద్ధిలో ఆయా రంగాల వాటా..

వ్యవసాయం	15%
తయారీ	32%
సేవలు	53%

యువశక్తి లాభమెంత?.

భారత్‌లో పనిచేసే వయసున్న వ్యక్తుల సంఖ్య కంటే, ఒకరిపై ఆధారపడి జీవించే పిల్లలు, వృద్ధుల సంఖ్య తక్కువగా ఉంది. 2005-2006 నుంచి ఈ దోరణి కొనసాగుతూ వస్తోంది. 2055-56 వరకు ఇదే పరిస్థితి ఉండొచ్చని అంచనా. అంటే రాబోయే ఐదు దశాబ్దాల్లోనూ భారత్‌ను యువశక్తి నడిపించనుందన్న మాట. వాస్తవానికి జనాభా పరంగా ఇలాంటి అనుభూతులు ప్రపంచంలో ఏదేశానికి లేవు.

30%	0-14 మధ్య వయసున్న వాళ్లు
8%	60 ఏళ్లకు మించి వయసున్న వాళ్లు
62.5%	పనిచేసే వయసున్న వాళ్ల సంఖ్య
65%	2036 కల్లా మొత్తం జనాభాల్లో పనిచేసే వయసున్న వారి సంఖ్య

సాహసోపేత, చరిత్రాత్మక నిర్ణయం

విద్యుత్ వాహనాల జీఎస్‌టీ రేట్ల కోతపై వాహన పరిశ్రమ

ఢిల్లీ: విద్యుత్ వాహనాలు, వాటి ఛార్జర్లపై జీఎస్‌టీని తగ్గించేందుకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వాహన పరిశ్రమ స్వాగతించింది. దీనిని ఓ సాహసోపేత నిర్ణయంగా అభివర్ణించింది. విద్యుత్ వాహన తయారీదార్ల సంఘం (ఎస్ఎమ్ఎవీ) కూడా ఈ నిర్ణయాన్ని ప్రశంసించింది. విద్యుత్ వాహనాలపై జీఎస్‌టీని 12 శాతం నుంచి 5 శాతానికి తగ్గించేందుకు శనివారం జీఎస్‌టీ మండలి ప్రతిపాదించిన సంగతి తెలిసిందే. విద్యుత్ వాహనాల ఛార్జర్లకు కూడా జీఎస్‌టీని ప్రస్తుతమున్న 18 శాతం నుంచి 5 శాతానికి పరిమితం చేసేందుకూ సిఫారసు చేసింది. ఈ నిర్ణయంపై వాహన పరిశ్రమకు చెందిన కొందరు ప్రముఖులు ఏమన్నారంటే..

ఇదో ఓ చరిత్రాత్మక నిర్ణయం. దీనిని మేం స్వాగతిస్తున్నాం. పర్యావరణహిత వాహనవిదానాన్ని త్వరితగతంగా అందిపుచ్చుకునేందుకు ఇది ఓ ప్రోత్సాహక చర్యగా ఉపయోగపడుతుంది. ప్రభుత్వం తన హామీని నిలబెట్టుకున్నందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాం. దీని వల్ల భవిష్యత్‌లో విద్యుత్ వాహనాల కొనుగోలు విషయంలో కొనుగోలుదార్ల నమ్మకం బలపడుతుంది.

- ఎస్.ఎస్.కిమ్, మేనేజింగ్ డైరెక్టర్, సీఈవో, హ్యుండాయ్ మోటార్ ఇండియా

విద్యుత్ వాహనాల ప్రోత్సాహం దిశగా భారత ప్రభుత్వం తీసుకున్న మరో సాహసోపేత నిర్ణయం. త్రిచక్ర వాహనాలు, నాలుగు చక్రాల వాహనాల విషయంలో నిర్వహణ ఖర్చులు పోగా తగినంత ఆదాయం వస్తుందా అనే సందేహాలు తొలగి సానుకూల దృక్పథం ఏర్పడేందుకు జీఎస్‌టీ రేట్ల కోత తోడ్పడుతుంది.

- పవన్ గోయెంకా,ఎండీ, మహీంద్రా అండ్ మహీంద్రా

ఈనాడు - హైదరాబాద్

మీ దుస్తులు మా చేతుల్లో తళతళ

కూడు, గూడు, గుడ్డ... ఒక మనిషికి ప్రధానంగా కావాల్సినవి ఇవే. వీటి చుట్టూ ఎన్నో వ్యాపారాలు పుట్టుకొస్తుంటాయి. ఇందులో దుస్తులను విభజించడం ఒకటే అయితే.. వాటిని ఉతికి, మళ్లీ కొత్తవాటిలా మెరిపించేలా చేయడమూ ఒక వ్యాపారమే. దీన్ని ఒడిసిపట్టుకొని, సంప్రదాయంగా దుస్తులను ఉతికే పద్ధతికి ఆధునికత, యాంత్రికతను జోడించి వుట్టిన అంకురమే పీకేసీ లాండ్రీ సొల్యూషన్స్. మీ దుస్తులకూ ప్రాణం ఉంది.. వాటి ఆరోగ్యాన్ని సరిగ్గా కాపాడాలి.. మేము ఆ పనే చేస్తున్నాం అంటున్నారు.. ఈ సంస్థ వ్యవస్థాపకులు ప్రేమంత్ కుందుర్తి, చైతన్యలు. తాము వ్యాపారం చేయడమే కాదు.. కొత్తగా లాండ్రీ సేవలను ప్రారంభించేవారికీ తోడుగా ఉంటున్నారు ఈ సంస్థ గురించి వారు ఇలా వివరిస్తున్నారు...

మేమిద్దరమూ మెకానికల్ ఇంజినీరింగ్‌లో టీటెక్ చేశాం. ఆ తర్వాత ఎంబీఏ పూర్తి చేశాం. మా ఇద్దరిదీ ఒకటే ఆలోచన. ఏదైనా వ్యాపారంలోకి అడుగు పెట్టాలి. ఆ సమయంలో మమ్మల్ని ఆకర్షించింది దుస్తుల వ్యాపారం. ఇందులో ఎన్నో అవకాశాలు ఉన్నాయని అనుకున్నాం. దుస్తులను డిజైన్ చేయడం, వాటిని ఉత్పత్తి చేయడంలాంటివన్నీ చేయాలని అనుకున్నాం. దీనికోసం విభిన్న దుస్తులపై కాస్త పరిశోధన చేశాం. అప్పుడే మాకు తెలిసింది.. దుస్తులను సరిగ్గా నిర్వహిస్తేనే ఎక్కువ కాలం మన్నుతాయనీ.. ప్రస్తుతం ఉన్న సంప్రదాయ పద్ధతుల్లో ఇది సాధ్యం కాదన్న సంగతి.

చైతన్య, ప్రేమంత్ కుందుర్తి

దుస్తులను ఉతికే డ్రై క్లీనింగ్ వ్యాపారాన్ని చేసేవారు ఎంతోమంది ఉన్నారు.. కానీ, వారిలో కల్పితమైన సూత్రాలు పాటించి, దుస్తులను శుభ్రం చేసేవారు తక్కువే. అదే మాకు వ్యాపార అవకాశాన్ని కల్పిస్తుందని నమ్మాం. ఇలా మా ఇద్దరి పేరుమీదా కలిపి పీకేసీ లాండ్రీ సొల్యూషన్స్ అనే సంస్థను 2015లో ప్రారంభించాం.

మొదట మాది అగ్రిగేటర్ కంపెనీ. అంటే.. డ్రై క్లీనింగ్ వ్యాపారం నిర్వహించే వారికి మేము సేవలను అందించే వాళ్లం. కానీ, ఇది అంతగా పేరు తీసుకురాలేదు. దీంతో మేమే నేరుగా దుస్తులను ఉతికే ఏర్పాట్లు చేసుకునేందుకు యూనిట్లను ఏర్పాటు చేయాలని నిర్ణయించుకున్నాం.

మేము ప్రత్యేకం.. ఎందుకంటే...

సాధారణ డ్రై క్లీనింగ్‌తో పోలిస్తే మేము చాలా ప్రత్యేకం. ఉదాహరణకు ఒక ఖరీదైన దొక్కాను డ్రై క్లీనింగ్‌కు ఇస్తే.. దాన్ని వాడిన ప్రతిసారీ దాన్ని తిరిగి డ్రై క్లీనింగ్‌కు ఇవ్వాలి. కానీ, మా దగ్గర అలాకాదు.. ఒకసారి డ్రై క్లీనింగ్ చేస్తే, మళ్లీ మూడు నెలలకు మాత్రమే ఆ అవసరం ఏర్పడుతుంది. ఈ మధ్యలో సాధారణంగా ఉతికినా ఎలాంటి ఇబ్బందీ ఉండదు. అవసరమైతే కాస్త గంజి పొడి వేసుకుంటే చాలు. కొత్తగా మెరుస్తాయి.

ఏ దుస్తులను ఎలా ఉతికి, శుభ్రం చేయాలి.. వాటికి నీటిని వాడాలా.. రసాయనాలు వాడాలా.. ఇలా ఒక్కో దుస్తుల రకం, రంగును బట్టి ప్రత్యేకంగా చూస్తాం. ఇదంతా మా దగ్గర పనిచేసేవారికి ప్రత్యేకంగా శిక్షణ ఇస్తాం. పర్యావరణహితంగా ఉండే డిటర్జెంట్లు, బైట్ పెట్రోల్, అనుమతించిన ఇతర రసాయనాలను వాడుతాం. ఇలా చేయడం వల్ల దుస్తుల సగటు జీవితకాలం పెరుగుతుంది.

ఎలా సేకరిస్తామంటే..

పీకేసీ లాండ్రీ వెబ్‌సైట్, మొబైల్ యాప్, వాట్సాప్, ఫోన్ ఇలా పలు మార్గాల్లో దుస్తులను సేకరిస్తున్నాం. ముఖ్యంగా గేటెడ్ కమ్యూనిటీల్లో వారానికి ఒక రోజు వెళ్లి దుస్తులను సేకరిస్తున్నాం. ఒక్కో ప్రాంతానికి ఒక్కో రోజును ప్రత్యేకించాం. దుస్తులను సేకరించేటప్పుడే వాటికి ఒక ప్రత్యేక కోడ్‌తో ట్యాగ్‌నూ అమరుస్తాం. దుస్తులను బట్టి వసూలు చేసే ధరలు మారిపోతుంటాయి. ఎక్కువగా ప్యాకేజీలను అందిస్తున్నాం. రూ.599 నుంచి రూ.1,999 వరకూ ప్యాకేజీలు అందిస్తున్నాం.

ఇప్పటివరకూ రూ.30లక్షలు

లాండ్రీ సేవలను ప్రారంభించడం అంత ఆషామాషీ కాదని మాకు అర్థం అయ్యింది. కానీ, ఇందులో ఉన్న అవకాశాలను ఏ మాత్రం విడిచిపెట్టకూడదని నిర్ణయించుకున్నాం. అందుకే, పెట్టుబడులు రాకపోతుల దగ్గర్నుంచే రూ.30లక్షల వరకూ సేకరించి పెట్టుబడులు పెట్టాం. ఇప్పుడు మా వ్యాపారం బాగానే సాగుతోంది.

వ్యాపారం ఎలా ఉంది...

ప్రస్తుతం మేము గేటెడ్ కమ్యూనిటీలతోనూ.. విల్లాలు, సర్వీస్ అపార్ట్‌మెంట్లతో పాటు, హోటళ్లు, రిసార్ట్స్ తదితరాలతో ఒప్పందాలు కుదుర్చుకున్నాం. రిటైల్‌లో సగటున రోజుకు 500 దుస్తులను సేకరించి, ఉతికి ఇస్తున్నాం. వ్యాపార సంస్థల నుంచి రోజుకు 8,000 వరకూ దుస్తులు మా దగ్గరకు వస్తున్నాయి. నెలకు రూ.5వేలు సంపాదించే స్థితి నుంచి.. ఇప్పుడు రోజుకు రూ.30వేల వరకూ ఆర్జిస్తున్నాం..

అంకురం

పీకేసీ లాండ్రీ సొల్యూషన్స్

ఇతరులకూ సాయం..

కొత్తగా రెండు లాండ్రీ యూనిట్లు పుట్టుకొస్తుంటే... మూడు మూతపడుతున్నాయి. ప్రస్తుతం లాండ్రీ సంస్థల పరిస్థితి ఇది. ఎన్నో యూనిట్లు మూతపడి ఉన్నాయి. ఈ రంగంలో ఉన్న వ్యాపార అవకాశాలను గుర్తించి, ముందుకొస్తున్న వారిని మేమూ ప్రోత్సహించేందుకు ఒక కన్సల్టెన్సీ సేవలను కూడా ప్రారంభించాం. కొత్తగా ఈ వ్యాపారంలోకి రావాలనుకునేవారికి అన్ని రకాల సహాయ, సహకారాలనూ అందిస్తున్నాం. రూ.15లక్షల దాకా పెట్టుబడి పెట్టగలిగి, సొంతంగా ఆ యూనిట్‌నను నిర్వహించుకునేందుకు ఆసక్తి ఉన్నవారికే ప్రాధాన్యం ఇస్తున్నాం. గుంటూరు, విశాఖపట్నంలో ఇలాంటివి త్వరలోనే ప్రారంభం కానున్నాయి. చెన్నై, బెంగళూరులకు విస్తరించేందుకు ప్రయత్నిస్తున్నాం. పాత దుస్తులను సేకరించి, వాటిని ఆనాదలకూ, పేదవారికీ అందించే సామాజిక బాధ్యతనూ నిర్వహిస్తున్నాం.

ఐసీఐసీఐ బ్యాంక్ లాభం రూ.1908 కోట్లు

తగ్గిన నిరర్థక ఆస్తులు

ముంబయి: ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో ఐసీఐసీఐ బ్యాంక్ ఏకీకృత నికర లాభం రూ.2,513.69 కోట్లుగా నమోదైంది. అంతక్రితం ఏడాది ఇదే సమయంలో లాభం రూ.4,93 కోట్లు మాత్రమే. కాగా, స్టాండలోన్ పద్ధతిలో చూస్తే బ్యాంకు నికర లాభం రూ.1,908 కోట్లకు చేరింది. జూన్ 2018లో రూ.119 కోట్ల నికర నష్టం వాటిబాదం గమనార్హం. బ్యాంకు ఆస్తుల నాణ్యత మెరుగవడంతో ఈ సారి లాభం నమోదు చేయగలిగింది.

మెరుగైన నికర వడ్డీ మార్జిన్

బ్యాంకు నికర వడ్డీ ఆదాయం 26.8 శాతం వృద్ధి చెంది రూ.7,737 కోట్లుగా చేరుకుంది. నికర వడ్డీ మార్జిన్ 3.19 శాతం నుంచి 3.61 శాతానికి చేరడం; రుణాల వృద్ధి 18 శాతం వృద్ధి చెందడం ఇందుకు దోహదం చేసింది. 'నికర నిరర్థక ఆస్తులు తగ్గడంతో వడ్డీ ఆదాయం వచ్చే ఆస్తులు పెరిగాయి. దీంతో నికర వడ్డీ మార్జిన్ పెరిగిందని కార్పొరేట్ కాల్‌లో బాగంగా బ్యాంకు బాబీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సందీప్ బాత్రా, గ్రూప్ సీఎఫ్ఓ రాకేశ్ రూపా పేర్కొన్నారు.

అంచనాలివ్వలేదు కానీ..

భవిష్యత్ అంచనాలను ఉన్నతాధికారులు ప్రకటించలేదు. అటు ఆస్తుల నాణ్యతపై కానీ, రుణ వృద్ధి విషయంలో కానీ అంచనాలు ఇవ్వలేదు. కేవలం వ్యవస్థతో పోలిస్తే వేగవంతమైన వృద్ధిని నమోదు చేయగలమని తెలిపారు. మరోపక్క, వడ్డీ రేట్ల కోత ప్రయోజనాలను రుణస్వీకర్తలకు బదిలీ చేస్తామని స్పష్టం చేశారు.

తగ్గిన నిరర్థక ఆస్తులు

సమీక్షిస్తున్న త్రైమాసికంలో రూ.2,779 కోట్ల స్థూల నిరర్థక ఆస్తులు బత చేరాయి. (రిటైల్ విభాగంలో రూ.1,511 కోట్లు, కార్పొరేట్, ఎస్ఎమ్ఈ విభాగంలో రూ.1,268 కోట్లు దొప్పున నమోదయ్యాయి.) ఇవి అంతక్రితం ఏడాది ఏప్రిల్-జూన్‌లో నమోదైన రూ.3,547 కోట్లతో పోలిస్తే తక్కువే. జూన్ త్రైమాసికంలో రూ.2,200 కోట్ల మొండి బకాయిలను బ్యాంకు రద్దు చేసింది.

ఎన్‌బీఎఫ్‌సీలకిచ్చింది తక్కువే..

బ్యాంకింగేతర ఆర్థిక సంస్థ(ఎన్‌బీఎఫ్‌సీ)లకు ఇచ్చిన రుణాలు పెద్దగా లేవని.. ఆ ఖాతాల కోసం ఎటువంటి కేటాయింపులను పక్కనపెట్టలేదని బ్యాంకు అంటోంది. మొత్తం మీద కేటాయింపులు రూ.5,971 కోట్ల నుంచి రూ.3,495 కోట్లకు తగ్గాయని.. రుణ వ్యయాలు 1.2-1.3 శాతం శ్రేణిలో ఉండొచ్చని తెలిపింది. స్థూల నిరర్థక ఆస్తులు 8.81 శాతం నుంచి 6.49 శాతానికి, నికర నిరర్థక ఆస్తులు 4.19 శాతం నుంచి 1.77 శాతానికి తగ్గాయి. దీంతో ప్రొవిషన్ కవరేజీ నిష్పత్తి 74 శాతానికి పైగా చేరింది. రుణ పరిష్కారాలు జరగడంతో పాటు, అదనంగా నిరర్థక ఆస్తులు బత చేరడం తగ్గడంతో ఈ మెరుగుదల సాధించినట్లు బ్యాంకు వివరించింది. మరోపక్క, ఎటువంటి మూలధన సమీకరణ ప్రణాళికలు లేవని బ్యాంకు యాజమాన్యం ఈ సందర్భంగా పేర్కొంది.

ఏప్రిల్-జూన్ త్రైమాసిక ఫలితాలు

(రూ.కోట్లలో)

కంపెనీ	నికర లాభం(నష్టం) 2019-20	నికర లాభం(నష్టం) 2018-19	మొత్తం ఆదాయం 2019-20	మొత్తం ఆదాయం 2018-19
ఎస్కార్ట్స్★	87.66	121.07	1,458.38	1,546.67
బైప్రకాశ్ వెంచర్స్★	(95.52)	19.75	1,084.64	1,130.79
హావెల్స్ ఇండియా	177.09	211.16	2,756.50	2,629.94
ఎరిస్ లైఫ్‌సైన్సెస్ ★	84.05	71.15	271.12	254.28
జేపీ ఇన్‌ఫ్రాటెక్	(448.09)	(319.82)	669.56	432.31

★ ఏకీకృత

27న పారంగేటు అమ్మకం ధరలు (నెక్)

(100కు దూదియాలలో)

కోడిగుడ్లు		
హైదరాబాద్	305	పరంగల్ 308
చిల్లర(ఒక గుడ్డు)	3.65	విశాఖపట్నం 350
బెంగళూరు	340	చెన్నై 360
28వ తేదీకి		చిత్తూరు 353
విజయవాడ	315	నమక్కల్ 350
గోదావరి	310	

నట్టింట్లో నెట్‌ఫ్లిక్స్

వాల్ట్ డిస్నీ, అమెజాన్ ప్రైమ్‌లకు గట్టి పోటీనిచ్చేందుకే

ఒరేయ్ చింటూ.. ట్యూషన్‌కు వెళ్లరా అంటూ అమ్మ.. ఉండమ్మా.. నెట్‌ఫ్లిక్స్‌లో సినిమా చూస్తున్నా.. అంటూ సమాధానం. కోడలు పిల్లా సీరియల్ పెట్టవే.. అంటూ అత్తగారు.. ఎందుకూ తర్వాత అమెజాన్ ప్రైమ్‌లో చూసుకుందురులే.. అంటూ జవాబు.

జిగ్ బాస్ చూడ్డామంటే.. ఆ టైమ్‌లో క్లయింట్ నుంచి ఫోన్లు.. వాపోయిన సహోద్యోగి.

ఏం కాదోయ్.. ఎంచక్కా హాట్‌స్టార్‌లో నీకిష్టం వచ్చినపుడు చూసుకో.. అంటూ సలహా..

ఇదీ మన డిజిటల్ ప్రపంచం. భారత్‌లో అవకాశాలను గమనించిన నెట్‌ఫ్లిక్స్ ఇక్కడ వినియోగదార్లను పెంచుకోవడం ద్వారా తన పోటీదార్లకు గట్టి సవాలు విసరడానికి సిద్ధమవుతోంది. ఈ ఏడాది భారత్‌లో తన వినియోగదార్ల సంఖ్యను 41 లక్షలకు పెంచుకుని అమెజాన్ ప్రైమ్(44 లక్షలు) దరిదాపుల్లోకి రావాలని భావిస్తోంది. ఆడిగా వినియోగదార్లను ఆకట్టుకునేందుకు సిద్ధమవుతోంది. ఇప్పటికే వాల్ట్ డిస్నీ, అమెజాన్,కామ్ వంటి అంతర్జాతీయ దిగ్గజాలతో పోటీ పడుతున్న ఈ సంస్థకు ఇతర బ్రాండ్‌కాస్టర్లు, బాలీవుడ్ ప్రముఖులతో ఒప్పందాలు చేసుకున్న సంస్థల నుంచి కూడా సవాలు ఎదురవుతోంది.

అవకాశాలు అపారం: స్మార్ట్ ఫోన్ సంఖ్య బ్రాడ్‌బ్యాండ్ వినియోగం పెరగడంతో భారత్‌లో స్ట్రీమింగ్ సేవలకు మంచి గిరాకీ ఏర్పడుతోంది. ప్రస్తుతం ఈ కంపెనీకి ప్రపంచ వ్యాప్తంగా 15 కోట్ల మంది వినియోగదార్లుండగా.. అమెరికా, బ్రెజిల్, కెనడాలు అతిపెద్ద మార్కెట్లుగా ఉన్నాయి. ఆసియా-పసిఫిక్ ప్రాంతంలోని ఆస్ట్రేలియాలో కంపెనీ మంచి విజయాన్ని సాధించింది. అయితే ఈ మార్కెట్లతో పోలిస్తే భారత్ మార్కెట్ చిన్నదే. ధర ఎక్కువ పెట్టడానికి మనం ఇష్టపడం. ఈ నేపథ్యంలోనే మొబైల్ వినియోగదార్ల కోసం సగం ధరకే సబ్‌స్క్రిప్షన్‌ను ఇవ్వాలని ఈ కంపెనీ భావిస్తోంది. తద్వారా వినియోగదార్లను పెంచుకోగలమని భావిస్తోంది. కానీ మార్జిన్లను ఎంత వరకు కాపాడుకుంటుందన్నదే అసలు ప్రశ్న. క్రికెట్ మ్యాచ్‌లను లైవ్ స్ట్రీమింగ్ ఇవ్వడం ద్వారా హాట్‌స్టార్ తన వినియోగదార్లను పెంచుకుంటోన్న సంగతి తెలిసిందే.

స్థానిక సంస్థలతోనూ గట్టి పోటీ

మరో వైపు అమెజాన్, హాట్‌స్టార్‌లతో పాటు స్థానికంగా ఉన్న జీ ఎంటర్‌టైన్‌మెంట్, బాలాజీ టెలీఫిల్మ్స్ వంటివి కూడా తమ కంటెంట్‌ను పెంచుకుంటూ నెట్‌ఫ్లిక్స్‌కు సవాలు విసురుతున్నాయి. సినిమాలు, ప్రత్యేకమైన టీవీ కంటెంట్‌తో పాటు 90కి పైగా లైవ్ ఛానళ్లను జీ అందిస్తోంది. చాలా తక్కువ రుసుముకు 12 భాషల్లో కంటెంట్‌ను అందిస్తోంది. భారతీ ఎయిర్‌టెల్ వినియోగదార్లకు పాక్షికంగా ఉచితంగా సేవలందిస్తోంది. ఇక బాలాజీ టెలీఫిల్మ్స్‌తో ఒప్పందం చేసుకుని సినిమా, టీవీ స్ట్రీమింగ్ వంటివి జియో అందిస్తోంది. మరో పక్క, యప్ టీవీ, హంగామా వంటివి కూడా తమ లైబ్రరీ, ఒరిజినల్ ప్రోగ్రామింగ్‌లను విస్తరిస్తూ మార్కెట్ వాటాను పెంచుకుంటున్నాయి.

మొబైల్ వినియోగదార్ల కోసం.. కొత్త ప్లాన్

ఈ నేపథ్యంలో నెట్‌ఫ్లిక్స్ రూ.199తో ప్రత్యేక మొబైల్ పథకాన్ని ప్రకటించింది. భారతీయుల కోసం తీసుకొచ్చిన ఈ పథకం కింద ఆపరిమిత ఎస్‌డీ కంటెంట్‌ను వీక్షించవచ్చు. మామూలుగా అయితే ఈ కంపెనీ సబ్‌స్క్రిప్షన్ రూ.500తో ప్రారంభమవుతోంది. కానీ ఆ ధరను తగ్గించక తప్పదేమో. భారతీయులు ఖరా కంటెంట్‌కు డబ్బులు చెల్లించేందుకు ఇష్టపడడం లేదని.. అందుకే తక్కువ ధరకు కంటెంట్‌ను ఇవ్వడానికి సిద్ధమయ్యాం అని నెట్‌ఫ్లిక్స్ అంటోంది. అయితే బాలీవుడ్ సినిమాలకు చెల్లించడానికి మాత్రం సిద్ధపడతారు కాబట్టి.. ఆ దిశగా అడుగులు వేస్తోంది. కంటెంట్ పరంగా రాజీ పడకూడదని భావిస్తోంది. వాటిపై ఎంత పెట్టుబడులు పెడుతున్నదీ బయటకు చెప్పనప్పటికీ.. అయిదు భారీ సిరీస్‌లను ప్రకటించింది.

ఇందులో హౌస్ బాన్, అనుపమ్ శర్మలు ప్రొడ్యూసర్లుగా ఉన్న రెండు సిరీస్‌లు కూడా ఉన్నాయి.

5 బి.డాలర్లు
2023 కల్లా వీడియో ఆన్ డిమాండ్ మార్కెట్ వాటాపై అంచనా. గతేడాది ఇది 500 మిలియన్ డాలర్లుగా ఉంది.

82.9 కోట్లు
2022 కల్లా భారత్‌లో స్మార్ట్‌ఫోన్ల వినియోగదారుల సంఖ్య.

15 కోట్లు
ప్రపంచవ్యాప్తంగా 190 దేశాల్లో నెట్‌ఫ్లిక్స్‌కున్న పెయిడ్ వినియోగదారుల సంఖ్య. ఈ ఏడాదిలో భారత్‌లోని ఈ కంపెనీ వినియోగదార్ల సంఖ్య 41 లక్షలకు చేరవచ్చని ఒక అంచనా.

సిరి

గత ఆర్థిక సంవత్సరానికి (2018-2019) సంబంధించిన ఆదాయపు పన్ను రిటర్నులను దాఖలు చేయడానికి చివరి తేదీ ఆగస్టు 31. పన్ను వర్తించే ఆదాయం ఉన్న ప్రతి ఒక్కరూ రిటర్నులు దాఖలు చేయాల్సిన అవసరం ఉంటుంది. వచ్చిన మొత్తం ఆదాయాలు, మీ పెట్టుబడులు, పన్ను మినహాయింపు కోసం చేసిన పొదుపులు ఇలా అన్ని ఆధారాలనూ సిద్ధంగా ఉంచుకోవాలి. రిటర్నులు దాఖలు చేసేప్పుడు కేవలం వేతనం ద్వారా వచ్చిన ఆదాయాన్నే కాకుండా.. అదనపు ఆదాయాలనూ ప్రత్యేకంగా చూపించాలి. అవేమిటి? వాటిని ఎలా గణించాలి తెలుసుకుందాం!

ఈ ఆదాయాలనూ లెక్క చూపాలి...

వేతనం ద్వారా ఆదాయాన్ని ఆర్జించే వారికి యాజమాన్యం పారం 16ను ఇస్తుంది. ఆదాయపు పన్ను రిటర్నులు దాఖలు చేసేప్పుడు ఆదాయం ఎంత అనేది గణించేందుకు ఇది సరిపోతుంది. అయితే, పారం 16లో పొందుపర్చని ఆదాయాలనూ ఇన్‌కం ట్యాక్స్ రిటర్ను (ఐటీఆర్)లో పొందుపర్చాలి. లేకపోతే మొత్తం ఆదాయాన్ని గణించడంలో పొరపాటు చేసినట్టే అవుతుంది.

ఆర్థిక సంవత్సరంలో మనకు తెలియకుండానే కొన్ని ఆదాయాలను ఆర్జిస్తూ ఉంటాం. ఇవన్నీ పారం 16లో నమోదు కావు. వీటన్నింటినీ ఆదాయపు పన్ను కోసం పరిగణనలోనికి తీసుకోవాల్సిందే. సాధారణంగా మనకు ఎలాంటి ఇతర ఆదాయాలు వస్తుంటాయి.. వాటిపై పన్ను ప్రభావం ఎలా ఉంటుందో గమనిద్దాం!

నగదు వెనక్కి...

నగదు వెనక్కి.. ఆదేనండీ.. క్యాష్ బ్యాక్.. మనల్ని ఎక్కువగా ఆకర్షించే పదం ఇది. ఏదైనా కొనుగోలు చేసేప్పుడు.. నగదు వెనక్కి వస్తుందా అనేది ఎంతో ఆసక్తిగా గమనిస్తుంటాం. ముఖ్యంగా ఈ-కామర్స్ వెబ్‌సైట్లు, పేమెంట్ యాప్స్, క్రెడిట్ కార్డుల నుంచి సాధారణంగా నగదు వెనక్కి వస్తుంటుంది. క్యాష్ బ్యాక్ వస్తుందన్న ఉద్దేశంతో చాలామంది నగదు బదిలీ సేవల కోసం పేమెంట్స్ యాప్ సేవలను వినియోగించుకుంటారు.. ఉదాహరణకు మీరు ఒక ఫుడ్ యాప్ నుంచి రూ.500 విలువైన ఆహారపదార్థాలను కొనుగోలు చేశారనుకుందాం. దీనికి రూ.50 నగదు వెనక్కి వచ్చిందనుకుందాం.. ఈ మొత్తం మీరు ఎలా చెల్లించారన్నదాన్ని బట్టి.. మీ బ్యాంకు ఖాతా, ఈ వ్యాలెట్, క్రెడిట్ కార్డు ఖాతాలకు వచ్చి జమ అవుతుంది. మరి, ఈ మొత్తాన్ని ఆదాయాన్ని ఎలా పరిగణించాలా? ఆదాయపు పన్ను రిటర్నులలోనూ చూపించాల్సి వస్తుందా? వ్యక్తిగత పన్ను చెల్లింపుదారులకు ఇలా వచ్చే మొత్తాన్ని బహుమతులుగా పరిగణిస్తారు. ఇలా నగదు వెనక్కి రూపంలో వచ్చిన మొత్తం అంతా కలిపి ఒక ఆర్థిక సంవత్సరంలో రూ.50,000లకు మించితే.. అప్పుడు ఆదాయపు పన్ను చట్టం సెక్షన్ 56 (2) ప్రకారం ఆ ఆదాయాన్ని లెక్క చూపాల్సి ఉంటుంది. ఈ మొత్తాన్ని 'ఇన్‌కం ఫ్రం అదర్ సోర్సెస్' కింద పేర్కొనాలి. అంటే.. నగదు వెనక్కి రావడం, ఇతర రివార్డులు, బహుమతులు అన్నీ కలిపి రూ.50,000లకు లోపు ఉన్నప్పుడు ఎలాంటి పన్ను చెల్లించక్కర్లేదు.

రివార్డు రూ.5వేలు దాటితే..

మీ యాజమాన్యం మీకు ఏదైనా బహుమతిని ఓచర్ కింద ఇచ్చినప్పుడు.. ఆ మొత్తం రూ.5,000లకు మించినప్పుడు దీన్ని ఆదాయపు పన్నును గణనలోనికి పరిశీలించాలి. ట్యాక్స్ రూల్ 3(7)(iv) ప్రకారం దీన్ని ఆదాయంగా చూపించాలి. అదే విధంగా స్నేహితులు, బంధువుల దగ్గర్నుంచి రూ.50,000లకు మించి గిఫ్ట్ వౌచర్స్‌ను స్వీకరించినా 'ఇన్‌కం ఫ్రం అదర్ సోర్సెస్' కింద చూపించాలి. అయితే, జీవిత భాగస్వామి, తోబుట్టువులు, పిల్లలకు ఇచ్చిన బహుమతులుకు వారి చేతుల్లో మినహాయింపు వర్తిస్తుంది. అయితే, ఆ బహుమతుల ద్వారా ఏదైనా ఆదాయం వచ్చినప్పుడు మొత్తం ఆదాయంలో కలిపి చూపించాల్సిన అవసరం ఉంటుంది. అప్పుడు వ్యక్తులకు వర్తించే పన్ను శ్లాబులను బట్టి, పన్ను చెల్లించాలి. స్నేహితులు, బంధువుల నుంచి బహుమతులు పొందడం ఆనందమే.. అదే సమయంలో వాటిపై వర్తించే పన్ను విషయంలోనూ కాస్త జాగ్రత్తగా ఉండండి.

ఈ-వ్యాలెట్లతో..

మొబైల్ ఫోను ద్వారా నగదు బదిలీ చేసేందుకు చాలామంది ఈ-వ్యాలెట్లు, యూపీఐలను ఎంచుకుంటున్నారు. కొన్నిసార్లు స్నేహితులకు తిరిగి చెల్లించాల్సిన అప్పులూ వీటిద్వారానే తీర్చేస్తున్నారు. ఉదాహరణకు.. మీరు ఒక హోటల్‌కు వెళ్లారు.. అక్కడ మొత్తం బిల్లును మీరు చెల్లించారు.. ఆ తర్వాత మీ మిత్రులందరూ.. మీకు ఆ డబ్బును పంపించారనుకుందాం.. అప్పుడు ఆ డబ్బును ఆదాయపు పన్ను లెక్కల్లో ఎలా చూపించాలి? ఇలా స్నేహితులు పంపించింది బహుమతిగానే పరిగణిస్తారు. అయితే, రూ.50,000 వరకూ బహుమతులుకు ఎలాంటి ఇబ్బందీ లేదు. ఆ మొత్తం దాటినప్పుడే చిక్కులు వస్తాయి. స్నేహితుల మధ్య పెద్ద మొత్తంలో డబ్బు చేతులు మారినప్పుడు మాత్రం వాటిని బహుమతులుగానే పరిగణిస్తారు. నిబంధనల ప్రకారం వాటికి లెక్క చూపాల్సిందే. అయితే, మీకు రావాల్సిన బాకీలకు సంబంధించిన డబ్బు.. ఈ - వ్యాలెట్లు, పొదుపు ఖాతాలోకి వచ్చి జమైతే.. ఆ మొత్తాన్ని చూపించాల్సిన అవసరం లేదు. ఒకవేళ ఆదాయపు పన్ను శాఖ ఈ మొత్తాలపై ఏదైనా వివరణ కోరే అవకాశం ఉండవచ్చు. ఇలాంటప్పుడు ఆధారాలు చూపించేందుకు మీ దగ్గర్నుంచి అప్పు తీసుకొని, తిరిగి చెల్లించిన వారి నుంచి రశీదులుంటివి తీసుకోండి.

పొదుపు ఖాతా నుంచి..

బ్యాంకు పొదుపు ఖాతాలో ఉన్న మొత్తానికి వచ్చే వడ్డీపై రూ.10,000 వరకూ సెక్షన్ 80టీటీఏ ప్రకారం మినహాయింపు వర్తిస్తుంది. ఈ పరిమితికి దాటి వడ్డీ ఆదాయం వచ్చినప్పుడు దాన్ని వ్యక్తిగత ఆదాయం కింద పరిగణలోనికి తీసుకొని, వర్తించే ఆదాయపు పన్ను శ్లాబులను బట్టి, పన్ను చెల్లించాల్సి వస్తుంది. పిక్స్‌డ్ డిపాజిట్ల ద్వారా వచ్చిన ఆదాయానికి సీనియర్ సిటిజన్లకు రూ.50,000 వరకూ పన్ను వర్తించదు.

మ్యూచువల్ ఫండ్ల లాభాలపై..

మ్యూచువల్ ఫండ్లలో మదుపు చేశారా.. వాటి యూనిట్లను విక్రయించడం ద్వారా మీకు లాభం వచ్చినప్పుడు దాన్ని కూడా రిటర్నులలో చూపించాల్సి వస్తుంది. మీరు ఫండ్లలో పెట్టుబడిని ఎంత కాలం కొనసాగించారన్నది ఆధారంగా చేసుకొని, ఈ పన్ను లెక్క ఆధారపడి ఉంటుంది. ఈక్విటీ మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడిని ఏడాదికి మించి కొనసాగిస్తే.. దాని దీర్ఘకాలిక పెట్టుబడిగా లెక్కిస్తారు. ఇలాంటప్పుడు యూనిట్లను విక్రయిస్తే.. వచ్చిన లాభాన్ని దీర్ఘకాలిక మూలధన లాభం అంటారు. పెట్టుబడి ఏడాదికన్నా తక్కువగా ఉంటే.. దాన్ని స్వల్పకాలిక పెట్టుబడిగానూ, దాంపై వచ్చిన లాభాన్ని స్వల్పకాలిక మూలధన లాభం/నష్టంగానూ పరిగణిస్తారు. ఒక ఆర్థిక సంవత్సరంలో దీర్ఘకాలిక మూలధన లాభం రూ.1,00,000కు మించినప్పుడు.. ఆ మొత్తంపై 10శాతం పన్ను చెల్లించాల్సి ఉంటుంది. స్వల్పకాలిక మూలధన రాబడిపై 15 శాతం పన్ను రేటు వర్తిస్తుంది.

డెట్ మ్యూచువల్ ఫండ్లలో మదుపు చేసినప్పుడు మూడేళ్లకు మించి పెట్టుబడులు కొనసాగిస్తే.. దీర్ఘకాలిక పెట్టుబడిగా లెక్కిస్తారు. మూడేళ్లలోపు పెట్టుబడిని స్వల్పకాలిక పెట్టుబడిగా లెక్కిస్తారు. దీర్ఘకాలిక మూలధన లాభాన్ని ద్రవ్యోల్బణంతో సర్దుబాటు చేసిన తర్వాత వచ్చిన మొత్తంపై 20శాతం పన్ను చెల్లించాలి. స్వల్పకాలిక లాభాన్ని మొత్తం ఆదాయంలో భాగంగా చూపించి, వర్తించే శ్లాబుల ఆధారంగా పన్ను చెల్లించాల్సి ఉంటుంది.

వేతనంతోపాటు ఇతర ఆదాయాలు ఉన్నప్పుడు వాటిని కచ్చితంగా ఆదాయపు పన్ను రిటర్నులలో చూపించడం మంచిది. వీటిని కలపడం వల్ల కొన్నిసార్లు మీరు పన్ను చెల్లించాల్సి రావచ్చు. ఎలాంటి తప్పులు లేకుండా రిటర్నులు దాఖలు చేయాలనుకున్నప్పుడు ఈ అదనపు ఆదాయాలనూ చెల్లడించడం మర్చిపోకండి. మీకు ఏ అనుమానం ఉన్నా.. ఆర్థిక నిపుణుల సలహాలు తీసుకోవడం ఉత్తమం.

- అధిల్ శెట్టి, సీఈఓ, BankBazaar.com

August 2019

SUN	MON	TUE	WED	THU	FRI	SAT
				1	2	3
4	5	6	7	8	9	10
11	12	13	14	15	16	17
18	19	20	21	22	23	24
25	26	27	28	29	30	31

ఆస్తమా వచ్చినా.. ఆదుకునేలా...

వాతావరణ కాలుష్యం వల్ల వస్తున్న జబ్బులు అన్నీ ఇన్నీ కావు.. ముఖ్యంగా ఆస్తమా బారినపడుతున్న వారి సంఖ్య ఇటీవల ఎక్కువగా అవుతోంది. దీనికి సమయానికి చికిత్స చేయించుకోవడం ఎంతో ముఖ్యం. కొన్నిసార్లు దీని చికిత్సకు అధిక మొత్తంలో వ్యయం అయ్యే అవకాశాలూ ఉంటాయి. ఈ నేపథ్యంలో ఆస్తమా, శ్వాసకోశ వ్యాధులకు వర్తించే ఆరోగ్య బీమా పాలసీని ఎంచుకునే విషయంలో కొన్ని జాగ్రత్తలు తప్పనిసరి..



ఆస్తమా వచ్చిన వారికి ఆసుపత్రిలో చేరే దానికన్నా.. ఎక్కువగా ఔట్ పేషెంట్ విభాగంలో చికిత్సకే అధిక ఖర్చు అవుతుంది. బీమా పాలసీని తీసుకునేప్పుడు ముఖ్యంగా ఈ చికిత్సకు అయ్యే ఖర్చులను చెల్లిస్తారా లేదా అనేది ముఖ్యంగా చూసుకోవాలి. దీంతోపాటు ఆసుపత్రిలో చేరినప్పుడూ చికిత్సకు అయిన ఖర్చును ఎలాంటి పరిమితులూ లేకుండా చెల్లించాలి. కొన్ని బీమా సంస్థలు పూర్తిస్థాయి ఆరోగ్య బీమానూ అందిస్తున్నాయి. ఇలాంటి పాలసీలను ఎంచుకునేప్పుడు కూడా ఒకసారి ఆస్తమా, తీవ్రమైన శ్వాసకోశ వ్యాధులకు వర్తిస్తుందా అనేది తనిఖీ చేయాలి.

■ **మందుల ఖర్చు:** అందుబాటులో ఉన్న పాలసీలన్నింటినీ పోల్చి చూసుకునేప్పుడు.. ఆస్తమా చికిత్స కోసం ఏ పాలసీ మెరుగైనదో తెలుసుకోవడం అంత తేలికైన విషయం కాదు. అందుబాటులో ఉన్న సమాచారంతో అది తెలుసుకోవడం కాస్త కష్టం కూడా. ముందుగా.. మీరు అనుకుంటున్న పాలసీల జాబితా తయారు చేసుకోండి. ఆ తర్వాత అందులో డాక్టర్ల ఫీజు, మందుల ఖర్చు, ఔట్ పేషెంట్ విభాగంలో చికిత్సల ఖర్చు చెల్లిస్తారా లేదా అనేది ముఖ్యంగా గమనించాలి. మంచి ఆరోగ్య బీమా పాలసీ వైద్యుల ఫీజుతోపాటు అన్ని రకాల పరీక్షలకూ అయ్యే ఖర్చులను చెల్లిస్తుంది. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని పాలసీని ఎంచుకోండి.

■ **చేతి నుంచి ఎంత?:** ఆరోగ్య బీమా పాలసీలో వర్తించని కొన్ని వైద్య ఖర్చులకు పరిహారం రాబోవచ్చు. కొన్నిసార్లు సహ చెల్లింపు, తగ్గింపులు, ఉప పరిమితులు ఉండవచ్చు. కొన్నింటికి పూర్తిగా మినహాయించవచ్చు. సహ చెల్లింపు ఉంటే.. కొంత మేరకు చేతి నుంచి భరించాల్సి వస్తుంది. పాలసీని ఎంపిక చేసుకునేప్పుడు ఇలాంటి నిబంధనలు ఏమైనా ఉన్నాయా? చూసుకోండి. వీటివల్ల ఆర్థికంగా మనకు ఇబ్బంది ఎదురవుతుంది. ఆరోగ్య బీమా తీసుకునేప్పుడు.. వేటికి మినహాయింపు ఉంది.. వేటికి లేదు.. ఇలాంటి విషయాల్లో స్పష్టత ఉండాలి. అప్పుడే చివరి నిమిషంలో ఆందోళన ఉండదు.

■ **ఇబ్బంది పెట్టకుండా:** ఆనారోగ్యం వచ్చినప్పుడు ఆర్థికంగానే కాకుండా.. మానసికంగానూ వేదన మిగులుతుంది. ముఖ్యంగా ఆస్తమాలాంటి జబ్బులు వ్యక్తుల ఆర్థిక పరిస్థితిపై ప్రభావాన్ని చూపిస్తాయి. కొన్నిసార్లు మానసికంగా కూడా ఇబ్బంది పెడతాయి. ఇలా మానసిక ఆందోళనలు ఆస్తమా చికిత్సపైనా ప్రభావం చూపిస్తాయి. ఇలాంటి పరిస్థితులు ఎదురుకాకుండా.. మీరు ఎంచుకునే పాలసీ అన్ని రకాలుగా అండగా నిలవాలి. ఆస్తమాతో ముడిపడిన అన్నిరకాల ఖర్చులకూ పరిహారం ఇచ్చేలా ఉండాలి. మీకు నమ్మకమైన బీమా సంస్థ, ఆ సంస్థ గత చెల్లింపుల చరిత్రనూ పరిశీలించాలి.

■ **ఇతర సేవల మాటేమిటి?:** కేవలం వైద్య చికిత్సలకు పరిహారం ఇవ్వడంతోనే సరిపెట్టకుండా.. కొన్ని బీమా సంస్థలు అదనంగా వైద్య సలహాలు ఇవ్వడం, ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకునేందుకు అవసరమైన సేవలను అందించడంలాంటి ఇతర సేవలనూ అందిస్తున్నాయి. మీరు ఎంచుకుంటున్న పాలసీ ఇలాంటి సౌకర్యాలను కల్పిస్తుందా చూసుకోండి.

- అనురాధా శ్రీరాం, చీఫ్ యాక్చురీ, ఆదిత్య బిర్లా హెల్త్ ఇన్సూరెన్స్

సరైన ఆదయం లేనివారికీ..

క్రమం తప్పకుండా ఆదాయం వచ్చే వారికి బ్యాంకులు గృహరుణాలు ఇచ్చేందుకు బ్యాంకులు సిద్ధంగా ఉంటాయి. సరైన ఆదాయం లేనివారికి గృహరుణాలు ఇచ్చేందుకు బ్యాంకింగేతర ఆర్థిక సంస్థ బజాఎఫ్ఎల్ హోమ్ ఫైనాన్స్ కొత్తగా గృహరుణ పథకాన్ని అందుబాటులోకి తెచ్చింది. ఈ 'స్వరాజ్ గృహ రుణ' పథకంలో భాగంగా రూ.2లక్షల నుంచి రూ.20లక్షల వరకూ గృహరుణం అందిస్తోంది. గరిష్ఠంగా 20 ఏళ్ల వ్యవధిని నిర్ణయించుకోవచ్చు. వడ్డీ 11.25శాతం నుంచి ప్రారంభమవుతోంది. నెలకు రూ.7,500 ఆదాయం వచ్చేవారు కూడా ఈ రుణానికి అర్హులు. వేతనం పొందేవారితోపాటు, స్వయం ఉపాధి పొందుతున్నవారూ ఈ రుణానికి అర్హులు. కచ్చితంగా జీవిత భాగస్వామి (భార్య) సహచరభాస్తుగా ఉండాలి. బసీసం రెండేళ్లుగా పనిచేస్తూ ఉండాలి. వ్యాపారంలో ఉన్నా, రెండేళ్లకు మించి ఉండాలి. కనీసం 21 ఏళ్ల వయసు వారు ఈ రుణానికి దరఖాస్తు చేసుకోవచ్చు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద వడ్డీ రాయితీకి కూడా ఈ పథకానికి అర్హత ఉంది.

కొత్త పథకం

స్వల్పకాలం కోసం..

సురక్షిత పెట్టుబడిని ఎంచుకొని, తక్కువ వ్యవధి పాటు మదుపు చేయాలని భావించే వారికి యాక్సిస్ మనీ మార్కెట్ ఫండ్ అందుబాటులోకి వచ్చింది. ఈ పథకం నగదు ఆధారిత పథకాల్లో మదుపు చేయడం ద్వారా కాస్త అధిక రాబడిని ఆర్జించే వ్యూహంతో పనిచేస్తుంది. ఇది ఓపెన్ ఎండెడ్ పథకం. ఎప్పుడు కావాలన్నా మదుపు చేసుకోవచ్చు. అవసరమైనప్పుడు డబ్బును వెనక్కి తీసుకోవచ్చు. ఎలాంటి రుసుములు ఉండవు. ఇది మనీ మార్కెట్ విభాగానికి చెందిన డెట్ ఫండ్. కనీసం పెట్టుబడి రూ.5,000. ఆగస్టు 1 వరకూ ఎన్ఎఫ్ఓ అందుబాటులో ఉంది.

పన్ను ఆదాకు...

ఆదాయపు పన్ను మినహాయింపు కోసం పెట్టుబడి పెట్టాలనుకునే వారికి అందుబాటులోకి వచ్చిన తక్కిట్టీ ఆధారిత పొదుపు పథకాన్ని (ఈఎల్ఎస్ఎస్) ఐటీఆర్ మ్యూచువల్ ఫండ్ తీసుకొచ్చింది. ఈ ఐటీఆర్ లాంగ్ టర్మ్ ఈక్విటీ ఫండ్‌లో కనీసం రూ.500లతో పెట్టుబడి ప్రారంభించవచ్చు. పెట్టిన పెట్టుబడికి సెక్షన్ 80సీ నిబంధనల పరిమితి మేరకు మినహాయింపు లభిస్తుంది. మదుపు మొత్తాన్ని కనీసం మూడేళ్లపాటు కొనసాగించాల్సి ఉంటుంది. అక్టోబరు 14 వరకూ మదుపు చేసేందుకు అవకాశం ఉంది.

రుణం తీసుకోవాలా? పాలసీని రద్దు చేయాలా?

✦ నేను ఇటీవలే పదవీ విరమణ చేశాను. సొంత ఇల్లు లేదు. ప్రస్తుతం ఒక ఫ్లాట్‌ను చూశాం. దీనికి దాదాపు రూ.కోటి అవసరం. మా వద్ద రూ.50లక్షల వరకూ ఉన్నాయి. మా పిల్లలు ఇంకా చదువుతున్నారు. వారు ఉద్యోగంలో చేరాలంటే పదేళ్లు అవుతుంది. ప్రస్తుతం నెలకు రూ.40,000 వరకూ ఇంటి రుణ వాయిదాకు చెల్లించగలను. ఈ పరిస్థితుల్లో మేము ఇల్లు కొనడం మంచిదేనా?

- సుందరయ్య

పదవీ విరమణ తర్వాత అప్పు భారం అధికంగా పెట్టుకోవడం అంత శ్రేయస్కరం కాదు. ఇంటిరుణం రూ.50లక్షలు తీసుకొని, దాన్ని 10 ఏళ్లలో తీర్చేయాలంటే.. నెలకు రూ.64,700 వరకూ వాయిదా చెల్లించాల్సి ఉంటుంది. కాబట్టి, అప్పు చేసి ఇల్లు కొనడం మీకు ఇబ్బంది. ఏడాదికి 5శాతం చొప్పున ఇంటి అద్దెలు పెరుగుతాయని భావిస్తే మీరు ఇప్పుడు రూ.32,55,615లను కనీసం 6శాతం వడ్డీ (పన్ను మినహాయింపుల అనంతరం) వచ్చే విధంగా యాన్యుటీ పథకంలో డిపాజిట్ చేసుకుంటే సరిపోతుంది. యాన్యుటీ పథకంలో ప్రతి నెలా వడ్డీతోపాటు అసలు నుంచి కూడా కొంత మొత్తం చెల్లించడం వల్ల పదేళ్ల తర్వాత మీకు డబ్బులేమీ రావు. బ్యాంకులు, బీమా కంపెనీల్లో యాన్యుటీ పథకాలు ఉంటాయి. ప్రత్యామ్నాయంగా రూ.32,67,321లను 10శాతం రాబడి వచ్చే విధంగా పెట్టుబడి పెట్టాలి. దీనికోసం బ్యాలెన్స్‌డ్ మ్యూచువల్ ఫండ్లను ఎంచుకోవచ్చు. వీటిలో మదుపు చేసిన తర్వాత, క్రమానుగత ఉపసంహరణ (సిస్టమేటిక్ విత్‌డ్రాయల్ ప్లాన్) ద్వారా నెలనెలా కొంత మొత్తాన్ని వెనక్కి తీసుకొని, అప్పు చెల్లించేందుకు వాడుకోండి. ఈ పెట్టుబడి పోను మిగతాది మీ అత్యవసరాల కోసం ఉపయోగపడేలా స్థిరాదాయం ఇస్తూ, పెట్టుబడికి హామీ ఉండే పథకాలను ఎంచుకోవాలి.

✦ నేను ఐదేళ్ల క్రితం ఒక మనీ బ్యాక్ పాలసీ తీసుకున్నాను. ఈ ఏడాది జనవరిలో రూ.2లక్షలు వచ్చాయి. ఈ మధ్యనే ఇంటి నిర్మాణం ప్రారంభించడంతో బీమా ప్రీమియం చెల్లించలేకపోయాను. ఇప్పుడు పాలసీని స్వాధీనం చేస్తే రూ.1,10,000 వస్తాయి. మరో 15 ఏళ్లు అగితే పాలసీ గడువు తర్వాత రూ.2లక్షల బోనస్‌తో కలిపి రూ. 3,30,000 వస్తాయని అంటున్నారు. మా ఇంటి నిర్మాణానికి తక్కువ అయిన డబ్బుల కోసం ఇప్పుడే పాలసీని స్వాధీనం చేయడం మంచిదా? బ్యాంకులో వ్యక్తిగత రుణం తీసుకోవాలా?

- దయానంద్

మీరు తీసుకున్న మనీ బ్యాక్ పాలసీని స్వాధీనం చేస్తే రూ.1,10,000 వస్తాయంటున్నారు. దీనిని మూడు నెలలకోసారి 7.4శాతం చక్రవడ్డీ వచ్చేలా డిపాజిట్ చేసుకుంటే.. 15 ఏళ్ల తర్వాత రూ. 3,30,000 వస్తాయి. వ్యక్తిగత రుణం తీసుకుంటే సాధారణంగా 12శాతం నెలవారీ చక్రవడ్డీ వడ్డీపడుతుంది. కాబట్టి, మీరు వ్యక్తిగత రుణం తీసుకోకుండా.. పాలసీని స్వాధీనం చేసి, ఆ డబ్బులను వాడుకోండి. దీనివల్ల మీపై అప్పు భారం కూడా ఉండదు. పాలసీని స్వాధీనం చేస్తే బీమా రక్షణ దూరం అవుతుంది. కాబట్టి, ప్రీమియం తక్కువగా ఉండే టర్మ్ పాలసీని తీసుకోవడం మర్చిపోవద్దు.

✦ మా నాన్నగారికి నెలకు రూ.15,000 పింఛను వస్తుంది. మా అమ్మ, నాన్న ఆరోగ్య పరీక్షల కోసం రూ.12 వేలు ఖర్చు చేశాను. నాకు, మా అబిడ ఆరోగ్య పరీక్షల కోసం రూ.9వేల వరకూ ఖర్చు అయ్యింది. ఈ మొత్తానికి అదాయపు పన్ను రాయితీ ఎంత వస్తుంది? ఆరోగ్య బీమా తీసుకుంటే పన్ను మినహాయింపు ఎంతమేరకు వర్తిస్తుంది?

- రాజేశ్

మీ దంపతిలిద్దరితోపాటు, మీ అమ్మానాన్నల ఆరోగ్య పరీక్షలకు ఏడాదిలో ఖర్చు చేసిన రూ.5,000లకు ఆదాయపు సెక్షన్ 80డీ ప్రకారం పన్ను రాయితీ పొందవచ్చు. మీ దంపతులిద్దరికి బీమాకు రూ.25,000, తల్లిదండ్రుల ఆరోగ్య బీమాకు రూ.25,000 మొత్తం రూ. 50,000 వరకూ మినహాయింపు పొందవచ్చు. మీ తల్లిదండ్రులు సీనియర్ సిటిజన్లయితే.. రూ.25,000లకు బదులు రూ.50,000 వరకూ పన్ను రాయితీ లభిస్తుంది. ఆరోగ్య పరీక్షలకు ఖర్చు చేసే రూ.5,000 సెక్షన్ 80డీ గరిష్ఠ పన్ను రాయితీలో భాగమే కానీ అదనంగా రాదు.

✦ నేను అవివాహితుడిని. అమ్మానాన్న ఇద్దరూ మరణించారు. నాకు అక్క, చెల్లి ఉన్నారు. వారిద్దరికీ వివాహం అయ్యింది. నేను బీమా పాలసీలో వారి పేర్లను నామినీగా రాయొచ్చా?

- వినోద్

ఇద్దరి పేర్లూ రాయొచ్చు. కానీ, మీ మీద ఆర్థికంగా ఆధారపడిన వారు లేనప్పుడు బీమా పాలసీ అవసరమా? అన్నది ఆలోచించి, బీమా పాలసీ తీసుకోవాలా? వద్దా? అన్నది నిర్ణయించుకోండి. సాధారణంగా ఆర్జించే వ్యక్తికి ఏదైనా జరిగినప్పుడు.. అతనిపై ఆధారపడిన అతని కుటుంబ సభ్యులకు ఆర్థికంగా అండగా ఉండేలా బీమా పాలసీ తీసుకోవాలి. మీకు వివాహం అయ్యేనాటికి బీమా పాలసీ లభించడం కష్టం (ఆనారోగ్యం వంటి కారణాల వల్ల) అనిపిస్తే ఇప్పుడే జీవిత బీమా పాలసీ తీసుకోవడం మంచిది.

- వంగా రాజేంద్ర ప్రసాద్, సర్టిఫైడ్ ఫైనాన్షియల్ ప్లానర్.

11 విమాన సర్వీసుల రద్దు

ముంబయి: భారీ వర్షాల కారణంగా ముంబయిలోని చత్రపతి శివాజీ మహారాజ్ అంతర్జాతీయ విమానాశ్రయంలో శనివారం 11 విమాన సర్వీసులు రద్దయ్యాయి. వీటిలో ఏడు ముంబయి నుంచి బయలుదేరాల్సినవి కాగా మిగిలిన నాలుగు ఇక్కడికి రావాల్సినవి. మరో 9 విమానాలను సమీప విమానాశ్రయాలకు మళ్లించారు. అవి మినహా మిగిలిన విమాన సర్వీసులన్నీ యథాతథంగా కొనసాగాయని అధికారులు తెలిపారు.

జ్యోతిర్లింగం కింద నుంచి ఉబికిన జలధార

నాసిక్: భారీవర్షాలతో నాసిక్ జిల్లా త్రయంబకేశ్వర్ తడిసిముద్దయింది. ప్రఖ్యాత త్రయంబకేశ్వర్ ఆలయ గర్భగుడిలో జ్యోతిర్లింగం అడుగుభాగం నుంచి జలధార ఉబికి వచ్చినట్లు ఆలయ ట్రస్టు ప్రతినిధులు తెలిపారు. గోదావరి నదీమాయ త్రయంబకేశ్వర లింగం కిందుగా ప్రవహిస్తుండని పురాణాలు చెబుతున్నాయి.

అవినీతిపరుల కోసమే చట్టంలో మార్పులు: రాహుల్

దిల్లీ: అవినీతిపరులు దోషులనేలా సహకరించడం కోసమే కేంద్ర ప్రభుత్వం సమాచార హక్కు చట్టాన్ని బలహీనపరిచిందని కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ ఆరోపించారు. దీనిపై శనివారం ఆయన ట్వీట్ చేశారు. పలు సవరణలతో చట్టాన్ని పలచన చేసిందని తెలిపారు. ఐతతఖరుగుతున్నా అవినీతిపై గొంతుదించుకునే గుంపులు ప్రస్తుతం ఆకస్మికంగా అదృశ్యమవడం ఆశ్చర్యకరంగా ఉందని వ్యాఖ్యానించారు. ప్రభుత్వం సమాచార హక్కు చట్టాన్ని హత్య చేసింది అంటూ ట్వీట్కు హ్యాష్‌ట్యాగ్ జత చేశారు. ఈ విషయమై యూపీఏ ఛైర్‌పర్సన్ సోనియా గాంధీ కూడా ఓ ప్రకటన విడుదల చేశారు. ప్రజల్లో విస్తృతంగా చర్చించిన అనంతరం పార్లమెంటులో ఏకగ్రీవ అభిప్రాయంతో రూపొందించిన సమాచార హక్కు చట్టం ఇప్పుడు అంతరించే దశలో ఉందని ఆరోపించారు. చట్టాన్ని మొత్తంగా నాశనం చేయడంతో పాటు, సమాచార కమిషన్ స్వతంత్రతను పూర్తిగా ధ్వంసం చేశారని విమర్శించారు.

ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు ఉగ్రవాదులు హతం

శ్రీనగర్: జమ్మూకశ్మీర్‌లో శనివారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు ఉగ్రవాదులు హతమయ్యారు. వీరిలో జైష్ ఎ మహ్మద్ ముఠా సభ్యుడు మున్నా లాహోరీ కూడా ఉన్నాడు. గత నెలలో కశ్మీర్‌లో జరిగిన కారుబాంబు పేలుడుకు ఇతడే సూత్రధారి. రెండో ఉగ్రవాదిని షోపియాన్‌కు చెందిన పీర్ జునేయిద్ ఇస్షాఖ్‌గా గుర్తించారు. ఇతడికి పలు నేరాల్లో ప్రమేయం ఉందని పోలీసులు తెలిపారు. ఎన్‌కౌంటర్‌లో హతమైన లాహోరీని బిహార్ అని కూడా పిలుస్తుంటారు. మెరుగుపరచిన పేలుడు పదార్థాల (ఐఈడీ) తయారీలో ఆతడు నిపుణుడు. మరోవైపు కశ్మీర్‌లోని మాచిల్ సెక్టార్‌లో భారత శిబిరాలపై పాకిస్థాన్ శనివారం భారీగా కాల్పులకు దిగింది. ఐదులో లాన్స్ నాయక్ రాజేందర్‌సింగ్ అనే సైనికుడు ప్రాణాలు కోల్పోయాడు.

ప్రతిపక్షాల లేఖలో వాస్తవం లేదు

రాజ్యసభ సచివాలయం వెల్లడి

ఈనాడు, దిల్లీ: పార్లమెంటరీ స్థాయీసంఘాల పరిశీలన లేకుండా ప్రభుత్వం హడావుడిగా బిల్లులు ఆమోదించుకుంటోందని 17 ప్రతిపక్ష పార్టీలు సభాధ్యక్షుడు వెంకయ్యనాయుడికి లేఖ రాయడాన్ని రాజ్యసభ సచివాలయ వర్గాలు ఖండించాయి. లేఖలో వాస్తవం లేదన్నాయి. పార్లమెంటులో ఏదో ఒక సభలో ప్రభుత్వం బిల్లులను ప్రవేశపెడుతుంటుందని, ఏ సభలో బిల్లు పెడితే ఆ సభాధ్యక్షుడు దాన్ని స్థాయీసంఘానికి పంపాలా... లేదా అని నిర్ణయించాలని చెప్పాయి. రాజ్యసభకు వచ్చిన బిల్లులపైనే ఆ సభాపతికి అధికారం ఉంటుందని, అలా ప్రవేశపెట్టిన 10 బిల్లుల్లో ఎనిమిదింటిని వెంకయ్యనాయుడు స్థాయీసంఘానికి ప్రతిపాదించారని సచివాలయ వర్గాలు తెలిపాయి. మిగిలిన రెండు బిల్లులూ గిరిజనులకు సంబంధించినవి కావడంతో ఏకగ్రీవ ఆమోదం పొందాయని, అందువల్ల వాటిని స్థాయీసంఘాలకు ప్రతిపాదించే అవకాశమే రాలేదన్నాయి. లోక్‌సభలోనూ ప్రస్తుతం 11 బిల్లులు ఉంటే వాటిలో ఏడు స్థాయీసంఘానికి వెళ్లి వచ్చాయన్నాయి. అందువల్ల స్థాయీసంఘాలను పక్కనపెడుతున్నారన్న వాదనల్లో నిజం లేదన్నాయి.

హమ్మయ్య.. గండం గడిచింది!

- వరదలో చిక్కుకున్న మహాలక్ష్మీ ఎక్స్‌ప్రెస్
- 1050 మంది రైలు ప్రయాణికులు సురక్షితం

మహాలక్ష్మీ ఎక్స్‌ప్రెస్ ప్రయాణికులను వరదలో సురక్షిత ప్రాంతానికి తరలిస్తున్న జాతీయ విపత్తు స్పందన దళం సభ్యులు

ముంబయి: ఆ రైలు ప్రయాణికులకు అదో కాళరాత్రి... వారు ప్రయాణిస్తున్న రైలు వరదనీటిలో చిక్కుకుపోయింది. చుట్టూ చిమ్మచీకటి. పట్టాలపై ఉధృతంగా ప్రవహిస్తున్న వరద. రైలు నుంచి దిగే పరిస్థితి లేదు. 12 గంటల పాటు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని గడిపారు. విపత్తు ప్రతిస్పందన దళాలు, నేవీ, ఆర్మీ రంగంలోకి దిగి రక్షించే వరకూ దేవుడిపైనే భారం వేసి నిరీక్షించారు మహాలక్ష్మీ ఎక్స్‌ప్రెస్ ప్రయాణికులు. శుక్రవారం రాత్రి 8.15గం.లకు ముంబయి నుంచి కొల్హాపూర్ బయలుదేరిన మహాలక్ష్మీ ఎక్స్‌ప్రెస్ రైలు 72 కి.మీ. ప్రయాణించిన తర్వాత రాసే జిల్లా పరిధిలోని బద్లాపూర్ సమీపంలో వరద నీటిలో చిక్కుకుపోయింది. అప్పటికే సమయం అర్ధరాత్రి దాటింది. భారీ వర్షాలకు వరద నీరు పట్టాలపై ప్రవహిస్తుండటంతో రైలును నిలిపివేశారు. శనివారం ఉదయం నుంచి ప్రయాణికులను సురక్షిత ప్రాంతాలకు తరలించే చర్యలను అధికారులు చేపట్టారు. జాతీయ విపత్తు స్పందన దళం(ఎన్డీఆర్ఎఫ్)కి చెందిన 90 మంది సిబ్బంది, నేవీకి చెందిన 8 బృందాలు, ఆర్మీకి చెందిన రెండు హెలికాప్టర్లు సహాయక చర్యల్లో పాల్గొన్నాయి. శనివారం మధ్యాహ్నం 3 గంటలకల్లా రైలులోని మొత్తం 1050 మంది ప్రయాణికులను సురక్షిత ప్రాంతాలకు తరలించినట్లు రైల్వే అధికారులు వెల్లడించారు. వీరిలో 9 మంది గర్భిణులు, నెల వయసున్న చిన్నారి కూడా ఉన్నారు. ప్రయాణికులందరికీ తేనీరు, బిస్కెట్లు వంటి అల్పాహారాన్ని అందించినట్లు చెప్పారు. కల్యాణ్ నుంచి ప్రత్యేక రైలును ఏర్పాటు చేసి నిలిచిపోయిన ప్రయాణికులందరినీ కొల్హాపూర్‌కు పంపించినట్లు రైల్వే అధికార ప్రతినిధి సుసీల్ ఉదారి వెల్లడించారు. ప్రయాణికులను రక్షించటానికి చేపట్టిన చర్యలను, ఎన్డీఆర్ఎఫ్, నేవీ, ఆర్మీ సిబ్బంది కృషిని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ప్రశంసించారు. వరదల వల్ల మహారాష్ట్ర రాసే జిల్లాలోని పలు ప్రాంతాల్లో చిక్కుకుపోయిన 120 మందిని భారత వైమానిక దళం హెలికాప్టర్లు సురక్షిత ప్రాంతాలకు తరలించాయని ఏఎఎఫ్ అధికారి తెలిపారు.

★ ఆసోం, బిహార్‌లలో పలు ప్రాంతాలు ఇంకా వరద నీటిలోనే ఉన్నాయి. ఈ రెండు రాష్ట్రాల్లో వరదల వల్ల శనివారం వరకు 214 మంది మృతి చెందారు. రాజస్థాన్‌లోనూ భారీ వర్షాల కారణంగా 13 మంది ప్రాణాలు కోల్పోయారు. ఉత్తర్‌ప్రదేశ్, జమ్మూకశ్మీర్‌లలో ఒక్కొక్కరు చనిపోయారు.

స్టేషన్‌లో చిక్కుకున్న చిన్నారిని అదిస్తున్న టీసీ

పలు రైళ్లు రద్దు

ఈనాడు-హైదరాబాద్: ముంబయిలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా తెలుగు రాష్ట్రాలు, దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధి నుంచి రాకపోకలు సాగించే రైళ్లకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ముంబయి రైల్వే డివిజన్ పరిధిలో పలుచోట్ల నష్టపరిచిన పట్టాలపైకి చేరడంతో కొన్ని రైళ్లు మధ్యలోనే నిలిచిపోయాయి. రాసున్న 48 గంటల్లోనూ భారీ వర్షాలు కురుస్తాయన్న హెచ్చరికల్ని కూడా పరిగణనలోకి తీసుకున్న ద.మ.రైల్వే ఈనెల 27, 28 తేదీల్లో 6 రైళ్లను పూర్తిగా, 6 రైళ్లను పాక్షికంగా రద్దు చేసింది. మరో 14 రైళ్ల రాకపోకల్ని దారి మళ్లిస్తున్నట్లు వెల్లడించింది.

రాజ్యసభ సభ్యుల ప్రవర్తన బాధాకరం

- అధికార, విపక్షాలు సమతౌల్యం.. సర్దుబాటు ధోరణితో వెళ్లాలి
- ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడి వ్యాఖ్య

ఈనాడు, దిల్లీ: ఇటీవలి కాలంలో రాజ్యసభలో కొందరు సభ్యుల ప్రవర్తన బాధాకరంగా ఉందని ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు ఆవేదన వ్యక్తంచేశారు. సమతౌల్యం, సర్దుబాటు ధోరణితో వెళ్తేనే ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుందన్నారు. శనివారం ముంబయిలో జరిగిన డెమొక్రసీ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. "రెండేళ్లుగా రాజ్యసభ వైస్ఛైర్గా బాధ్యతలు నిర్వహిస్తున్న నేను పెద్దలసభలో కొందరి ప్రవర్తన చూసి బాధకు గురయ్యాను. నిరుపమ నిబంధనలను పట్టించుకోకుండా గొడవకు దిగితే ప్రజల దృష్టిలో సభాస్థాయి కుంచించుకుపోతుందన్న భావన కలిచివేస్తోంది. ఈ సమావేశాల్లో కొందరు సభ్యులు సభాధ్యక్షుడి ముందున్న బల్లపై కాగితాలు చించి వాటిని సభాధ్యక్షుడిపై విసిరేశారు. ఎంపీలు, ఎమ్మెల్యేలు వెలలేకి దూసుకొస్తే చట్టసభల ప్రాథమిక విధినిర్వహణలో రాజీపడటమే అవుతుంది. ప్రజలకిచ్చిన వాగ్దానాలు ఎంతవరకు నెరవేర్చారని ప్రభుత్వాన్ని అడిగే హక్కు ప్రతిపక్షాలకు ఉంటుంది. పరస్పరం అర్థంచేసుకొని, చట్టసభలు సమర్థంగా పనిచేసే బాధ్యతను పాలక, ప్రతిపక్షాలు పంచుకోవాలి. సభను అడ్డుకోవడం అంటే ప్రజాస్వామ్యానికి వెన్నుపోటు పొడవడమే. ప్రజాస్వామ్యంలో అత్యధిక సంఖ్యాబలం ఉన్నవారు ప్రభుత్వానికి నేతృత్వం వహిస్తారు. తక్కువ సంఖ్యాబలం ఉన్నవారు ప్రభుత్వాలు ప్రజలకిచ్చిన మాట తప్పకుండా అప్రమత్తం చేస్తారు. అందువల్ల అధికార, ప్రతిపక్షాలు శత్రువులుగా చూసుకోకూడదు. రాజ్యసభ సభ్యులు దేశంలోని మిగతా సభల సభ్యులకు మార్గదర్శకంగా నిలవాలి. రెండు రోజుల క్రితం లోక్‌సభ సభ్యుడొకరు సభాధ్యక్షస్థానంలో ఉన్న మహిళనుద్దేశించి చేసిన అనుచిత వ్యాఖ్యలును దేశమంతా చూసింది. మహిళలను ఆగౌరవపరచడం మన సంప్రదాయం కాదు. ప్రతిపక్షాలకు తమ వాదన వినిపించే స్వేచ్ఛనిస్తేనే పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థకు అర్థం ఉంటుంది. ఇకమీదటైనా దేశంలోని అన్నిరకాల చట్టసభల సభ్యులూ పరస్పర గౌరవం, సర్దుబాటు స్ఫూరితో ముందుకెళ్లాలని కోరుకుంటున్నా" అని వెంకయ్య పేర్కొన్నారు. స్థానిక సంస్థలకు రాజ్యాంగం సాధికారతనిచ్చి 26 ఏళ్లయినా ఇప్పటికీ వాటికి తగినన్ని అధికారాలు, విధులను అప్పగించలేదని ఆయన చెప్పారు. ఇది రాజ్యాంగ ఉల్లంఘనే అవుతుందన్నారు.



పోలీసు అధికారిణికి అవార్డు అందజేస్తున్న ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు. వేదికపై మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్

మమత బుజ్జగింపు విధానాలతో నష్టం: గవర్నర్ త్రిపాఠి

కోల్‌కతా: పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ అనుసరిస్తున్న బుజ్జగింపు విధానాల కారణంగా రాష్ట్రంలో సామరస్య పరిస్థితులు దెబ్బతింటున్నాయని గవర్నర్ కేసరినాథ్ త్రిపాఠి అభిప్రాయపడ్డారు. త్వరలో గవర్నర్‌గా పదవీవిరమణ చేయనున్న ఆయన ఓ వార్తా సంస్థతో మాట్లాడారు. మమత కొందర్ని బుజ్జగించడం కోసం మరికొందర్ని విస్మరిస్తూన్నారని అభిప్రాయపడ్డారు. అమెకు దూరదృష్టి ఉందని, నిర్ణయాలను అమలు చేసే సామర్థ్యం కూడా ఉందని అన్నారు. అయితే భావోద్వేగాలను అదుపు చేసుకొని, సంయమనం పాటించాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. శాంతి భద్రతలు క్షీణించడం కారణంగా రాష్ట్రపతి పాలన విధించాల్సిన అవసరం ఏర్పడిందని ఎప్పుడైనా భావించారా అన్న ప్రశ్నకు నూటిగా సమాధానం ఇవ్వలేదు.

ఆస్తుల జప్తుపై సుప్రీంకోర్టును ఆశ్రయించిన మాల్యా

ముంబయి: ఆర్థిక నేరారోపణలను ఎదుర్కొంటూ పరారీలో ఉన్న వ్యాపారవేత్త విజయ్‌మాల్యా తన, తన బంధువుల ఆస్తుల జప్తును నిలిపివేయాలని కోరుతూ శనివారం సుప్రీంకోర్టును ఆశ్రయించారు. కింగ్‌ఫిషర్ ఎయిర్‌లైన్స్ వివాదానికి సంబంధించిన ఆస్తులు మినహా మరే ఇతర ఆస్తులను జప్త చేయకుండా నిలా దించేలా ఉత్తర్వులివ్వాలని కోర్టును అభ్యర్థించారు.

దిల్లీలో నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రధాని మోదీ

దేశ భద్రతపై రాజీ పడం: ప్రధాని

దిల్లీ: దేశ భద్రత విషయంలో ఎవరి ఒత్తిళ్లకూ లొంగబోమని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. సైనిక బలగాల ఆధునికీకరణకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. ఉగ్రవాదం, పరోక్ష యుద్ధం నేటి ప్రపంచానికి సవాలుగా మారాయని, సరిహద్దుల అంతరిక్షానికి, సైబర్ ప్రపంచానికి విస్తరించాయని అన్నారు. కార్గిల్ యుద్ధంలో మన దేశం విజయం సాధించి 20 ఏళ్లు పూర్తయిన సందర్భంగా శనివారం దిల్లీలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రధాని మోదీ ప్రసంగించారు. సైనికుల అంకితభావం దేశ రక్షణను శత్రుదుర్భేద్యంగా మార్చిందని కొనియాడారు. 1999లో కార్గిల్‌లో దుస్సాహసానికి పాల్పడటం ద్వారా సరిహద్దులను మార్చే కుతంత్రానికి పాకిస్థాన్ పాల్పడిందని, భారత సైన్యం ఆ ప్రయత్నాలను గట్టిగా తిప్పికొట్టిందని గుర్తు చేశారు.

భారత్‌కు సి-17లు.. పాక్‌కు ఎఫ్-16లు

- ఏకకాలంలో అమెరికా విక్రయాలు

వాషింగ్టన్: భారత్, పాకిస్థాన్‌లకు ఏక కాలంలో రక్షణ రంగ విమానాలను విక్రయిస్తూ ట్రంప్ ప్రభుత్వం నిర్ణయం తీసుకొంది. ఈ సమాచారాన్ని శుక్రవారం అమెరికా కాంగ్రెస్‌కు అధికారికంగా తెలియజేసింది. భారత్‌కు 670 మిలియన్ డాలర్లు (రూ. 4,613కోట్లు) విలువ చేసే సీ-17 మిలటరీ రవాణా విమానాలను అందజేయనుంది. వీటి విడిభాగాలు, సిబ్బందికి శిక్షణ ఇచ్చే పరికరాలు, మరమ్మతులకు ఉపయోగపడే పరికరాలను కూడా అందజేయనుంది. సైనిక బలగాల అవసరాల కోసం వీటిని వినియోగిస్తారు. ప్రకృతి వైపరీత్యాల్లో సహాయ చర్యల నిమిత్తం కూడా ఉపయోగించుకోవచ్చు. వీటిని నడపడంలో శిక్షణ నిమిత్తం ఒక అమెరికా ప్రభుత్వ ప్రతినిధి, 23 మంది కాంట్రాక్టరు ప్రతినిధులును కూడా పంపించనుంది. భారత ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు వీటిని ప్రతిపాదించింది.

మరోవైపు పాకిస్థాన్‌కు 125 మిలియన్ డాలర్లు (రూ. 860 కోట్లు) విలువ చేసే ఎఫ్-16 యుద్ధ విమానాలను విక్రయించనుంది. వీటికి పాకిస్థాన్ సొమ్ము చెల్లించాల్సి ఉంటుంది. ఈ సొమ్మును ఎఫ్-16 యుద్ధ విమానాల పర్యవేక్షణ నిమిత్తం పాకిస్థాన్‌లో ప్రస్తుతం ఉన్న 60 మంది అమెరికా కాంట్రాక్టర్లకు జీతాల చెల్లింపు నిమిత్తం ఉపయోగించనుంది. ఎఫ్-16లను ఏ విధంగా ఉపయోగిస్తున్నదీ వారు ప్రతిక్షణం పర్యవేక్షిస్తుంటారు. పాకిస్థాన్‌కు మిలటరీ సహాయం నిలిపివేయాలన్న నిర్ణయంలో మార్పు లేదని; యుద్ధ విమానాల విక్రయానికి, దానికి సంబంధం లేదని అధికారులు స్పష్టం చేశారు. పాకిస్థ విక్రయించే ఈ యుద్ధ విమానాలను 'శాంతి ప్రయాణం' (పీస్ జైట్)గా వ్యవహరిస్తున్నారు.

భారత్ చేరిన అపాచీ హెలికాప్టర్లు

దిల్లీ: అత్యంత అధునాతనమైన ఏహెచ్-64తో 'అపాచీ' పోరాట హెలికాప్టర్లను అమెరికా సంస్థ బోయింగ్ శనివారం భారత్‌కు అందించింది. మొత్తం 22 హెలికాప్టర్లను అందించాల్సి ఉండగా, అందులో తొలి విడత కింద నాలుగింటిని ఉత్తర్‌ప్రదేశ్‌లోని హిండాన్ వైమానిక స్థావరంలో అందజేసింది. వచ్చే వారం మరో నాలుగు హెలికాప్టర్లను సరవరా చేస్తుంది. వీటిని పంజాబ్‌లోని పఠాన్‌కోట్‌కు తరలించి, సెప్టెంబర్‌లో లాంచనంగా వైమానిక దళంలో ప్రవేశపెడతారు. 22 అపాచీల కొనుగోలు కోసం 2015 సెప్టెంబర్‌లో భారత్ వేల కోట్ల విలువైన ఒప్పందాన్ని కుదుర్చుకుంది.

వీటిని వైమానిక దళానికి అందిస్తారు. అదనంగా భారత సైన్యం కోసం మరో ఆరు హెలికాప్టర్ల సమీకరణకు 2017లో మరో ఒప్పందం కుదిరింది.

అమెరికాలో గురుద్వారా పెద్దపై విద్వేష దాడి

వాలింగ్టన్: కాలిఫోర్నియాలోని ఓ గురుద్వారా పెద్ద అమర్‌జిత్ సింగ్‌పై దాడి జరిగినట్లు మీడియా వార్తలు శుక్రవారం పేర్కొన్నాయి. గురువారం రాత్రి ఆయనపై జరిగింది విద్వేష దాడి కావచ్చని గురుద్వారా సభ్యుల్లో ఒకరైన మనీగ్రేవాల్ తెలిపారు. గురుద్వారా ప్రాంగణంలోనే ఉన్న ఆయన నివాసంలోకి ముసుగుధరించిన ఓ వ్యక్తి కిటికీ తలుపు పగులగొట్టి చొరబడి...అనంతరం ఆయనపై దాడికి తెగబడ్డాడు. అసభ్యకర పదజాలంతో అమర్‌జిత్ సింగ్‌ను దూషిస్తూ తక్షణం అమెరికా వదిలిసొంతదేశానికి వెళ్లిపోవలసిందిగా డిమాండ్ చేస్తూ ఆతడిపై పిడిగుద్దులు కురిపించినట్లు స్థానిక వార్తా పత్రిక ఒకటి వెల్లడించింది. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

ప్రపంచ సుస్థిరతకు ఆర్థిక నేరగాళ్లతో సవాలు

- బ్రిక్స్ సదస్సులో మంత్రి వీకే సింగ్

రియో డె జనేరో: ప్రపంచ సుస్థిరతకు ఆర్థిక నేరగాళ్లు పెను సవాలుగా మారుతున్నారని కేంద్ర సహాయ మంత్రి వీకే సింగ్ ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం బ్రెజిల్, రష్యా, భారత్, చైనా, దక్షిణాఫ్రికా (బ్రిక్స్) దేశాల సదస్సు జరిగింది. దీనికి ఆ దేశాల విదేశీ వ్యవహారాల/అంతర్జాతీయ సంబంధాల మంత్రులు హాజరయ్యారు. భారత్ తరఫున కేంద్ర రహదారి రవాణా, జాతీయ రహదారులశాఖ సహాయ మంత్రి వీకే సింగ్ పాల్గొన్నారు. చట్టాలను అతిక్రమించి ఆర్థిక నేరాలకు పాల్పడేవారి పట్ల, పెద్ద మొత్తంలో డబ్బులు ఎగనేసి విదేశాల్లో తలదాచుకునే వారి పట్ల కలిసికట్టుగా కఠిన చర్యలు తీసుకోవాలని బ్రిక్స్ దేశాలకు పిలుపునిచ్చారు.

ఉగ్రవాదానికి ఆర్థిక తోడ్పాటు ఇవ్వొద్దు: బ్రిక్స్

ప్రపంచ దేశాలు తమ భూభాగాలపై ఉగ్రవాద కార్యకలాపాలకు నిధులు సమకూర్చడం వంటి తోడ్పాటు అందించవద్దని భారత్ సహా బ్రిక్స్ దేశాలు పిలుపునిచ్చాయి. ఆర్థిక, శాంతి-భద్రతల విషయంలో మరింత సహకారం పెంపొందించుకోవాలని నిర్ణయించాయి. యూఎన్, డబ్ల్యూటీవో, ఐఎంఎఫ్ వంటి సంస్థల్లో బహుళ అంచల వ్యవస్థల సంస్కరణ, బలోపేతానికి తక్షణ కృషి అవసరమని ఉద్ఘాటించాయి. వచ్చే రాజ్య సమితిలో భారత్, బ్రెజిల్, దక్షిణాఫ్రికాలు మరింత కీలక పాత్ర పోషించేందుకు తమ వంతు సహకారం ఉంటుందని రష్యా, చైనా పునరుద్ఘాటించాయి.

ఆజమ్‌ఖాన్‌ను అయిదేళ్లు సస్పెండ్ చేయాలి

లోక్‌సభ డిప్యూటీ స్పీకర్ రమాదేవి

దిల్లీ: సమాజ్‌వాదీ పార్టీ నాయకుడు ఆజమ్ ఖాన్‌ను లోక్‌సభ నుంచి అయిదేళ్లపాటు సస్పెండ్ చేయాలని బాజపా సభ్యురాలు, డిప్యూటీ స్పీకర్ రమాదేవి డిమాండ్ చేశారు. తనపై ఆజమ్‌ఖాన్ చేసిన వ్యాఖ్యలకు కేవలం క్షమాపణ చెప్పినంత మాత్రాన సరిపోదనీ, అతడికి తీవ్రమైన శిక్షపడాలని అన్నారు. గురువారం సభలో ఆజమ్‌ఖాన్ కొన్ని అభ్యంతరకర వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ఆయన వ్యాఖ్యలను అన్ని పార్టీలు ముక్తకంఠంతో ఖండించాయి. అభ్యంతరకర వ్యాఖ్యలు చేసిన ఆజమ్‌ఖాన్ వెంటనే క్షమాపణ చెప్పి ఉంటే పరిస్థితి సమసిపోయేదన్నారు. ఆయన చేసిన వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించినప్పటికీ...అవి అత్యంత అవమానకరమైనవి రమాదేవి అన్నారు.

ప్రభుత్వసంస్థల చేతికే అణు ఇంధన ఖనిజాలు

ఈనాడు, దిల్లీ: దేశ విస్తృత ప్రయోజనాల దృష్ట్యా అణు ఇంధనానికి ఉపయోగించే ఖనిజాల తవ్వకాలను ప్రైవేటు సంస్థలు చేపట్టకుండా కేంద్ర ప్రభుత్వం నిషేధం విధించింది. జిర్కోనియమ్, మోనాజైట్, థోరియమ్ వంటి ఈ ఖనిజాల తవ్వకాలు, నిర్వహణ తదితర అంశాలకు సంబంధించిన హక్కులను ప్రభుత్వ, ప్రభుత్వ రంగ సంస్థలకు మాత్రమే మంజూరు చేయనున్నట్లు ఓ గెజిట్ ప్రకటనలో శనివారం స్పష్టం చేసింది. అణు ఇంధన ఖనిజాలు దేశంలోని అనేక సముద్ర తీరాల వెంబడి అపారంగా ఉన్నాయి. ఈ ఖనిజాల తవ్వకాలు ఇప్పటి ప్రభుత్వ నియంత్రణలోని సంస్థలే చేపట్టాల్సి ఉంటుంది. జిర్కోనియమ్‌లో హఫ్నియమ్ అనే మూలకం ఉంటుంది. దీంతోపాటు థోరియమ్ వంటిది దేశ అణుమిదుర్యుత్ కార్యక్రమంలో చాలా కీలకమైనవి. మోనాజైట్, జిర్కోన్‌లు బీచ్‌శాండ్ ఖనిజాలు. ఇంతటి కీలకమైన ఖనిజాలను ఎక్కువైనా, ఏవిధంగానైనా నష్టపోవడం లేదా చొర్నాకికి గురికావడం జరిగితే ఆ ప్రభావం దేశ విస్తృత ప్రయోజనాలపై పడుతుందని గెజిట్ ప్రకటన పేర్కొంది. ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం జిల్లా భావనపాడు, ఒడిశాలోని బ్రహ్మగిరి, చత్రపుర్, తమిళనాడులోని మానవలకురిచి, కేరళలోని చవరతదితర ప్రాంతాల్లో బీచ్‌శాండ్ ఖనిజాలు ఎక్కువగా ఉన్నాయి.

Editor: Ramoji Rao, Printed and Published by him on behalf of Ushodaya Publications, a division of Ushodaya Enterprises Private Limited, and printed at Eenadu Press, Alugunoor, Karimnagar - 505 527, Telangana. Cell: 99590 21802, 99590 21803 RNI No. 52793/92, Regd. No. G/RN/KAR/48/2018-20 Eenadu, Karimnagar. Air surcharge extra, Mumbai, Kolkata, Goa. Re.1-00, Portblair Rs.10.00